సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
3-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 62 పేజీలు : 10+4 వెల : 6.50


అమెరికాలో టోర్నడో బీభత్సం..
26 మంది మృతి
5లో
యుఎస్ మాజీ అధ్యక్షుడు ట్రంప్‌కు విరాళాల వెల్లువ

# లీకేజీ విచారణ వేగిరం



## ముగిసిన ముగ్గురు నిందితుల కస్టడీ
## చంచల్‌గూడ జైలుకు తరలింపు
## మరో ముగ్గురి కస్టడీపై నేడు తీర్పు ఇవ్వనున్న కోర్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో రెండవ దఫాగాఅరెస్టయిన టిఎస్‌పిఎ స్‌సి సెక్షన్ ఆఫీసర్ షమీం, డాటా ఎంట్రీ ఆపరేటర్ రమేష్, మాజీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగిసురేష్‌ల పోలీసు కస్టడీ ఆదివారంతో ముగిసింది. దీంతో ఈ ముగ్గురిని సిట్ అధికారులు వైద్య పరీక్షల అనంతరం తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఇదే సమయంలో ఇదే కేసుకుసంబంధించి మూడవ దఫాగా అరెస్టయిన ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యలను పోలీసు కస్టడీకి ఇచ్చే విషయమై నాంపల్లి కోర్టు సోమవారం తీర్పు ఇవ్వనుంది. ఈ ముగ్గురిని వారంరోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరగా దీనిపై శనివారం నాడు వాదనలు ముగిశాయి. కోర్టు తీర్పు తరువాత మంగళవారం నుంచి వీరిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకునే వీలుంది.

లక్షలాది మంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై సిట్ విచారణ సుధీర్ఘంగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత మార్చి నెల 12న వెలుగు చూసిన ఈ గోల్‌మాల్ వ్యవహారంపై మొదట బేంబజార్ పోలీసులు విచారణ చేబట్టగా ఆ తరువాత దీని తీవ్రత దృష్ట్యా ఈ కేసు విచారణకు సిట్ ను ఏర్పాటు చేశారు. నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఏ.ఆర్ శ్రీనివాస్ సిట్‌కు నేతృత్వం వహిస్తుండగా ఆయన బృందలో సిసిఎస్,సిట్‌కు చెందిన పలువురు అధికారులున్నారు. ఇక సిట్ మొదట టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్ వద్ద పిఎగా వున్న ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగిరాజశేఖర్, మహబూబ్‌నగర్ జిల్లా గురుకుల పాఠశాల హిందీ టీచర్ రేణుక, వికారాబాద్ జిల్లా డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్ సహా వారి బంధువులు ఐదుగురిని అరెస్టు చేశారు. మొదట ఈ స్కాంలో ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం మాత్రమే వెలుగుచూడగా సర్కారు వెంటనే రంగంలో దిగి టౌన్ ప్లానింగ్ స హా పలు పరీక్షలను రద్దు చేసింది. దీని తరువాత వెలుగుచూసిన సమాచారంలో గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షను ప్రవీణ్, రాజశేఖర్‌లు రాసినట్లు తేలింది. దీని తరువాత ఏఈ పరీక్షల లీక్‌లో ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యల పాత్ర వెలుగు చూసింది. ఇదే సమయంలో గ్రూప్‌వన్ ప్రిలిమ్స్ పరీక్ష లీక్‌లో ఎస్‌పి ఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ షమీం, డాటా ఎంట్రీ ఆపరేటర్ ≫7



ఆదివారం హైదరాబాద్ ఉప్పల్‌లో ఐపిఎల్ మ్యాచ్ వీక్షించడానికి వెల్లువెత్తిన ప్రేక్షకులు

# ఉప్పల్‌లో క్రికెట్ సందడి

## వెల్లువెత్తిన అభిమానులు
## నాలుగేళ్ల తర్వాత జరిగిన ఐపిఎల్ మ్యాచ్-1

**హైదరాబాద్ (ఉప్పల్), ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో టాటా ఐపిఎల్ 2023లో భాగంగా ఆదివారం సన్‌రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ సందర్భంగా సందడి నెలకొంది. మ్యాచ్ చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచే స్టేడియంకు వెళ్లే రహదారులు కిటకిటలాడాయి. స్టేడియానికి వెళ్లే రహదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాచకొండ పోలీసుల ఆధ్వర్యంలో స్టేడియం వద్ద భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేశారు. నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఐపిఎల్ మ్యాచ్ జరుగుతుండడంతో వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మ్యాచ్ వీక్షించేందుకు 40 వేల ≫2



# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

## 5 నిమిషాలు లేటైనా అనుమతి
### ఈ యేడాది నుంచి 6 పేపర్లు
### 2652 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** నేటి(సోమవారం) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 13 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. అయితే విద్యార్థులను 5 నిమిషాలు ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించనున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,620 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని.. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు ≫2

# 'పేపర్ లింక్'లు ప్రగతిభవన్‌లో?

## లింగారెడ్డి బావమరిది రాజశేఖరరెడ్డి సిఎంఒ ఉద్యోగి
## టిఎస్‌పిఎస్‌సి పాలక మండలిని రద్దు చేయాలి
### పిసిసి కార్యవర్గ సమావేశాలకు రాని ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను తొలగిస్తాం: రేవంత్



ఆదివారం గాంధీభవన్ వద్ద రేవంత్, గద్దర్

**హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ తీగ లాగితే ప్రగతిభవన్‌లో తేలిందని టిపిసిసి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. పేపర్ లీక్‌పై విచారణ ఎదుర్కొంటున్న టిఎస్‌పిఎస్‌సి సభ్యులు లింగారెడ్డి బావమరిది రాజశేఖరరెడ్డి సిఎంఒలో పనిచేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్‌కు రాజశేఖరరెడ్డికి ఉన్న అనుబంధం తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదన్నారు.ఆదివారం ఇందిరాభవన్‌లో రాహుల్‌గాంధీని ఎంపిగా అనర్హత ప్రకటించడం, ఆధాని విషయంలో జాయింట్ పార్లమెంటు కమిటీ వేయాలని డిమాండ్‌తో పోరాట ప్రణాళికపై టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్‌ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కార్యదర్శులు బోసురాజు, నదీమ్ జావిద్, చిన్నారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్స్ అంజన్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యేలు సీతక్క, పోడెం వీరయ్య, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, బలరాం నాయక్, పొన్న ప్రభాకర్, మల్లురవి, చామల కిరణ్‌రెడ్డి, హర్కరవేణు గోపాల్, వేంనరేందర్‌రెడ్డి, కొండసురేఖ, నాగంజనార్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014లో రూ.20వేల కోట్లు ఉన్న ఆదానీ 2023 జనవరి 15 నాటికి 13లక్షల కోట్లకు ఎగబాకారన్నారు. మోడి, అమిత్ షా సహకారంతోనే ఆదానీ ప్రజా ధనానిన లూఠీచేశారన్నారు. ఆదానీలకు మోడి ప్రజధనాన్ని దోచిపెడుతున్నారని రాహుల్‌ప్రశ్నించినందుకే ఆయనపై వేటు వేశారన్నారు.ఒక్కసారి రాహుల్ పార్లమెంటులో మాట్లాడితే ఆదానీ రూ.11లక్షల కోట్లు ఆవిరి అయ్యాయన్నారు. అందుకే బిజెపి రాహుల్‌పై కక్షగట్టి అనర్హుడిగా ప్రకటించారు. సమాధానం చెప్పలేకనే హుటాహుటిన రాహుల్‌పై చర్యలు తీసుకున్నారన్నారు. రాహుల్ ఉన్న ఇంటిని ఖాళీ చేయించి ఆయనపై బిజెపి ప్రభుత్వం కక్ష సాధిస్తుందన్నారు. నడిబజారల్లో నిలబెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూశారన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం నుంచి కార్డు ఉద్యమం చేపడతామన్నారు. ఈనెల 8న మంచిర్యాలలో భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష చేపడతామన్నారు. ఈనెల 10 నుంచి 25 వరకు జుక్కల్ నుంచి పాదయాత్ర తిరిగి ప్రారంభమవుతుందన్నారు. ఈనెల 25లోపు గజ్వేల్‌లో నిరుద్యోగ నిరసన సభ నిర్వహిస్తాం అన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ ≫7


# మరో దఫా కవిత విచారణ!

## ఆమె ఫోన్లలో సమాచారం డీకోడ్ పూర్తి చేసిన ఇడి?



**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి, సిఎం కెసిఆర్ తనయ కవిత నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లలో వున్న సమాచారాన్ని డీకోడ్ చేసే పనిని ఈడీ అధికారులు పూర్తి చేసినట్లుగా తెలుస్తోంది. గత నెల 16వ తేదీన కవిత ఈడీ విచారణకు హాజరైన సమంలో తనకు చెందిన తొమ్మిది ఫోన్లను మీడియాకు చూపించి మరీ ఈడీకి ఇవ్వడం తెలిసిందే.అప్పటి నుంచిఈ ఫోన్లు ఈడీ కార్యాలయంలోనే వుండగా ≫2

# 27% పెరిగిన కరోనా కొత్త కేసులు



## వివిధ రాష్ట్రాలలో మళ్లీ విజృంభిస్తున్న వైరస్
## 24 గంటల్లో ఐదుగురి మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** దేశంలోకరోనా కేసులు మళ్లీ విజృంభిస్తున్నాయి. గడచిన 24 గంటల్లో దేశం మొత్తంమీద 3824 కొత్తకేసులు నమోదయ్యాయి. ముందురోజు 2997 కేసులుతో పోలిస్తే 27శాతం అధికంగా ఉన్నట్లుఆరోగ్యశాఖ వెల్లడించింది. 24 గంటల్లో 1,33,153 నమూనాలనుపరీక్షించగా 3823 మందికి వైరస్ నిర్ధారణ అయిందని ఆరోగ్యశాఖ ప్రకటించింది. మరో 1784 మంది మహ్మారినుంచి కోలుకున్నారని, ఇప్పటివరకూ కరోనానుంచి కోలుకున్నవారిసంఖ్య 4,41,73,335కి చేరినట్లు వివరించింది. రికవరీశాతం 98.72కాగా దేశంలోప్రస్తుతం క్రియాశీలకేసులు 18,369కి పెరిగింది. రోజువారి పాజిటివిటీరేటు దాదాపు 3శాతానికి చేరువకాగా వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 2.24శాతంగా ఉంది. కొత్తగా ఐదుగురుచనిఓవడంతో దేశం మొత్తంమీద 5,30,881 మందిచనిపోయినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ విడుదలచేసింది. దేశంలో ప్రస్తుతం కరోనా రోగులు 4.47 కోట్లవరకూ ఉన్నట్లు వెల్లడించింది. దేశరాజధాని ఢిల్లీలో ఏడునెలల తర్వాత అత్యధికకేసులునమోదయ్యాయి. మొత్తం 416మంది కొత్తగా వైరస్‌బారినపడ్డారు. ముందురోజు 195 కేసులతోపోలిస్తే 40శాతం అధికంగా ఉన్నాయి. గడచిన 24 గంటల్లో 2985 నమూనాలను పరీక్షిస్తే 416 మందికి వైరస్‌నిర్ధారణ అయింది. ఢిల్లీలో పాజిటివిటీరేటు 14.37శాతంగా నమోదయింది. కరోనాతో ఒకరు చనిపోయారు. మహారాష్ట్రలోనూ మరో 669 కొత్తకేసులు వెలుగులోకి రాగా వీటిలో ఒక్క ముంబయినగరంనుంచే 347 కేసులున్నాయి. భారత్‌లోకేసులు పెరుగుదలకు ఒమిక్రాన్ సబ్‌వేరియంట్ ఎక్స్‌బిబి.1.16కారణమని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. ఈ వేరియంట్ బిఎ.2.10.1, బిఎ.2.75 సంయోగం అని దాని మాతృక ఎక్స్‌బిబితోపోలిస్తే సార్స్‌కోవ్2 స్పైక్‌ప్రొటీన్‌లో మూడు అదనపు పరివర్తనలు ఉన్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ వివరించింది.

# 'స్టీల్' కుట్రలు ఆపండి



## వైజాగ్ ఉక్కును కార్పొరేట్‌కు కట్టబెట్టే పన్నాగాలు మానండి
## స్టీల్ ప్లాంట్‌కు రూ. 5 వేల కోట్లు కేటాయించాలి
## కేంద్రానికి మంత్రి కెటిఆర్ బహిరంగ లేఖ
### కార్మికులకు సంఘీభావం తెలపాలని తోట చంద్రశేఖర్‌కు సూచన

**హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** వైజాగ్ స్టీల్ ప్రైటవీకరించే కుట్రలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తూనే ఉందని మంత్రి కె.తారకరామారావు తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికే వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటుపరం చేయాలన్న కుట్రలను ఎప్పటికప్పుడు అక్కడి కార్మికులు, అనేక ఇతర సంఘాలు, భారత రాష్ట్ర సమితి వంటి పార్టీలు అడ్డుకుంటున్న నేపథ్యంలో తాజాగా కేంద్రం దొడ్డిదారిన ప్రైవేటు కట్టబెట్టే కుత్రంతానికి తెరలేపిందని వెల్లడించారు. వర్కింగ్ క్యాపిటల్, ముడి సరుకు కోసం నిధులు సమీకరణ పేరుతో స్టీల్ ప్లాంట్ తాళాలను ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పేందుకు ఏకంగా ఒక నోటిఫికేషన్ జారీచేసిందన్నారు. స్టీల్ ప్లాంట్‌ను నప్రైవేటీకరణ చేయడాన్ని బిఆర్‌ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. బిజెపి తన ఎజెండా అమలు కోసం స్టీల్ ప్లాంట్‌ను క్రమంగా చంపే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తుందన్నారు.మౌలిక వసుతల కల్పన, అభివృద్ధి పేరిట గతి శక్తి వంటి కార్యక్రమాలతో ముడిపెట్టి కేంద్రం గొప్పలు చెప్పుకుంటుందన్నారు.కానీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు అత్యంత కీలకమైన స్టీల్ ఉత్పత్తిని పూర్తిగా ప్రైవేటు పరం చేయాలని చూడటం కేంద్ర ప్రభుత్వ నిబద్ధత లోపాన్ని తేటతెల్లం చేస్తుందన్నారు. ప్రైవేటు పరం చేసే ముందు దాన్ని నష్టాలపాలు చేసి వాటిని సాకుగా చూపించి లక్షల కోట్ల విలువైన ఆస్తులన్న అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్ మిత్రులకు అప్పజెప్పేందుకు కుట్రచేస్తుందన్నారు. నష్టాలను సాకుంగా చూపించి కార్పోరేట్ మిత్రులకు రూ.12.5లక్షల కోట్ల రూపాయలను రద్దు చేసిన ప్రధాని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో కనికరం లేదన్నారు. వైజాగ్ స్టీల్ 7.3 ఎంటిపిఎ కెపాసిటీ, కేవలం ముడి సరుకును, మూలధనాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల పూర్తి స్థాయి కెపాసిటీతో పనిచేయలేకపోతుందన్నారు. ప్రస్తుతం చేస్తున్న 50శాతం కెపాసిటీకి కూడా 100శాతంకెపాసిటీ ఉత్పత్తి అయ్యే ఖర్చు అవుతుందన్నారు. కేంద్రం మద్దతు ఇస్తే 100శాతం కెపాసిటీతో పనిచేయడం వల్ల అనేక ఖర్చులు కలిసి వచ్చి స్టీల్ ప్లాంట్ లాభాలబాట పడుతుందన్నారు.

దాదాపు లక్షలన్నకోట్ల రూపాయల విలువైన ఆస్తులు కలిగిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రస్తుతం దాదాపు రూ.25వేల కోట్ల వరకు మాత్రమే రుణాల మానిటైజేషన్ చేసుకోవడానికి కేంద్రం అవకాశం కల్పించిందన్నారు. అయితే అదేస్థాయిలో ఆస్తులు, విలువ కలిగిన ప్రైవేటు కంపెనీలకు మాత్రం 70 నుంచి 80వేల కోట్ల రూపాయల వరకు రుణాలు పొందగలిగే సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ప్రైవేటు కంపెనీలతో సమానంగా కేంద్ర ప్రభుత్వం రుణ సౌకర్యాన్ని కల్పించి, బ్యాంకుల ద్వారా మరింత మూలధనాన్ని ఇప్పించి వైజాగ్ స్టీల్ ప్లాంట్ తన కార్యకలాపాలను ప్రైవేటు కంపెనీలతో సమానంగా పోటీపడేలా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వర్కింగ్ కాపిటల్ కోసం ఆర్థిక సహాయాన్ని అందించి వైజాగ్‌స్టీల్ నుంచి స్టీల్‌ఉత్పత్తులను కొనాలన్నారు. వైజాగ్ స్టీల్‌కు అవసరమైన మేరకు కనీసం రూ.5000కోట్ల ≫2



## సూరత్ సెషన్స్ కోర్టులో
# నేడు రాహుల్ అప్పీలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** క్రిమినల్‌పరువునష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన తన కేసుపై ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అప్పీల్ చేయనున్నారు. 2019లో నమోదైన పరువునష్టంకేసులో దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై సూరత్ సెషన్స్ కోర్టులో సోమవారం అప్పీలు చేయనున్నారు. మేజిస్ట్రేట్‌కోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టాలని అంతేకాకుండా తనకు విధించిన రెండేళ్ల జైలుశిక్షపై ఈ కేసు విచారణ పూర్తయ్యేంతవరకూ స్టే ఉత్తర్వులు మంజూరు చేయాలని అభ్యర్థించనున్నారు. ≫2

## రాహుల్‌పై హరిద్వార్ కోర్టులో
# మరో పరువు నష్టం కేసు

5లో



# ఇస్రో హెలికాప్టర్ ప్రయోగం సక్సెస్

## ఇక పునర్వినియోగ రాకెట్ల ప్రయోగాలపై దృష్టి
## ఇది 20 యేళ్ల శాస్త్రవేత్తల శ్రమ
## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆదివారం ఉదయం పునర్వినియోగ రాకెట్ల తయారీలో హెలికాప్టర్ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్ ప్రయోగం సక్సెస్ కావడంతో ఇక పునర్వినియోగ రాకెట్ల తయారీకి వడివడిగా అడుగులు పడినట్లేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇస్రో ప్రధాన కేంద్రం బెంగళూరు సమీపంలోని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలో ఆదివారం ఉదయం ఈ ప్రయోగాన్ని చేపట్టారు. హెలికాప్టర్ ద్వారా ఇస్రో పరికరాన్ని అంతరిక్షంలోకి చేర్చి, మళ్లీక్షేమంగా రన్‌వేకి తీసుకురావడం ఈ ≫2



హైదరాబాద్ ఉప్పల్‌లో ఆదివారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్ వీక్షిస్తున్న సినీనటుడు వెంకటేశ్ తదితరులు

# ఉప్పల్‌లో క్రికెట్ సందడి

>> మంది వస్తారని అంచనావేయగా, టిక్కెట్‌లేని వారు సైతం భారీగానే స్టేడియం వద్దకు తరలివచ్చారు. స్టేడియం భద్రత కోసం సుమారు 2వేల మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. స్టేడియం వద్ద అన్ని గేట్ల వద్ద ఎసిపి స్థాయి అధికారిని పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ప్రేక్షకులను టిక్కెట్లను పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి లోపలికి పంపించారు. మ్యాచ్ వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి మెట్రో రైళ్లు, ఆర్టీసీ బస్సులలో అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్టేడియం పరిసరాల్లో సుమారు 340 కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు తమ వాహనాలను హబ్సిగూడ, రామంతాపూర్ ప్రధాన రహదారిలో రోడ్లపైనే నిలిపివెళ్లారు. కిలోమీటర్ల దూరం నుంచి ప్రేక్షకులు తరలిరావడం కనిపించింది. స్టేడియం బయట కొందరు బహిరంగగానే టిక్కెట్లు విక్రయిస్తున్నా పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించారు. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌తో స్టేడియం బయట కోలాహలం నెలకొంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచే వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు స్టేడియం లోపలికి రావడం ప్రారంభించారు. మధ్యాహ్నం మూడు గంటలకు మ్యాచ్ ప్రారంభ సమయానికి ముందే స్టేడియం పూర్తిగా నిండిపోయింది. స్టేడియం లోపల మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయగా, స్టేడియంలోకి వచ్చే దారులను పోలీసులు మూసివేసి టిక్కెట్లు ఉన్న వారినే లోపలికి అనుమతించారు. క్రీడాకారులు పెవిలియన్‌కు వచ్చే సమయంలో ఫోటోలు తీసేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు. స్టేడియంలో ఉదయం నుంచి విధులు నిర్వహిస్తున్న పోలీసులకు రాత్రి వరకు కూడా సరిగ్గా భోజనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురైయా ్యరు. వేల సంఖ్యలో పోలీసులు విధులలో ఉండడం వల్ల ఆహారం అందించేందుకు నిర్వహాకులు ఇక్కట్లు ఎదురొ ్కన్నారు.సన్‌రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ చూసేందుకు ప్రేక్షకులు అధికంగా తరలిరావడంతో గ్యాలరీలు నిండిపోయాయి. అధికశాతం మంది కాంప్లమెంటరీ పాసుల కోసమే తంటాలు పడ్డారు. కేవలం తక్కువ రేటు ఉన్న టిక్కెట్లకు మాత్రమే డిమాండ్ ఉండగా, అధిక రేట్లు ఉన్న టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపలేదు. అదే విధంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కాంప్లమెంటరీ పాసులు పొంది తమ బంధువులు, అనుయాయులకు ఇచ్చారు. మరోవైపు పోలీసులు, ఇతర అధికారులు ఉదయం నుంచే బందోబస్తులో ఉండడంతో రాత్రి వరకు నిరసించిపోయారు. కొందరు రాజకీయ పార్టీల నేతలు, పోలీసు అధికారులు సైతం భారీ ఎత్తున మ్యాచ్ టిక్కెట్లు తీసుకుని తమ బంధువులు, స్నేహితులకు పంపిణీ చేశారు.


**భారీగా స్థంభించిన ట్రాఫిక్**

ఉప్పల్‌లో జరిగిన సన్‌రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ స్థానికులకు చుక్కలు చూపించింది. మ్యాచ్ వీక్షించేందుకు భారీగా ప్రేక్షకులు తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు ముందుగానే హెచ్చరికలు జారీ చేసినా స్టేడియం చుట్టు పక్కల రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేసి వెళ్లారు. ఉప్పల్ నుంచి తార్నాక వరకు, నాగోల్ రహదారి, రామంతాపూర్ రోడ్డులో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. మ్యాచ్ కారణంగా వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇక్కట్లు పడ్డారు.

## పార్టీ కోసం కష్టపడ్డా... నన్ను పక్కన పెట్టడం సరికాదు

### కడియం శ్రీహరి హాట్ కామెంట్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్2:** బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ... నియోజకవర్గాల్లో పర్యటిస్తూ... ప్రజలకు హామీలు,సమస్యలు పరిష్కరిస్తున్న కడియం కొందరు బిఆర్ఎస్ పార్టీ



నేతలపై మండిపడ్డారు. స్థానిక నాయకులతో చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాలకు పిలువట్లేదంటూ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యను ఉద్దేశించి కామెంట్ చేశారు. కెసిఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గెలుపునకు కృషి చేశానని, సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని మరీ ప్రచారం చేశానని,అయినా తనను పార్టీ సమావేశాలకు పిలువకుండా పక్కన పెడుతున్నారని కడియం శ్రీహరి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా నిస్వార్థంగా పనిచేశానని, ఆ విషయాన్ని ఇప్పటికే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశాడని కడియం శ్రీహరి గుర్తు చేశారు. ఇకనైనా అందరిని కలుపుకుని పోవాలని లేనట్లయితే పార్టీలో విభేదాలు వస్తాయని ఎమ్మెల్యే రాజయ్యను ఉద్దేశించి కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు.

**కడియంను అందుకే పిలువలేదు: రాజయ్య**

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కామెంట్స్‌పై ఎమ్మెల్యే రాజయ్య స్పందించారు. ఆత్మీయ సమావేశాలకు సిఎం కెసిఆర్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్సీలను ఇన్‌చార్జీలుగా నియమిం చారని అన్నారు. నల్లగొండకు శ్రీహరికి బాధ్యతలు ఇవ్వడం వల్లే సమావేశాలకు పిలువలేదన్నారు. ఏప్రిల్ 4న స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగే ఆత్మీయ సమావేశానికి కడియం శ్రీహరిని ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

>> చేసిన పరీక్షా కేంద్రాల్లో 34,500 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షా కేంద్రాలను 3 కేటగిరీలుగా విభజించారు. ఏ కేటగిరీలో 1016 కేంద్రాలు, బీ కేటగిరీలో 1318 కేంద్రాలుండగా.. సీ కేటగిరీలో 318 పరీక్షా కేంద్రాలున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 11,456 స్కూల్స్ నుంచి విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఈ ఏడాది నుంచి 11 పేపర్లకు బదులుగా కేవలం 6 పేపర్లతోనే ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 28న జీవో ఎంఎస్ నంబర్ 33ను జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షలకు 4,94,620 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 4,85,826 మంది రెగ్యులర్ విద్యార్థులున్నారు. వీరిలో 2,43,852 మంది బాలురు ఉండగా.. 2,41,974 మంది బాలికలు ఉన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 3,78,794 మంది ఉంటే.. తెలుగు మీడియం 98,726 మంది ఉన్నారు. ప్రైవేటు విద్యార్థులు, ఒకసారి ఫెయిలైన వారు 8,632 మంది ఉన్నారు. ఓపెన్‌స్కూల్ సొసైటీ స్కూల్ విద్యార్థులు 162 మంది ఉండగా.. ఒకేషనల్ విద్యార్థులు 25,271 మంది ఉన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల దగ్గర 144సెక్షన్ అమలు చేస్తూ పోలీసులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలతోపాటు విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని అధికారులు నిర్ణయించారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్రాల దగ్గర సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాటిని మానిటరింగ్ చేసేలా చర్యలు తీసుకున్నారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు రాష్ట్ర కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో విద్యుత్‌కి ఆటంకం కలగకుండా నిరంతరం సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇదివరకే ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 11 పరీక్షా పేపర్లకు బదులుగా 6 పేపర్లకు కుదించిన విషయం తెలిసిందే. సైన్స్ పరీక్ష రోజున భౌతికశాస్త్రం, జీవశాస్త్రంకు సంబంధించి ప్రశ్నాపత్రాలు మరియు జవాబు పత్రాలను విడివిడిగా అందించడం జరుగుతుంది. విద్యార్థులు తాము చదివిన పాఠశాలలకు సమీపంలోనే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు.

**ప్రెస్‌మీట్‌ను సైతం నిర్వహించని అధికారులు**

ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణపై పాఠశాల విద్య శాఖ అధికారులు కనీసం మీడియా సమావేశంను సైతం నిర్వహించలేదు. పరీక్షల నిర్వహణపై విద్యా శాఖ మంత్రి రెండుసార్లు సమీక్ష నిర్వహించారు.. ఒకసారి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, డీఈవోలతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. కానీ మీడియాకు సమాచారం ఇవ్వలేదు. మీటింగ్ తరువాత ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఇక పాఠశాల విద్య శాఖ నుంచి అయితే ఒకసారి కూడా ప్రెస్‌నోట్‌ను సైతం విడుదల చేయలేదు. సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరవుతుంటే.. వాటికి సంబంధించిన వివరాలను సంబంధిత పాఠశాల విద్య శాఖ నుంచి ఇవ్వలేదు. గతంలో ఎప్పుడు కూడా ఇలా జరగలేదని విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి.

# సూరత్ సెషన్స్ కోర్టులో నేడు రాహుల్ అప్పీలు

>> మేజిస్ట్రేట్ తీర్పులోనే రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించి అనంతరం 30 రోజులపాటు బెయిల్ మంజూరుచేసారు. ఆయన అప్పీలు చేసుకోవచ్చనికూడా సూచించారు. ఆ తర్వాతనే ఆయన్ను ఎంపీగా సస్పెండ్‌చేస్తు లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీచేసింది. ఉన్నత న్యాయస్థానం గాంధీకి విధించిన శిక్షను స్తంభింపచేయకపోయినా లేదా రద్దుచేయకపోయినా పక్కనపెట్టకపోయినా ఎన్నికల సంఘం కేరళలోని రాహుల్‌ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు స్థానానికి ఉపఎన్నిక నిర్వహణకు ఉత్తర్వులు జారీచేస్తుంది. అంతేకాకుండా రాహుల్ ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హుడిగా పరిగణింపబడతారు. బిజెపి ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేష్‌మోడీరాహుల్ కోలార్‌లోచేసిన వ్యాఖ్యలపై సూరత్‌కోర్టులో దావావేసారు. దొంగలందరికీ మోడీ ఇంటిపేరే ఉంటుందేమోనని చేసిన వ్యాఖ్యలు మొత్తం ఒబిసి సమాజాన్ని కించపరిచారన్న ప్రచారం బిజెపితెరపైకి తెచ్చింది. అంతేకాకుండా ఈకేసులో రాహుల్‌కు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్‌కోర్టు తీర్పు చెప్పినసంగతి తెలిసిందే. గాంధీ తరపున వాదించిన న్యాయవాది కోర్టులో తన వాదనలు వినిపిస్తూ ఈ కేసులో కోర్టు విచారణ మొదటినుంచి తప్పుల తడకగానే నడిచిందని వాదించారు. రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో మోడీని లక్ష్యంగాచేసుకుని రాజకీయ విమర్శలుచేసారే కానీ పూర్ణేష్‌మోడీని కాదని, ఈకేసులో ఫిర్యాదికి ఎలాంటి సంబంధం లేదని వాదనలు వినిపించారు. ఇదిలా ఉంటే అనర్హత వేటుపడిన మరుసటిరోజే రాహుల్‌గాంధీ తన నివాసం ఖాళీచేయాలని లోక్‌సభ సెక్రటేరియట్‌నోటీసులు పంపించింది. కాంగ్రెస్‌పార్టీ ఇదంతా బిజెపి కుట్రేనని, ఆదాని అంశంపై ప్రశ్నిస్తున్న రాహుల్‌ను సైలెంట్‌చేయాలన్న కుట్రతోనే ఈకేసునమోదుచేసారని దేశవ్యాప్త ప్రచారానికి తెరతీసింది.



ఆదివారం డార్జిలింగ్‌లో జి-20 టూరిజం వర్కింగ్ గ్రూపు సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# 'స్టీల్' కుట్రలు ఆపండి

>> రూపాయలను కేటాయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగం సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా విస్తరణ ప్రణాళికలో భాగంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ విలీనాన్ని పరిశీలించాలన్నారు.గతంలో పివి నర్సింహారావు, అటల్ బిహారి వాజ్‌పేయ్ ప్రధానులుగా ఉన్నప్పుడు ఇచ్చిన నిధులను వైజాగ్ స్టీల్ ప్లాంట్ వడ్డీతో పాటు ఇచ్చిందన్న విషయాన్ని గుర్తుచేశారు.

ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అమ్మివేయడమే ఏకైన అజెండగా పనిచేస్తుందని మంత్రి మండిపడ్డారు. పదుల సంఖ్యలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరంచేసి జాతికి తీరని నష్టాన్ని కలిగించిందన్నారు. లాభాల్లో నడుస్తున్న నవరత్నాలాంటి కంపెనీలను కూడా అమ్మేసే కుట్రలకు తెగబడుతున్నారని, లాభాలను ప్రైవేటు పరం చేస్తూ, నష్టాలను జాతీయం చేసేలాన ప్రధానమంత్రి నరేంద్రమోడి వ్యవహరిస్తున్నారన్నారు. భారత రాష్ట్ర సమితి ఒక పార్టీగా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌నుకాపాడాలన్న చిత్తశుద్ధి తమకు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖచ్చితంగా తమ అనుకూల ప్రైవేటుకంపెనీలకి వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ని అప్పజెప్పాలన్న కుట్రను చేస్తుందన్నారు. దీన్ని ఎదుర్కొని వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగుల భవిష్యత్తును కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో వారితో కలిసి పనిచేసేందుకు కూడా తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఇందుకోసం కలిసి వచ్చే శక్తులు, ప్రజా సంఘాలు, పార్టీలతో కలిసి ప్రజలను మరింత చైతన్యవంతం చేస్తామన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తెలుగు ప్రజల హక్కు అని, దాని కాపాడుకోవడం కోసం తెలుగువారందరూ కలిసి రావడం అవసరం అన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలతో ఏర్పాటైన వైజాగ్ స్టీల్ ప్లాంట్ కేవలం కొన్ని స్వార్థపూరిత శక్తులు, వారి ఎజెండాలకు బలికావొద్దని, ఎట్టి పరిస్థితుల్లో దాన్ని అంగీకరించబోమని మంత్రి కుండబద్దలు కొట్టారు. లైఫ్ ఇన్సురెన్సు కార్పోరేషన్, బిఎస్ఎన్ఎల్, సింగరేణి వంటి ఇతర పబ్లిక్ రంగ సంస్థలు కూడా అంతమంగా ప్రైవేటు కంపెనీల చేతులలోకి పోయేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం రంగ సంస్థల ఉద్యోగుల, లక్షలాది మంది కార్మికుల శ్రేయస్సు కోసం వారితో కలిసి నడిచేందుకు బిఆర్ఎస్ సిద్దంగా ఉంటుందన్నారు. ఈ దిశగా తమతో కలిసి రావాలని ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులకు కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం లేపిన ఈ సరికొత్త కుట్రను ఎదుర్కొనేందుకు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికులు, కార్మిక సంఘాలను కలిసి వారికి సంఘీభావం తెలియజేయాలని ఏపి భారతరాష్ట్ర సమితి శాఖ అధ్యక్షులు తోట చంద్రశేఖర్‌కు కెటిఆర్ సూచించారు.

# ప్రయోగం సక్సెస్

>> ప్రయోగ విశిష్టత. ఇది సూపర్ సక్సెస్ కావడంతో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఇటువంటి ప్రయోగాల కోసం శాస్త్రవేత్తలు కఠోరశ్రమ చేశారని గుర్తు చేశారు. ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో ఈ పునర్వినియోగ లాంచ్ వెహికల్ అటానమస్ ల్యాండింగ్ మిషన్ (ఆర్ఎల్‌వీఎల్ఇఎక్స్) మిషన్‌ని చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఎటిఆర్)లో నిర్వహించారు. భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా ఉదయం 7.10 గంటలకు ఆర్ఎల్‌వి టేకాఫ్ అయ్యింది. 4.5 కిలోమీటర్ల ఎత్తుకు ఎగిరిన తర్వాత కంప్యూటర్ కమాండ్ ఆధారంగా ముందుగా నిర్ణయించిన పిల్‌బాక్స్ పారామీటర్లను వినియోగించి ఆర్ఎల్‌వి గాలి నుంచి క్షేమంగా ల్యాండ్ అయ్యింది. ఆర్ఎల్‌వి దిగే సమయాన ప్రాంతం, వేగం, ఎత్తు వంటి వాటిని సరి చూసుకున్నారు.

**నవంబర్‌లోనే జరగాల్సిన ప్రయోగం**

వాస్తవానికి ఈ ప్రయోగం గత ఏడాది నవంబర్‌లో నిర్వహించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సంసిద్ధమయ్యారు. అయితే వివిధ కారణాలతో ఎప్పటికప్పుడు ఇది వాయిదా పడింది. ఒకసారి ప్రయోగించిన రాకెట్‌లోని పరికరాలు సేకరించి మళ్లీ మరో రాకెట్ తయారు చేసుకోవడానికి ఇటువంటి ఆర్ఎల్‌వి ప్రయోగాలు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తల నమ్మకం. దీనిద్వారా రాకెట్ల తయారీలో ఖర్చు తగ్గించుకోవడం, సమయం వృధా కాకుండా ఉండటం వల్ల ఇస్రోకు మేలవుతుందని అంచనా వేశారు. 2016లోనే శ్రీహరికోట నుంచి ఆర్ఎల్‌విటిడి పేరుతో ఒక ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. అప్పట్లో ఆ పరికరం క్షేమంగా సముద్రంలో పడిన తర్వాత షిప్‌ల ద్వారా భూమికి చేరవేశారు. ఇప్పుడు ఏకంగా హెలికాప్టర్ ద్వారా ఆకాశంలోకి పంపించి అక్కడి నుంచి రన్‌వే ల్యాండింగ్ నిర్వహించారు. హెలికాప్టర్, ఆర్ఎల్‌వి పరికరం, రన్‌వే ఏర్పాటు, పారాచూట్ల సేకరణ వంటి కార్యక్రమాలను సిద్ధం చేసుకొని వాతావరణాన్ని అంచనా వేసి ఆదివారం ఈ ప్రయోగం చేపట్టారు. ఈ హెలికాప్టర్ ప్రయోగంలో ఎటువంటి కదుపులు లేకుండా, పేలకుండా భద్రంగా దిగిన కారణంగా ఇది విజయవంతమైనట్లు ప్రకటించారు. ఇండియన్ స్పేస్ షటిల్‌గా కూడా శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని అభివర్ణిస్తున్నారు. భవిష్యత్‌లో మానవ సహిత ప్రయోగాలకు సైతం ఇటువంటి పరికరాల అవసరం ఉందని, అంతరిక్షం నుంచి మనుషులను క్షేమంగా కిందికి తీసుకురావడానికి ఉపయోగపడుతుందని చెప్తున్నారు. భవిష్యత్‌లో మన షార్ నుంచి ప్రయోగిస్తున్న రాకెట్లలోను పునర్వినియోగ పరికరాలు అమర్చే అవకాశం ఉంది.

**షార్ శాస్త్రవేత్తల ఆసక్తి**

ఈ హెలికాప్టర్ ప్రయోగంపై షార్ శాస్త్రవేత్తలు ఆసక్తి కనబరిచారు. పునర్వినియోగ రాకెట్ల పరిశోధనలు షార్ నుంచి గతంలో ఎన్నో జరిగి ఉన్నాయి. గత 20 ఏళ్లుగా ఇస్రో శాస్త్రవేత్తలు వీటి మీద దృష్టి కేంద్రీకరించి ఉన్నారు. ఈ ప్రయోగాత్మక పరికరం చాలా చక్కగా విజయవంతంగా జరిగినట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. అన్నీ నిర్దేశించిన విధంగా ప్రయోగం విజయవంతం చేశామన్నారు. ఇటువంటివి కొనసాగించే అవకాశాన్ని కూడా ఆయన చెప్పారు. మనకు సొంత రీయూజబుల్ రాకెట్ తయారయ్యే రోజు ఎంతోకాలంలో లేదని ఆయన అంటూ, ఇందుకు కష్టపడిన శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు.

## వారం - వర్జ్యం

**3-4-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
త్రయోదశి పూర్తి; మఖ ఉ.07-03
వర్జ్యం సా.03-49 ల 05-34
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి ఆశాజనకం. విహార యాత్రలు చేస్తారు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. మానసిక అలసటకు లోనవుతారు.

**కర్కాటకం:** వ్యాపారులకు నిరాశాజనకంగా గడుస్తుంది. మానసిక భయం.

**సింహం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** నూతన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగస్తులకు లాభం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** బంధువులను కలుసుకుంటారు. కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** రుణాలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మీనం:** రుణాలు చేయాల్సి వస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కవిత విచారణ!

>> గత వారం కవిత న్యాయ సలహాదారు సోనూ భరత్ సమక్షంలో ఈడీ అధికారులు వీటిని డీకోడ్ చేసే పనిని చేబట్టారు. రెండు రోజుల పాటు కవిత ఫోన్లను ఈడీ అధికారులు 2 రోజుల పాటు డీ కోడ్ చేసినట్లుగా తెలిసింది. ఈ సందర్భంగా సోనూ భరత్ దాదాపు పది గంటల పాటు ఈడీ కార్యాలయంలోనే వున్నట్లు తెలిసింది. కవితఫోన్లలో సంక్షిప్తమైన సమాచారాన్ని వెలికితీసిన ఈడీ అధికారులు దీనిని రౌస్ అవెన్యూ కోర్టుకు సమర్పించేందుకు రెడీ అవుతున్నారని తెలిసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సౌత్ గ్రూప్ ప్రతినిధిగా కవిత వ్యవహరించినట్లు ఈడీ ఆరోపించడం తెలిసిందే. ఇందుకుగానూ ఇదే కేసులో అరెస్టయిన అభిషేక్ బోయినపల్లి, అరుణ్ రామచంద్ర పిళ్లైల వాంగ్మూలాన్ని ఈడీ రుజువుగా చూపుతుండడం విదితమే. ఇదే సమయంలో సౌత్ గ్రూప్ వ్యవహారం నడిచే సమయంలో కవిత అనేక ఫోన్లను వాడడం, సమావేశాల తరువాత వాటిని ధ్వంసం చేసినట్లు ఈడీ అభియోగాలు మోపింది. సౌత్ గ్రూప్ తరపున కవితతో పాటు ఆమె తరపు వ్యక్తులు 132 కోట్ల రూపాయలను ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తరలించి ఆప్ పార్టీ పెద్దలకు ఇచ్చారని ఈడీ ఆరోపించింది. అయితే ఈడీ వాదనలను కవిత ఖండించారు. ఇక తానుఎలాంటి ఫోన్లను ధ్వంసం చేయలేదని కూడా ఆమె వెల్లడించారు. తానుగతంలో వాడిన 9ఫోన్లను ఈడీకి అప్పగించారు. ఇప్పుడు ఈ ఫోన్లలోని సమాచారాన్ని వెలికితీసేందుకు రంగంలో దిగిన ఈడీ గత వారం ఈ పనిని పూర్తి చేసినట్లుగా తెలిసింది. ఫోన్లలోని సమాచారం వెలికితీసిన తరువాత ఇందులో వున్న వివరాలను రౌస్ అవెన్యూ కోర్టుకు ఇచ్చేందుకు ఈడీ రెడీ అవుతున్నట్లు సమాచారం. కాగా దీని తరువాత కవితను ఈడీ అధికారులు మరో దఫా విచారించే అవకాశాలున్నాయి. ఈ విచారణ వారం రోజుల వ్యవధిలోనే జ రిగే వీలుందని తెలుస్తోంది.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:02/04/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 968915
2nd Prize Rs.7000/- 68333
3rd Prize Rs.3500/-
05328 22902 27737 57449 67511
71194 79234 85426 90914 92320
4th Prize Rs.200/-
0871 3904 4196 4738 6625 6745 6804
7568 8513 9450
5th Prize Rs.100/-
1535 1742 1857 1970 2663 2859 6287
7431 7764 9416
6th Prize Rs.50/-
0240 2284 3255 4282 5381 7309 9295
0550 2294 3391 4292 5405 7344 9421
0599 2388 3408 4380 5455 7454 9496
0777 2444 3429 4384 5820 7714 9506
0941 2467 3460 4557 6120 7791 9570
1123 2477 3583 4575 6209 7912 9678
1231 2509 3704 4774 6407 7992 9710
1382 2604 3727 4899 6607 8012 9721
1487 2679 3820 4987 6686 8156 9945
1922 2771 3821 4997 6748 8169 9958
2035 2858 3853 5140 6802 8170
2097 2876 3891 5148 6812 8500
2149 2937 4082 5191 6819 8533
2203 3190 4112 5277 6975 8819
2281 3209 4176 5278 7002 9052

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 583271
2nd Prize Rs.7000/- 12478
3rd Prize Rs.3500/-
04301 12957 22505 36343 42124
59332 64963 84557 89175 91581
4th Prize Rs.200/-
0718 1979 3217 3956 4911 4972 5424
5778 8606 8685
5th Prize Rs.100/-
1271 3106 4051 4713 4967 5286 7806
8653 9323 9476
6th Prize Rs.50/-
0127 1524 3476 5130 6539 7775 9405
0197 1664 3965 5202 6690 7778 9445
0250 1779 3981 5272 6834 7798 9659
0275 1868 4227 5378 6896 7808 9660
0476 2069 4231 5432 6899 7964 9694
0507 2091 4354 5587 6945 7999 9697
0820 2231 4439 5746 6988 8120 9718
1073 2238 4445 5974 7182 8184 9809
1083 2324 4581 6042 7507 8232 9895
1107 2379 4704 6082 7591 8413 9913
1116 2457 4731 6083 7637 8445
1302 2566 4741 6114 7642 8809
1347 2675 4876 6193 7649 8907
1350 2941 4920 6284 7727 9006
1495 3214 5125 6504 7738 9092

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:02/04/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 758459
2nd Prize Rs.7000/- 04432
3rd Prize Rs.3500/-
00662 20655 26300 29003 42935
50205 50341 83070 89237 91472
4th Prize Rs.200/-
0682 1833 2624 3232 3462 6488 7016
8561 9016 9938
5th Prize Rs.100/-
0161 2144 2582 2783 4154 5076 5189
5447 6469 9872
6th Prize Rs.50/-
0048 1367 3060 4465 5446 6907 8402
0049 1810 3142 4533 5487 6992 9056
0137 1853 3272 4557 5679 7379 9140
0143 1966 3273 4593 5682 7473 9604
0215 2091 3392 4669 5708 7527 9658
0277 2232 3421 4702 6045 7592 9711
0644 2302 3480 4782 6075 7620 9806
0703 2486 3548 4790 6140 7705 9812
0712 2545 3556 4823 6253 7759 9933
0750 2720 3644 4884 6314 7988 9947
1081 2822 3991 4925 6329 8015
1126 2915 3996 5166 6340 8038
1133 2945 4132 5235 6703 8135
1239 2970 4232 5237 6736 8383
1243 3012 4239 5398 6799 8397

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 378864
2nd Prize Rs.7000/- 88842
3rd Prize Rs.3500/-
13364 25912 40187 47853 59655
69659 74767 79135 83445 95087
4th Prize Rs.200/-
1217 4480 4573 5086 5473 6400 6496
6727 6976 8702
5th Prize Rs.100/-
0870 1189 2786 3537 4503 4842 6333
6696 7224 9525
6th Prize Rs.50/-
0018 1851 3673 4742 6131 7443 8943
0146 1896 3688 4958 6310 7625 9033
0297 2102 3968 4965 6544 7696 9237
0310 2251 3982 4975 6665 7730 9266
0454 2291 4071 5054 6736 7731 9333
0531 2333 4102 5084 6780 7803 9397
0690 2459 4104 5199 6844 8029 9605
0816 2607 4230 5254 7049 8125 9611
0823 2710 4285 5262 7092 8241 9759
0947 2835 4370 5397 7118 8549 9843
1227 2902 4406 5496 7342 8581
1445 3202 4454 5636 7352 8610
1585 3349 4467 5751 7365 8756
1794 3375 4694 5820 7389 8852
1830 3618 4727 5829 7408 8877

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:02/04/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 283938
2nd Prize Rs.7000/- 35846
3rd Prize Rs.3500/-
08107 39464 48461 58218 58338
62216 88354 91319 91449 97024
4th Prize Rs.200/-
1304 2423 4091 6259 6948 7490 8235
8694 8878 9732
5th Prize Rs.100/-
1341 2474 2763 4699 4741 4809 5182
7355 8239 8734
6th Prize Rs.50/-
0073 1392 2717 5011 6071 7785 9285
0112 1419 2820 5098 6171 7932 9298
0240 1613 3106 5195 6337 8046 9576
0320 1767 3144 5198 6407 8196 9646
0359 1786 3316 5211 6477 8220 9828
0425 1854 3536 5245 6586 8477 9840
0453 1934 3583 5318 6953 8701 9894
0597 1944 3776 5413 6980 8720 9928
0697 2022 3823 5449 7000 8835 9954
0799 2128 4153 5577 7195 8840 9960
0976 2129 4193 5601 7249 8940
1038 2253 4209 5764 7313 8986
1108 2353 4408 5840 7501 9069
1128 2434 4529 5900 7547 9129
1288 2597 4810 5976 7765 9228

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 864392
2nd Prize Rs.7000/- 14420
3rd Prize Rs.3500/-
05079 09046 12231 18240 24842
30100 47289 60172 70392 75166
4th Prize Rs.200/-
1506 4615 4687 6685 6948 6982 7225
7290 7717 7830
5th Prize Rs.100/-
0658 0725 1850 2594 2981 3050 5181
5894 8182 9416
6th Prize Rs.50/-
0045 1560 3024 4588 6557 7577 9296
0081 1575 3100 4722 6636 7641 9359
0104 1586 3161 4892 6721 7655 9417
0147 1746 3235 5056 6738 7685 9501
0370 1786 3258 5141 6815 7686 9562
0546 1804 3426 5287 6891 7773 9607
0561 1900 3483 5351 6957 7950 9778
0664 1953 3768 5372 7011 7983 9783
0733 2088 3840 5563 7026 8165 9785
1061 2386 3845 5859 7037 8253 9844
1105 2404 3965 5985 7099 8466
1140 2424 4098 6255 7100 8705
1347 2498 4172 6335 7191 8855
1499 2787 4377 6357 7216 9095
1520 2803 4527 6460 7287 9191

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:02/04/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 641927
2nd Prize Rs.7000/- 55796
3rd Prize Rs.3500/-
17804 24949 37108 44838 64760
65517 66494 74352 83828 98834
4th Prize Rs.200/-
0747 3768 4879 5305 5820 6219 6370
8801 9620 9850
5th Prize Rs.100/-
0939 2675 3865 4905 5070 5130 8259
8975 9004 9788
6th Prize Rs.50/-
0016 1256 2918 4331 5687 7579 8751
0264 1447 2974 4333 5725 7609 8788
0354 1552 3006 4403 5763 7644 8793
0411 1764 3150 4529 5842 7819 8929
0421 1849 3386 4642 5871 7843 8995
0434 1992 3458 4708 5905 8009 9035
0624 2068 3728 4982 6189 8034 9113
0652 2075 3795 5227 6345 8231 9365
0715 2164 3809 5242 6511 8255 9609
0782 2224 3866 5316 6597 8279 9721
0936 2319 3869 5381 6964 8342
0971 2370 3906 5446 7129 8356
1065 2584 4017 5506 7168 8487
1122 2671 4050 5553 7251 8561
1195 2878 4300 5599 7445 8613

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 393815
2nd Prize Rs.7000/- 25838
3rd Prize Rs.3500/-
09768 23420 30227 43997 47305
50051 50896 52900 77667 81061
4th Prize Rs.200/-
1740 1809 2045 2057 2438 3195 7215
7670 8119 8286
5th Prize Rs.100/-
0635 1315 1660 5980 6515 7008 8058
9085 9532 9924
6th Prize Rs.50/-
0021 2013 3596 4461 6010 7015 8394
0049 2052 3942 4554 6031 7022 8685
0117 2245 3964 4714 6057 7079 8694
0163 2248 4148 4908 6161 7152 8828
0204 2312 4178 4941 6231 7188 9113
0371 2633 4242 5080 6335 7480 9217
0436 2727 4254 5295 6336 7754 9337
0440 2746 4262 5304 6584 7867 9430
0735 2843 4341 5376 6653 7922 9649
0796 2896 4348 5440 6747 7950 9797
0810 3074 4357 5525 6810 8013
0906 3320 4364 5600 6834 8109
1067 3362 4380 5607 6879 8191
1778 3365 4426 5916 6930 8289
1814 3453 4436 5958 7012 8388

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:02/04/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 934258
2nd Prize Rs.7000/- 55443
3rd Prize Rs.3500/-
04245 13664 43649 53490 57594
57596 58036 66094 70984 99431
4th Prize Rs.200/-
0193 0980 1070 2201 3411 3890 6847
7395 8893 8968
5th Prize Rs.100/-
1736 2070 3358 3579 3650 5868 5923
6620 7767 9338
6th Prize Rs.50/-
0095 0825 2803 4108 5824 7157 8757
0133 0846 2856 4134 5828 7546 8763
0237 0959 2971 4188 5836 7614 8801
0307 1092 3179 4516 5882 7688 8908
0323 1107 3249 4580 6160 7717 8913
0479 1152 3446 4702 6179 8068 8944
0484 1157 3482 4825 6385 8085 9033
0538 1550 3648 4833 6464 8289 9495
0555 2153 3706 5285 6502 8322 9902
0602 2168 3743 5331 6515 8336 9931
0617 2331 3746 5359 6569 8342
0652 2342 3747 5437 6633 8348
0733 2475 3825 5570 6647 8383
0775 2625 4018 5604 6760 8588
0780 2794 4065 5668 6853 8724

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 468976
2nd Prize Rs.7000/- 38491
3rd Prize Rs.3500/-
13712 19945 34206 34718 53180
58073 64190 66415 85894 99583
4th Prize Rs.200/-
2084 2301 3995 4699 5526 6143 7580
8841 9205 9937
5th Prize Rs.100/-
1556 2196 2343 3229 4475 5183 5661
5949 7405 9262
6th Prize Rs.50/-
0002 1187 2384 4174 5664 7261 9181
0025 1199 2494 4235 5736 7315 9203
0092 1213 2599 4490 5899 7522 9284
0207 1284 2995 4722 5900 7548 9373
0268 1417 2998 4858 6196 7769 9492
0333 1437 3128 4871 6225 7904 9550
0514 1692 3130 4874 6241 7932 9598
0543 1762 3151 4940 6301 8412 9687
0673 1830 3383 5053 6361 8561 9873
0688 1836 3713 5245 6431 8847 9970
0695 1923 3781 5319 6540 8857
0803 1980 3861 5489 6754 8876
0888 2179 3863 5498 6946 9036
1039 2245 3901 5556 7009 9158
1109 2352 3908 5615 7123 9165

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:02/04/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 258354
2nd Prize Rs.7000/- 96458
3rd Prize Rs.3500/-
15764 24784 32423 45895 53798
56088 64409 74261 80943 89456
4th Prize Rs.200/-
0122 1309 1813 3738 6121 6588 6668
7110 8040 9311
5th Prize Rs.100/-
1857 3234 4589 4794 4847 4861 6884
7665 9155 9182
6th Prize Rs.50/-
0149 1376 3312 5264 6361 7859 9161
0209 1514 3399 5291 6480 7924 9295
0297 1525 3455 5293 6652 8114 9416
0385 1910 3470 5388 6849 8139 9429
0455 2040 3617 5510 6854 8272 9499
0628 2059 3818 5580 6858 8552 9646
0660 2090 4045 5590 7086 8593 9787
0695 2349 4331 5660 7095 8689 9829
0713 2475 4459 5726 7115 8710 9909
0783 2514 4547 5838 7137 8867 9973
0900 2740 4606 6057 7219 8877
1155 3034 4711 6089 7353 8884
1165 3155 4833 6108 7392 8975
1338 3196 5001 6155 7491 9002
1343 3231 5192 6233 7624 9041

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 824179
2nd Prize Rs.7000/- 48947
3rd Prize Rs.3500/-
13645 28528 31568 42268 51321
67752 72383 84507 96504 98535
4th Prize Rs.200/-
1043 1489 1558 3438 5340 5351 5841
6641 6804 9391
5th Prize Rs.100/-
0496 4258 5591 5864 7232 7672 8027
8460 8465 8512
6th Prize Rs.50/-
0082 1256 2670 3932 6547 7596 8992
0139 1259 2839 4017 6711 7769 9092
0141 1290 2946 4397 6725 7835 9110
0321 1292 3221 4494 6729 7876 9420
0360 1394 3238 4533 6805 7892 9512
0471 1508 3286 4545 6851 7978 9680
0579 1581 3330 4734 6866 8053 9743
0607 1610 3401 4748 7033 8159 9892
0740 1664 3564 4900 7071 8227 9918
0888 1668 3576 5234 7166 8327 9922
0905 2032 3638 5437 7261 8411
0934 2307 3646 6042 7271 8470
1107 2332 3753 6162 7293 8894
1148 2407 3754 6342 7433 8896
1229 2568 3879 6479 7465 8945



యాదాద్రి నరసింహాస్వామిని దర్శించుకున్న మహారాష్ట్ర బిఆర్ఎస్ నేతలు

# యాదాద్రి నరసింహస్వామి వారి సేవలో మహారాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు

–ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి మహారాష్ట్రకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుధీర్ బింధు, కైలాస్ తహార్, శరత్ మర్కాడ్, సువర్ణకాటే, రాజీవన్ బోండార్, నారాయణ విభూదే, బిజీ కాక, అనిల్ రంజకర్, పవన్ కార్వార్, భగవత్ పాటిల్, అతుల్ కులకర్ణి గోవింద్‌తో పాటు 70 మంది మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డితో కలిసి స్వయంబు నరసింహులును దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వాదం చేయగా ఆలయ అధికారి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం మహారాష్ట్రకు చెందిన బీఆర్ఎస్ నాయకులు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ నిర్మాణాలను పరిశీలించారు. పూర్తి కృష్ణశిలతో నిర్మితమైన యాదగిరిగుట్ట ఆలయ దేశంలో ఎక్కడా లేదని కితాబు నిచ్చారు. ఇంతటి గొప్పది ఆలయాన్ని పునర్మించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విట్టల్ యాదవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొలి క్వార్టర్‌లో రూ.12,500 కోట్ల అప్పు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023–24 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో 12,500 కోట్ల రూపాయల మేర రుణం సేకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ మూడు నెలల ఇండికేటివ్ క్యాలెండర్‌లో పేర్కొంది. ఈ రుణాన్ని ఏప్రిల్, మే, జూన్ నెలల్లో సేకరించనుంది. రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను తనఖా పెట్టి ఈ వేలం ద్వారా ఈ మొత్తాన్ని తీసుకోనుంది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో 40,615.68 కోట్ల రూపాయల మేర రుణంగా సేకరించాలని అంచనా బడ్జెట్‌లో వెల్లడించింది. గత 2022–23 ఆర్థిక సంవత్సరంలో 53,970 కోట్ల రూపాయల చొప్పున రుణం సేకరించాలని నిర్ణయించినా, కేంద్ర ఆర్థిక నియంత్రణ కింద విధించిన ఆంక్షల కారణంగా 44,970 కోట్ల రూపాలకే పరిమితం అయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు కుదించి 40,615.68 కోట్ల రూపాయలకే పరిమితం అవుతోంది.

# నిరుద్యోగుల పక్షాన కలిసి పోరాడుదాం

## ప్రతిపక్ష నేతలకు వైఎస్ షర్మిల లేఖలు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మన రాజకీయ విభేదాలు పక్కనపెట్టి నిరుద్యోగుల కోసం పోరాడే సమయం ఆసన్నమైందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రతిపక్ష నేతలను కోరారు. ఈమేరకు ఆదివారం నిరుద్యోగుల పక్షనా పోరాటం కోసం కలిసి రావాలంటూ ప్రతిపక్ష నేతలు రేవంత్‌రెడ్డి(టిపిసిసీ చీఫ్), బండి సంజయ్(బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు), కాసాని జ్ఞానేశ్వర్(తెలంగాణ టిడిపి అధ్యక్షుడు), ప్రొ.కోదండరాం(తెలంగాణ జన సమితి అధ్యక్షుడు), అసదుద్దిన్ ఓవైసి(ఎంఐఎం అధినేత), తమ్మినేని వీరభద్రం(సిపిఎం రాష్ట్ర కార్యదర్శి), కూనంనేని సాంబశివరావు(సిపిఐ రాష్ట్ర కార్యదర్శి), మందకృష్ణ మాదిగ, శంకర్‌గౌడ్ తదితరులకు లేఖ రాసారు. నిరుద్యోగల కోసం పోరాటం చేయడానికి జాయింట్ యాక్షన్ కమిటీ ఇప్పుడు చారిత్రక అవసరం అన్నారు. ఒక అత్యంత ప్రముఖమైన పార్టీకి ముఖ్యప్రతినిధులుగా, ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతున్నట్లు తెలిపారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా మీరు, మీ పార్టీ చేసే పోరాటాలను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ నియంత, మోసపూరిత ప్రభుత్వం చేసిన ద్రోహానికి కొన్ని తరాలు మొత్తం ఆహుతి కాబోతున్నాయన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ స్కాంపై మీరు, పార్టీలు చేస్తున్న పోరాటాలను అభినందించారు. పేపర్ లీకేజీ విషయంలో ప్రతిపక్ష పార్టీలన్ని వారివారి రాజకీయ విబేధాలను మరిచి, చేతులు కలిపి, ఒక్క పోరాట వేదికపై చేరి, ఈ క్రూర పాలనపై పోరాడాల్సిన చారిత్రక అవసరం నేడు ఆసన్నమైందన్నారు. ఒక జాయింట్ యాక్షన్ కమిటీ అత్యవసర పరిస్థితిని వెనువెంటనే ఏర్పరిచి పోరాటాల వ్యూహాలన్ని అమలు చేయాలన్నారు. తెలంగాణ భవిత కోసం, యువత కోసం కలిసి నడుద్దాం నిలిచిపోరాడాదమని షర్మిల తన లేఖలలో పేర్కొన్నారు.

# సాహితీ, ఫినిక్స్ సంస్థల్లో ఇడి సోదాలు

## భారీగా పత్రాలు జప్తు.. రెండు సంస్థల నిర్వాహకుల విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మరోసారి దాడులను చేబట్టింది. రియల్ ఎస్టేట్ కంపెనీ సాహితీ ఇన్‌ఫ్రా, ఫార్మా రంగంలో వున్న ఫినిక్స్ కంపెనీపై ఈడీ మూడు రోజులుగా దాడులు చేబట్టి పెద్ద ఎత్తున పత్రాలను జప్తు చేయడంతో పాటు రెండు సంస్థల నిర్వాహకులను గంటల తరబడి విచారించింది. ఇంతకు ముందు ఈ రెండు సంస్థలపై ఐటి దాడులు చేయడం తెలిసిందే. ఈ దాడులు మరువక ముందే ఈడీ దాడులు జరగడం గమనార్హం. గత ఏడాది పటాన్‌చెరు కేంద్రంగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించి తక్కువ ధరకు వినియోగదారులకు అందజేస్తామని నమ్మింది వెయ్యి కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి అమాయకులను నిండా ముంచిన సాహితీ ఇన్‌ఫ్రా గురించి అందరికి తెలిసిందే. బంజారాహిల్స్ లో కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పటా న్‌చెరులో సైట్ వున్నట్లు నమ్మించిన ఈ సంస్థ వేలాది మందిని బురిడి కొట్టించడం విదితమే. తక్కువ స్థలం వుండగా దానికి రెండింతల స్థలం వున్నట్లు ప్రకటనలు ఇ చ్చి అందమైన బ్రౌచర్లను తయారుచేసి అమాయకులను ఆకర్షించిన ఈ సం స్థ చివరగా బిచాణా ఎత్తేసింది. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించగా సిసిఎస్ పోలీ సులు కేసు నమోదు చేసి నిర్వాహకులను అరెస్టు చేశారు. ఈ కేసులో అరెస్టయిన వారికి బెయిలు లభించగా మోసపోయిన బాధితులకు ఇప్పటి వరకు నయాపైసా ద క్కలేదు. బాధితుల ఆందోళన కొనసాగుతూనే వుంది. ఈ నేపథ్యంలో సాహితీ ఇన్‌ఫ్రా గోల్‌మాల్ వ్యవహారాలపై సమాచారం అందుకున్న ఈడీ అధికారులు రంగంలో దిగి అక్రమాలను రట్టుచేసే పనిలో పడ్డారు. అమాయకులను ముంచి కాజేసిన వెయ్యి కోట్ల రూపాయలను ఈ సంస్థ ఏం చేసిందనే దానిపై ఈడీ కూపీలాగుతోంది. ఈ డబ్బులను మనీలాండరింగ్‌లో భాగంగా ఇతర గోల్‌మాల్ సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టి వుంటుందని ఈడీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే సాహితీ ఇన్‌ఫ్రా సంస్థ కా ర్యాలయంతో పాటు సైట్ వున్న పటాన్‌చెరులో ఈడీ వరుసగా మూడు రోజులుగా దాడులు ని ర్వహించి కీలక పత్రాలను జప్తు చేసింది. సాహితీ ఇన్‌ఫ్రా సంస్థపై దా డులు కొనసాగుతుండగానే ఫినిక్స్ సంస్థపైనా ఈడీ దాడులు నిర్వహించడం విశేషం. ఫినిక్స్ సంస్థ ఫార్మా రంగంలో పేరు న్న సంస్థ కావడం గమనార్హం. అయితే ఈ సంస్థలో అక్రమాలు జరిగినట్లు కొంతకాలంగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో నెల రోజుల క్రితం ఐటి అధికారులు దాడులు నిర్వహించగా ఇప్పుడు ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. కాగా దాడుల సందర్భంగా రెండు సంస్థలకు చెందిన నిర్వాహకులను అధికారులను ఈడీ అధికారులు గంటల తరబడి విచారించి వారి వాం గ్మూలం తీసుకున్నారు.

# రూ.11,335 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు 8న ప్రధాని శ్రీకారం

## ● ఆరు జాతీయ రహదారి ప్రాజెక్టులకు, బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి పనులకు భూమిపూజ: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ పర్యటనలో భాగంగా ఈనెల 8వ తేదిన రూ.11,355కోట్ల రూపాయల విలువ చేసే అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్రమోడి శ్రీకారం చుట్టనున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న తరువాత సికింద్రాబాద్–తిరుపతి మధ్య సేవలందించనున్న వందేభారత్ రైలునుపచ్చజెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ట్రైన్ దేశంలో 13వ వందేభారతన రైలు. సికింద్రాబాద్–తిరుపతిల మధ్యను ప్రయాణ సమయం 12 గంటల నుంచి 8.30గంటలకు తగ్గిపోనుందన్నారు.

అనంతరం రూ.715కోట్లు ఖర్చు చేసి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నారు. రానున్న 40 సంవత్సరాల వరకు ప్రయాణికులకు సౌకర్యాలను అందించేందుకు వీలుగా రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 25,000 ఒది ప్రయాణికుల నుంచి రద్దీ సమయంలో 3,25,000 మంది ప్రయాణికులకు కూడా సౌకర్యాలను అందించగలిగేలా రైల్వే స్టేషన్ సామర్థ్యాన్ని పెంచనున్నారు. రైల్వే స్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న 11,427 చదరపు మీ టర్ల బిల్డింగ్ ఏరియాను అంతర్జాతీయ ప్రమాణాలతో 61,912 చదరపు మీటర్లకు పెంచటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. టెర్మినల్ బిల్డింగ్ నుంచి అన్ని ప్లాట్ ఫామ్‌ను కలిపేలా 108 మీటర్ల ప్రత్యేక డబుల్ లెవల్ వంతెనను ఈ స్టేషన్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఆధునీకరణ పనులలో భాగంగా ఈస్ట్, వెస్ట్, మెట్రోస్టేషన్, రెతిఫైల్ బస్‌స్టేషన్‌కు నేరుగా కనెక్టివిటీ ఏర్పాటు చేయనున్నారు. మల్టీలెవల్ కార్ పార్కింగ్, వచ్చి, వెళ్లే ప్రయాణికులకు ప్రత్యేక మార్గాల ఏర్పాటు వంటి అనేక వసతులను అభివృద్ధి పనులలో భాగంగా కల్పించనున్నారు.



సికింద్రాబాద్–మహబూబ్‌నగర్ మధ్యన రూ.1410 కోట్లు ఖర్చు చేసి పూర్తిచేసిన 85 కిలోమీటర్లు పొడవైన డబ్లింగ్ పనులను జాతికి అంకితం చేయనున్నారు. సామన్య ప్రజలు రైఉలుగా మన్ననలను పొందిన ఎంఎంటిఎస్ రెండవ దశలో భాగంగా హైదరాబాద్ నగర శివారు పట్టణాల వరకు నిర్మించిన నూతన రైల్వే లైన్ మీదుగా నడవనున్న 13 ఎంఎంటిఎస్ కొత్త సర్వీసులను ప్రారంభించనున్నారు. బొల్లారం–మేడ్చల్ మధ్యన 14 కిలోమీటర్లు, ఫలకునుమాన–ఉందానగర్ మధ్య 14 కిలోమీటర్లు డబ్లింగ్ లైన్‌లను నిర్మించారు.

అనంతరం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రధానమంత్రి చేరుకోనున్నారు. పరేడ్ గ్రౌండ్‌కుచేరుకున్న తరువాత రూ.7864 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఆరు జాతీయ రహదారులకు రూ.1366కోట్లతో బీబీనగర్ ఎయిమ్స్‌లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో అకాడమిక్ కోర్సులకు అనుగుణంగా బిల్డింగ్ బ్లాక్‌ల నిర్మాణం, ఆడిటోరియం, స్టాఫ్ క్వార్టర్స్, హాస్టల్స్, గెస్ట్‌హౌజ్‌లు, హాస్పిటల్ ఆధునీకరణ వంటి పనులకు చేపట్టనున్నారు. అనంరతం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

## బిజెపి అధికారంలోకి రాగానే జాబ్‌క్యాలెండర్ ప్రకటిస్తాం

# ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

### బిజెపి ఒబిసి సెల్ జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 2. ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే జాబ్‌క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం ముట్టడి కేసులో జైలుకెళ్లి వచ్చిన భారతీయ జనతాపార్టీ యువమోర్చ కార్యకర్తలు భానుప్రకాశ్‌రెడ్డి, శివశంకర్, రాజునేత, పవన్‌రెడ్డి, మద్దూరి శివాజీ, శివచంద్రగిరి, రాముయాదవ్, మన్మథ, భరత్‌గౌడ్, అవినాష్, ఆయుష్‌లతో అశోక్‌నగర్‌లోని డాక్టర్ కె.లక్ష్మణ్ తన నివాసంలో సమావేశమయ్యారు. లీకేజీని ప్రశ్నించిన 11 మంది యువమోర్చ కార్యకర్తలను 14 రోజుల పాటు జైలులో నిర్బంధించారు. ఈ సందర్భంగా వారిలో సమావేశమైన అనంతరం మీడియాప్రతినిధులతో డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీనే 1.91లక్షల ఉద్యోగ ఖాళీలున్నాయని నివేదిక ఇచ్చిందని, వాస్తవంగా 3లక్షలపైచిలుకు ఉద్యోగ ఖాళీలున్నాయని, బిజెపి ప్రభుత్వ రాగానే ఉద్యోగఖాళీలన్నీ భర్తీ చేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల తర్వాత కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్‌లు ఇవ్వలేదని, ఇంతవరకు నిర్వహించిన ఏ ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించిన పాపాన తెలంగాణ ప్రభుత్వం పోలేదన్నారు. లీకేజీ విషయంలో దర్యాప్తు కోసం నియమించిన 'సిట్' వల్ల ప్రయోజనం లేదని, సమగ్రమైన న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాధనకు ఉద్యమకేంద్రాలుగా పనిచేసిన ఉస్మానియా ఓయు క్యాంపస్, కాకతీయ క్యాంపస్‌లు మళ్లీ మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నాయని, తెలంగాణ యువతకు న్యాయం చేసేంతవరకు ఉద్యమాలు ఆగవని అన్నారు. లీకేజీ విషయంలో సిఎం, సిట్ వేసిన హోంమంత్రి, విద్యామంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. తల్లిదండ్రులు కష్టపడి, ఆస్తులను అమ్ముకుని తమ పిల్లలను ఉద్యోగాల సాధన కోసం కోచింగ్‌కోసం డబ్బులు వెచ్చిస్తుంటే ప్రశ్నాపత్రాలను అమ్ముకుని వారి ఆశలను ఆవిరి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అణచివేత, నిర్బంధాలకు బిజెపి లొంగే ప్రశ్నేలేదని, బండి సంజయ్ నేతృత్వంలో బిజెపి, బిజెవైఎం విరోచిత పోరాటం చేస్తుంటే అణచివేతలకు పాల్పడుతోందన్నారు. గతంలో మెదక్ జిలల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ సత్యనారాయణను టిఎస్‌పిఎస్‌సి సభ్యుడిని చేసింది తెలంగాణ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. లీకేజీని ప్రశ్నించిన యువమోర్చ కార్యకర్తలు 11 మందిని 14 రోజుల పాటు జైలులో నిర్బంధించడం అన్యాయమని అన్నారు. ఈ సమావేశంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి ముషీరాబాద్ కన్వీనర్ రమేశరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

## ఇమామ్, మౌజాంలకు గౌరవ వేతనాలు

## మైనార్టీ గురుకులాలతో పేద విద్యార్థులకు పెద్దచదువులు

## పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ మోతీనగర్‌లో మైనార్టీలకు పెద్ద సంఖ్యలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎనిమిదేండ్లలో మైనార్టీలకు చేసిన సంక్షేమం, అభివృద్ధి గతంలో ఎవరూ చేయలేదన్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.50లక్షలతో హజ్ హౌజ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేడయంతోపాటు యువతనకు ఇక్కడే ఉద్యోగాలు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాలుష్యాన్ని కంట్రోల్ చేసే అమర్ రాజా లిథియం గిగా సెల్ కంపెనీని ఏర్పాటు చేస్తే కొందరు ఓర్వలేక కంపెనీ కాలుష్యం ఉందంటూ దుష్ప్రచారం చేస్తునారని మండిపడ్డారు. రూ.10వేల కోట్లతో ఏర్పాటు కానున్న లిథియం కంపెనీ దేశంలోనే అతి పెద్ద కంపెనీనిగా నిలువనున్నదన్నారు. మహబూబ్‌నగర్‌కు ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు.



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న మంత్రి శీనివాస్‌గౌడ్

దీంతోపాటు 10వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అదే విధంగా రూ.2.50కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తామని, రూ.2కోట్ల వ్యయంతో గోదాం రోడ్డును విశాలంగా పునర్‌నిర్మిస్తామన్నారు. రూ.20లక్షలతో దూద్ దవాఖాన నిర్మించామని, రూ.18.70 కోట్లోఓ పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, కౌన్సిలర్లు ఖాజా పాషా పాల్గొన్నారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది: కూనంనేని

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేకత పెరుగుతోందని.. ఈ నేపథ్యంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా తమ పార్టీ నెల రోజుపాటు ఇంటింటికి సీపీఐ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ తదితరులతో కలిసి ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో రిలీజ్ చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. దేశంలో బీజేపీకి సీట్లు తగ్గుతున్నాయన్నారు. కర్ణాటక ఎన్నికలోలన కూడా బీజేపీకి సీటులన తగ్గుతాయన్నారు. మోడీ అవినీతి, అదానీ, అంబానీలతో ఉన్న అనుబంధం క్విడ్‌ప్రోకో అంశాలపై 2024లో కొత్తగా ఏర్పడే ప్రభుత్వ విచారణలో బహిర్గతమవుతాయని.. అప్పుడు మోడీ జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు దేశ వ్యాప్తంగా బీజేపీ కో హటావో.. దేశ్ కో బచావో నినాదంతో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 14న ఇందిరాపార్క్ దగ్గర ప్రారంభ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. లిబర్టీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి యాత్రను ప్రారంభించి .. ఇందిరా పార్క్ దగ్గర సభను నిర్వహించనున్నట్టు కూనంనేని తెలిపారు. ముగింపు సందర్భంగా కొత్తగూడెంలో లక్ష మందితో ముగింపు సభను నిర్వహిస్తామన్నారు. ఈ నెల 9న సీపీఐ, సీపీఎం పార్టీల సంయుక్త సమావేశం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరగనుందని తెలిపారు. ఈ సభలో మండలస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని చెప్పారు.

# ప్రజల వ్యక్తిగత వివరాల చోరీ కేసులో పోలీసుల ముందడుగు

## ఫేస్‌బుక్, ఫోన్‌పేతోపాటు పలు ప్రధాన బ్యాంకులకు నోటీసులు

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 66.9కోట్ల మంది వ్యక్తిగత వివరాలను సేకరించి ఆన్‌లైన్ వేదికగా అమ్మకానికి పెట్టిన ఉదంతాన్ని వెలుగులోకి తెచ్చిన సైబరాబాద్ పోలీసులు తాజాగా సదరు డాటాను నిందితుల నుంచి కొనుగోలు చేసిన పలు ప్రతిష్టాత్మక సంస్థలు, బ్యాంకులకు నోటీసులు జారీచేశారు. దేశంలోని 24 రాష్ట్రాలు, 8 మెట్రో నగరాల వివరాలలో నివాసముండే వివిధ వర్గాలవారి వివరాలను సేకరించి క్లౌడ్ డ్రైవ్ లింకుల ద్వారా తమను సంప్రదించే వారికి ఈ వివరాలను మొత్తం అందజేస్తున్న విషయాన్ని ఇటీవలే పోలీసులు వెలుగులోకి తెచ్చిన విషయం విదితమే. మొత్తం 135 కేటాగిరీలుగా డేటాను విభజించి వారివారి రంగాలు, సంస్థల కార్యకలాపాలకు అనుగుణంగా డేటాను పొందుపర్చడం సంచలనం రేకెత్తించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పాన్ కార్డు వినియోగదారులు, 9నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఢిల్లీ విద్యుత్ వినియోగదారుల వివరాలు, డిమాట్ అకౌంట్ వినియోగదారుల వివరాలు, ప్రజల మొబైల్ నెంబర్లు, నీట్ విద్యార్థులు, క్రెడిట్, డెబిట్ కార్డు వినియోగదారుల డేటాను కేటగిరీలుగా విభజించి అమ్మడం అందరినీ విస్మయానికి గురిచేసింది. ఆర్‌టిఓ, అమెజాన్, నెట్‌ఫ్లిక్స్, యుట్యూబ్, పేటిఎం, ఫోన్‌పే, బిగ్‌బాస్కెట్, బుక్‌మైషో, ఇన్‌స్టాగ్రామ్, జోమాటో, పాలసీ బజార్ వంటి ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫాంల వినియోగదారుల వివరాలను సైతం ఈముఠా సేకరించింది. తాజాగా సైబరాబాద్ పోలీసులు ఈడేటాను నిందితుల వద్దనుంచి కొనుగోలు చేసిన సంస్థలు, బ్యాంకులకు సైతం సిఆర్‌పిసి సెక్షన్ 91 ప్రకారం నోటీసులు జారీచేశారు.

ఫేస్‌బుక్, బిగ్‌బాస్కెట్, ఫోన్‌పే, క్లబ్‌మహీంద్రా, పాలసీబజార్, ఆస్ట్యూట్‌గ్రూప్,టెక్ మహీంద్రా, మ్యాట్రిక్స్‌తోపాటు ప్రముఖ బ్యాంకులైన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్‌ఆఫ్ బరోడా, ఆక్సిస్‌బ్యాంక్ వంటి పలు ప్రఖ్యాతిగాంచిన సంస్థలకు సైబరాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈవిషయమై తమకు సరైన వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసుల్లో పోలీసులు కోరారు.

# అధికారికంగా దొడ్డి కొమరయ్య జయంతి, వర్ధంతులు

## జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 27:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి,వర్ధంతిని ఇకపై రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది.

ఈ మేరకు అదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో విడుదల చేశారు.య ప్రతి సంవత్సరం దొడ్డి కొమరయ్య జయంతి ఏప్రిల్ 3న,వర్ధంతి జూలై 4న ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. దీనికయ్యే ఖర్చును బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్ నుంచి వెచ్చించనున్నారు.

జీవో విడుదల పట్ల తెలంగాణ రాష్ట్ర షెఫర్డ్ ఇండియా అధ్యక్షుడు,కురుమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బూరుగడ్డ నగేశ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పానగేశ్ ఆధ్వర్యంలో సంతోషం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

# 2 లక్షలు దాటిన ఎంసెట్ దరఖాస్తులు

## అపరాధ రుసుం లేకుండా 10 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్–2023కి రెండు లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు 2,14,361 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఎంసెట్–2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇంజనీరింగ్‌కి 137,938 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, పార్మసీకి 76,186 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు ఎంసెట్–2023 కన్వీనర్ తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు రెండింటికి 237 మంది దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 2 వరకు స్వీకరించనున్నారు. ఇంజనీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్నారు.

# ఆత్మహత్యలు లేవన్న మాటల్లో నిజమెంతో నిగ్గు తేల్చుదాం?

## సిఎం కెసిఆర్‌కు సవాల్ విసిరిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలపై సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆత్మహత్యలు లేవన్న నీ మాటల్లో నిజమెంతో నిగ్గుతేల్చుదాం అంటూ సవాల్ విసిరారు. ఒకటైతే నిజం...పచ్చి అబద్ధాన్ని కూడా నిజం అనిపించేలా చెప్పడంలో మించినోడు లేడన్నారు. తెలంగాణ రైతులు ఉరికొయ్యలకు వేలాడుతున్న లెక్కలు ఎన్‌సిఆర్‌బి రికార్డులలో భద్రంగా ఉన్నాయన్నారు.లెక్కకురానివి ఇంతకు పదింతలు అన్నారు. రైతు స్వరాజ్య వేదిక సమక్షంలో ఇద్దరం కూర్చుదామని, ఆత్మహత్యలు లేవు మాటల్లో నిజమెంతో నిగ్గుతేల్చుదాం అన్నారు.

# డిగ్రీ లేని వ్యక్తికి దేశంలోనే పెద్ద ఉద్యోగం

## ప్రధాని మోడీని ఉద్దేశించి కవిత ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 2:** దేశంలో నిరుద్యోగ రేటు 7.8శాతంగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. యువతకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. మోస పూరిత హామీతో దేశ యువతను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా బిజెపి,ప్రధాని మోడీపై ఆమె విమర్శలు గుప్పించారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారని కవిత ప్రశ్నించారు. నిజమైన డిగ్రీ సర్టిఫికేట్లు ఉన్న వాళ్లకు దేశంలో ఉద్యోగాలు రావని, కానీ,డిగ్రీ లేని వాళ్లకు మాత్రం దేశంలోనే అత్యున్నత ఉద్యోగం ఉందని మోడీని ఉద్దేశించి ఆమె పరోక్షంగా ట్వీట్ చేశారు. కాగా, ప్రధాని మోడీ విద్యార్హతలకు సంబంధించి ఎలాంటి డిగ్రీలు చూపించాల్సిన అవసరం లేదని గుజరాత్ హైకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే,దీనిపై ప్రతిపక్షాలు తమదైన శైలిలో విమర్శలు చేస్తున్నాయి. ఈ తీర్పుతో ప్రధాని మోడీ విద్యార్హత విషయంలో అనుమానం మరింత పెరిగిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం అన్నారు. మోడీ విద్యావంతుడైతే పెద్ద నోట్ల రద్దు వంటి నిర్ణయాలు తీసుకుని ఉండకపోయేవారని విమర్శించారు.


నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం: #3-6-666, బర్కాత్ ఛాంబర్స్, స్ట్రీట్ నం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, ఫోన్: 040-29701389, మొబైల్: 9035506471.
రెఫ నెం. NFL/ZOHYD/ABD/TPT ఇ-టెండరు/2023/02. తేదీ: 03.04.2023
ఇ-టెండరు ప్రకటన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సిద్దిపేట (తెలంగాణ), సిరిసిల్ల రోడ్డు, గడిపల్లపల్లి (గ్రా)లో గల విత్తన శుద్ధి కేంద్రం నుండి వివిధ ప్రదేశాలకు వరి విత్తనం (ధృవీకృత విత్తనం) రవాణా కోసం కాంట్రాక్టర్ల నియామకానికి బిడ్లు ఆహ్వానించబడుచున్నవి. ఇ-టెండరు దాఖలుకు చివరి తేదీ 17.04.2023న 15.00 గం.ల వరకు. మరిన్ని వివరముల కోసం దయచేసి మా వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు www.etender.gov.in/eprocure/app. లను చూడగలరు. ఈ టెండరుకు సంబంధించి ఏవైనా సవరణ(లు)లను వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రచురించబడును.
జోనల్ మేనేజర్, హైదరాబాద్.

వార్త

ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తిస్తేచాలు. దేశం ఆర్థికంగా ప్రగతిపథాన ఉంటుంది.

-అరిస్టాటిల్

# చైనాకు చెక్‌పెట్టేందుకే అమెరికాతో దోస్తీ!

తైవాన్‌పై పట్టుకోసం పరిపరివిధాలుగా తపిస్తున్న చైనాకు ఇపుడు తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్‌ఇంగ్‌వెన్ అమెరికాలో పర్యటించడం డ్రాగన్‌కు ఎంతమాత్రం మింగుడుపడటంలేదు. చైనా ప్రత్యక్షంగానే హెచ్చరికలు జారీ చేసినా తైవాన్ అధ్యక్షురాలు తన పర్యటనను విరమించుకోలేదు. ఇప్పటికే తైవాన్ తమ భూభాగం అని సైనిక చర్యతో అయినా తాము స్వాధీనం చేసుకుంటామంటూ హెచ్చరికలు చేసిన చైనా పలుపర్యాయాలు తన యుద్ధవిమానాలతో తైవాన్ గగనతలంలో విన్యాసాలకు సైతం తెగబడింది. దీనితో తైవాన్‌కు ముందునుంచి అండదండలందిస్తున్న అమెరికా ఈ విషయంలో మరో అడుగు ముందుకేసి దక్షిణ చైనా సముద్రజలాల్లో తన యుద్ధనౌకలను మొహరింపచేయడం, అక్కడినుంచే విన్యాసాలకు దిగడంతో చైనా కలవరపాటుకు గురై వెనుకంజవేసింది. అయినా కూడా అప్పటినుంచి తైవాన్‌ను తనలో విలీనం చేసుకునేందుకు చైనా చేయని ప్రయత్నం అంటూ ఏదీలేదు. ఈక్రమంలో తైవాన్ దౌత్యబంధాలను పటిష్టం చేసుకుంటున్నది. తనకు పొరుగుననే ఉన్న హోండురాస్ దశాబ్దాలపాటు కొనసాగించిన బంధాన్ని తెగతెంపులు చేసుకుని చైనాతో దోస్తీకి తహతహలాడుతుండటంతో ఎప్పటికైనా ఆవైపునుంచి తమకు ముప్పు తప్పదని భావించిన తైవాన్ ప్రపంచదేశాలతో సంబంధాలను దౌత్యపరంగా మరింత పెంచుకుంటూ వస్తోంది. ఇందులోభాగంగానే తైవాన్ అధ్యక్షురాలు అమెరికాలో పర్యటించారు. అక్కడినుంచి గ్వాటెమాలాను కూడా సందర్శించిన ఆమె అటుగా మధ్య అమెరికా దేశం బెలిజ్‌లో కూడా పర్యటించారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు తైవాన్ చేపట్టిన కృషిని ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్న క్రమంలోనే త్సాయ్ ఈ పర్యటన చేస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా ప్రతినిధుల సభ కెవిన్‌మెక్‌కార్తీని కూడా కలిసి ఆమె చర్చలు జరిపారు. ఒకచిన్న దేశానికి సంబంధించిన అధ్యక్షురాలికి అమెరికా ఇంతటి ప్రాధాన్యత ఇచ్చిందంటే ఆదేశంపై చైనా ఒత్తిడి, ప్రాబల్యం పెరుగుతున్నదనే చెప్పుకోవచ్చు. ఇప్పటికే తైవాన్‌తో సంబంధాలను కేవలం హోండురాస్ మాత్రమే కాకుండా మరికొన్ని దేశాలు నిలిపివేసుకున్నాయి. అలా తెగతెంపులు చేసుకున్న దేశాల్లో నికరాగ్వా, ఎల్‌సాల్వడార్, డొమినికన్ రిపబ్లిక్, పనామా, కోస్టారికా దేశాలు ఉన్నాయి. ఈదేశాలకు భారీ ఎత్తున ఆర్థికసాయం, పెద్దమొత్తంలో పెట్టుబడుల ప్యాకేజీలు ఆఫర్ చేయడం, భారీగా రుణపరపతిని కల్పించి తమ వైపునకు తిప్పుకోవడంతో తైవాన్‌కు ఈ దేశాలు దూరం జరిగాయి. మొత్తంగా చూస్తే తైవాన్‌ను ఏకాకిని చేయాలన్న చైనా వ్యూహం ఇపుడు మరింత కార్యాచరణకు వస్తున్నట్లుగా కనిపిస్తోంది. లాటిన్ అమెరికా దేశాలపై దృష్టిసారించిన చైనా ఇపుడు ఆదేశాల్లో వాణిజ్యం, పెట్టుబడులు, రుణసాయం వంటి వాటితో అన్నింటినీ తమవైపునకు మలుచుకోగలుగుతోంది. లాటిన్ అమెరికా ప్రాంతంలోనే చైనా ఇప్పటివరకూ 130 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టిందని అంచనా. 2035 నాటికి ఈదేశాలతో చైనా వాణిజ్యం సుమారు 700 బిలియన్ డాలర్లకుసైతం పెరుగుతుందని ఆర్థికరంగ నిపుణులుచెపుతున్నారు. తైవాన్‌తో తెగతెంపులు చేసుకున్న తర్వాత ఇపుడు 13 దేశాలు మాత్రమే తైవాన్‌తో జతకడుతున్నాయి. లాటిన్ అమెరికాలో కరీబియన్, బెలిజ్, గ్వాటెమాలా, పరాగ్వే, హైతీ, సెయింట్‌కిట్స్,నెవీస్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్ వంటి దేశాలు మాత్రమే ఇపుడు తైవాన్‌తో సంబంధాలు నెరపుతున్నాయి. వీటన్నింటినీ అధిగమించడంకోసమే ఇపుడు తైవాన్ అధ్యక్షురాలు ఇంగ్‌వెన్ అమెరికా, మెక్సికో వంటి అగ్ర రాజ్యాల్లో పర్యటించి మద్దతును కూడగడుతున్నారు. ఈదేశాల్లో అమెరికా తన వ్యయాలను తగ్గించుకోవడంతో ఇపుడు చైనా వీటన్నింటినీ తనవైపునకు తిప్పుకుంటున్నది. తైవాన్ ఎప్పటికీ మాదేనని చెపుతున్న డ్రాగన్ కంట్రీ ప్రస్తుత అధ్యక్షురాలు త్సాయ్‌ఇంగ్‌వెన్‌ను వేర్పాటు వాద ప్రభుత్వం నడుపుతున్నారన్న ముద్రకూడా వేసింది. అయినా కూడా తైవాన్ వెనక్కి తగ్గకుండా తనవంతుగా తన మద్దతను కూడగట్టే ప్రయత్నాల్లో ఉంది. ఇప్పటికే క్వాడ్‌కూటమి పరంగా అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ దేశాలు దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా పట్టును సడలింపచేసే శక్తివంతమైన ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈప్రాంతం తైవాన్ పరిధిలోకి వస్తుండటమే ఇపుడు ఆ దేశంపై చైనా తన పట్టును పెంచుకోడానికి కారణం అవుతోంది. ఈ ప్రాంతం మీదుగానే అంతర్జాతీయ జలరవాణా జరుగుతుంది. ఈ ప్రాంతం తమ ఆధీనంలోకి తీసుకోవ డం ద్వారా మొత్తం జలరవాణాపై ఆధిపత్యం చేయాలని చూస్తోంది. అందుకు తైవాన్‌ను దారిలోకి తెచ్చుకోవాలని భావిస్తోంది. అసలు ఈదేశం తమ దేశంలో అంతర్భాగం అని చెపుతూ సైనిక చర్యకైనా వెనుకాడబోమని చెపు తోంది. ఈ చర్యలను ప్రతిఘటించేందుకే ఇపుడు తైవాన్ ప్రపంచ దేశాల మద్దతును కూడగట్టేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ దిశగా కొంత సఫలీకృతం అయినట్లేనని భావించాలి. ఎందుకంటే తైవాన్‌నేత పర్యటించిన ప్రతిచోటా కూడా ఆమె ఆశించిన విధంగా మద్దతు లభించింది. తమదేశాన్ని ఏకాకిని చేయాలన్న చైనా పావులను ఆదిలోనే తిప్పికొట్టేందుకు ఈ దౌత్య బంధాల పటిష్టత ఏకైకమార్గంగా భావించింది. అందుకోసమే ఇరుగుపొరుగునున్న చిన్న లాటిన్ అమెరికా దేశాలతోపాటు ప్రపంచంలోని అగ్రరాజ్యాలను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఇపుడు తైవాన్ తన స్వతంత్ర ఉనికిని చాటుకునేందుకు తపనపడుతోంది. ఆ దిశగా ముందుకుపోతున్న తైవాన్ అధ్యక్షురాలికి అమెరికా ఇపుడు ఎంతమేర అండదండలందిస్తుందో వేచిచూడాల్సిందే.

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కు గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

మనిషికి మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.



అంబేద్కర్

## ప్రజావాక్కు



### టోల్‌ప్లాజాల రుసుము

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతోసహారాబట్టుకోవడానికి టోల్‌పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి. అయితే ఈఏప్రిల్‌నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాల రుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగాఉంది. ఇందువలన అన్ని వాహనసర్వీసుల ధరలు పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. వాస్తవానికి రోడ్డు,మౌలికసదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతి లీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ. 2అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా టోల్‌పన్ను వసూలు చేయడం ఏ విధంగా న్యాయమో అర్థంకావడం లేదు. ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి అన్న అంచనా వేసి టోల్ చార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత టోల్ పన్ను వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పేట్రేగిపోతున్న అరాచక శక్తులు!

అమరావతిలో బిజెపి నేతలపై దాడి రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికిఅద్దంపడుతున్నది. చట్టసభల్లో,బయట కూడా అధికార పార్టీ నేతలుదౌర్జన్యాలుశృతిమించిపోతున్నాయి. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అన్న అనుమానం ప్రతి ఒక్కరికి కలుగుతుంది. నిశితంగా పరిశీలిస్తే ఈ పరిణామాలకు కేంద్ర పెద్దలులాలూచీ రాజకీయం అనిచెప్పకతప్పదు. మూడు సంవత్సరాల క్రితం అమరావతిలోనే మహిళలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తే మహిళా కమిషన్ చైర్‌పర్సన రేఖాశర్మ స్వయంగా అమరావతి వచ్చి వాస్తవాలు తెలుసుకుని కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుండిపోయారు. ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటనలో అమరావతిలో జరుగుతున్న అరాచకాలు పట్టించుకోలేదు. మరి ఎవరు పట్టించుకోవాలి?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యాహక్కు చట్టం

ఆరు నుంచి పద్నాలుగు సంవత్సరాలుగల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం కోసం విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చింది. చట్టం అమలులోకి వచ్చిపద్నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. బడుల మంజూరు చేయాలని చట్టంలో ఉంటే హేతుబద్ధీకరణ పేరుతో బడులు మూసివేయడం చేస్తున్నారు.

-రావుల రామ్మోహాన్‌రెడ్డి, హైదరాబాద్

### మందుల ధరలను తగ్గించాలి

కొవిడ్ తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకేలా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు దుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన మొన్న ఏప్రిల్ ఒకటినుంచి మందుల ధరలు ఏకంగా 12.12 శాతం పెరగటం మరింత బాధాకరం. ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. పెరిగిన పట్టికలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, బిపి, చర్మవ్యాధులు, అనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్‌కిల్లర్లు, యాంటిబయాటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని జాతీయ ఔషధ మండలి ప్రకటించింది. అయినా ధరల పెరుగుదలను నియంత్రించడం లేదా ప్రభుత్వమే భరించడం చేయాలి కానీ ప్రజలపై భారం మోపడం భావ్యంకాదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### మంచిని పెంచి చూడు

వెన్నవంటి మనసు,వెన్నెలవంటిచిరునవ్వుమంచితనానికి మారుపేరు. కానినేడు అవిఎక్కడా కనిపించడంలేదు. ఎక్కడ చూసినా స్వార్థం, స్వలాభం. స్వార్థం లేకుండా ప్రవర్తించే మనుషులను చూడలేకపోతున్నాం. మనసువిప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసు దొరకడంలేదు. మనుషులలో మార్పురావాలి. హృదయంలో పరివర్తన రావాలి. సంఘంలో చైతన్యం రావాలి. నలుగురి మంచికోసం పోరాటం చేస్తున్న వారిని చెడ్డవారిగా ప్రచారం చేసే మనస్తత్వం మారాలి. చెడును ఎదుర్కొని ఆశయాన్ని నిలబెట్టుకోవడంలోనే నిజమైనగొప్పతనం ఉందని తెలుసుకోవాలి. మంచితనం పెరగాలంటే ప్రతి మనిషిలో ఆత్మీయత, అనురాగాలుఉండాలి. మంచితనం, మానవత్వం అలవరచుకోవాలి. మనసులో పుట్టే ప్రేమ, కరుణ, మమకారం జీవనదులాంటివి. అవి ఎప్పుడూ ప్రవహిస్తూ ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### దేవుడి పేరుతో రాజకీయాలు

దేవుడిమీద ఉన భక్తిని ప్రదర్శించవలసిన అవసరం లేదు. దానికి తోడు స్పీకర్లు హంగు ఆర్భాటం, వీధుల్లోకి వచ్చి హడావిడి చేయడమూ అవసరం లేదు. కాని ఈ మధ్య కొన్ని రాజకీయ పార్టీల వారు ఇలాంటి పనులనే చేస్తున్నారు. పండగలని, దేవుడి ఊరేగింపులని ఎన్నికల ప్రచారంలా మారుస్తున్నారు. దేవుడి పేరుమీద పొలిటికల్ గేమ్‌ఆడుతున్నారు. ప్రజల సెంటిమెంట్‌నుపార్టీ ప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటున్నారు. ఇలా చేయడం భావ్యం కాదు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలను తొలగించేదెవరు?

**నాటి నాయకులు సర్వం త్యాగం చేసి దేశానికి స్వాతంత్య్రం తెస్తే ఆ తర్వాత డాక్టర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికీ సమానమైన ఓటు హక్కును కల్పించారు. ఆనాడే వారు స్వేచ్ఛ సమానతలు సాధించాల్సిన బాధ్యత నేటి పాలకులపైనే ఉందని నొక్కి చెప్పినారు. కానీ అవి యేవి సంపూర్ణంగా అమలు జరగడం లేదు. ప్రజలు నేటి పాలకుల వైఫల్యాలు, స్వార్థ విధానాల మూలంగా దాపురించిన అనుభవాల నుండి చైతన్యం పొందాలి. లేదంటే మళ్లీ రాజకీయ పార్టీ వలలో పడి మోసపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించాలి.**



మేకిరి దామోదర్

భారతదేశంలో గతంలో పరాయి పాలన మూలంగా దేశ సంపద దోపిడీ జరిగిందని, ఆనాటి నాయకులు ఈ దేశ స్వాతంత్ర్యానికై నిస్వార్థంగా రెండు శతాబ్దాలకు పైబడిన పోరాటాన్ని చేశారు. చివరికి స్వాతంత్ర్యాన్ని సాధించి దశాబ్ద కాలంలోనే అన్ని రంగాలను అన్ని విధాలుగా ప్రాధాన్యతల వారీగా సమానతను సాధించాలనే లక్ష్యంతో నాటి మన పాలకులు ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగినారు. ఆ తరం నిస్వార్థ నాయకుల త్యాగాలు, విధానాలతో భారత జాతిలో ఎంతో నమ్మకం ఏర్పడింది. కానీ ఆ తదనంతరం గత మూడు దశాబ్దాలుగా పాలకుల విధానాలు ప్రపంచ పరిణామాలమూలంగా త్యాగాలు ఆవిరైపోయి స్వేచ్ఛ, సమానత్వాలు కనుచూపుమేరలో కనబడని పరిస్థితులను చూస్తున్నాం. అత్యంత ప్రమాదకరంగా రాజకీయ అవినీతి, బంధుప్రీతి, ప్రజల్లో ఆర్థిక అసమానతలు పూడ్చలేనిస్థాయికి చేరినాయి. ఇది పాలకుల విధానాల లోపం కాదా! జాతి సంపద కేంద్రీకృతం, స్వేచ్ఛ సమానతలను హరించడం, అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ పార్టీలు వంతుల వారీగా పంచుకుతింటున్నారు. ఫలితంగా అప్పుల భారం పేదలపై మోపుతున్నారు. కుబేరులకు జాతి సంపదను దోచిపెట్టుతున్నారు. అలా ప్రపంచస్థాయి అత్యధిక ధనవంతుల జాబితాలోకి మనవాళ్లు చేరడంతోపాటు మనదేశంలోని వందమందికి పైబడిన అత్యంత ధనవంతుల ఆస్తులు పెరిగిపోవడం జరుగుతుంది. కానీ పేదప్రజలు మాత్రం ఎన్నో బాధలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా భారత దేశంలో ఆర్థిక అసమానతలు అధికంగా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడించినాయి. ఈ మధ్య హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తన వార్షిక నివేదిక వివరాల మేరకు వస్తుసేవల కోసం ధనికులకంటే పేదలే అధిక మొత్తంలో పన్నులు చెల్లిస్తున్నట్లు తెలిపింది. మనదేశంలోని మొత్తం సంపదలో 40 శాతం కంటే అధిక సంపద ఒక్క శాతం జనాభాకు సమానమైన కుబేరుల చేతిలో ఉంది. పేదరికంలోని 50శాతం మందిదగ్గర కలిపి మొత్తం సంపదలో మూడుశాతం మాత్రమే ఉంది. భారత్‌లోని అగ్రభాగంలోని పదిమంది కుబేరుల సంపదనపై ఐదు శాతం పన్ను లేదా 100 మందికి పైబడిన కుబేరుల సంపదపై రెండున్నర శాతం పన్ను విధిస్తే దేశ ఆర్థిక పరిస్థితులు ఎంతో మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కుబేరులు, కార్పొరేట్ వ్యాపార దిగ్గజాల సంపాదనపై పన్నులు వేసి ఆర్థిక అసమానతలను పూడ్చాల్సిన పాలకులు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారు. సంపన్నులకు రాయితీలు ఇస్తూ పేదలకు పన్నులు వేస్తూ ముక్కు పిండి వసూలు చేస్తున్న తీరు చూస్తున్నాం. ఈ ద్వంద్వ విధానాలు మారాలి. పాలకుల ప్రోత్సాహకాలు, రాయితీలతో రికార్డుస్థాయిలో కరోనా సంక్షోభంలో సైతం లాభాలు సంపాదించిన కుబేరులపై పన్నులు విధించాలనే ప్రజల న్యాయమైన డిమాండ్‌ను వెనువెంటనే పాలకులు పరిగణనలోకి తీసుకోవాలి. అలా ఆర్థిక వనరులు పెంచుకొని పేదరికాన్ని, ఆర్థిక అసమానతలను రూపుమాపడంతో పాటు అదేసమయంలో ప్రజల సామాజిక భద్రత, ఆరోగ్యం, విద్య, వైద్యం తదితర రంగాల్లో బడ్జెట్ కేటాయింపులను పెంచాలని నిపుణులు సూచించారు. ఇలా అనేక నివేదికలు పేర్కొంటున్నాయి. 40 శాతం సంపద ఒక శాతం మంది కుబేరుల చేతిలో, 50



శాతం జనాభా వద్ద కలిపి మూడు శాతం సంపదనే అని ప్రపంచ ఆర్థిక నివేదిక సదస్సుల్లో భారత్‌పై ఆక్స్‌ఫామ్ నివేదిక తెలిపింది. ఇలాంటి నిర్దిష్టమైన, ఖచ్చితమైన, విశ్వసనీయ నివేదికల నుండి పాలకులు గుణపాఠం నేర్చుకోవాలి. వారి విధానాలను మార్చుకోవాల్సి ఉంది. అలా కాకుండా ప్రభుత్వాలు ప్రచార పటాటోపంతో అర్ధసత్యాలు, అసత్యాలతో, వెలిగిపోతుందని, ప్రపంచంలో ఆర్థికంగా అభివృద్ధిలో దూసుకుపోతుందనే గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారు. కుబేరులకు పన్నులు వేయడం వదిలేసి పేద జనాలను రక్తం పీల్చే జలగల్లా ఎడాపెడా పన్నుల భారంమోపుతూ అమానవీయంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు మరోవైపు ఆర్‌బిఐ ప్రపంచ బ్యాంకుల్లో దొరికిన చోటల్లా అప్పులు తీసుకురావడానికి ఎగబడుతున్నారు. ఇలా అప్పులు చేయడంలో కేంద్రం, రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. కేంద్రప్రభుత్వం అప్పు రూ. 155.8 లక్షల కోట్లకు చేరిందని, దీనికి వడ్డీ రూపేణా రూ. 9.4 లక్షల కోట్లు అవుతుందని పాలకులు చెప్తున్నారు. 2022-23 సవరించిన బడ్జెట్ అంచనాల్లో కేంద్రప్రభుత్వం అప్పు రూ.155.8 లక్షల కోట్లు కాగా అందులో రూ.148.8 లక్షల కోట్లు దేశీయ అప్పు. రూ.7 లక్షల కోట్లు విదేశీ అప్పుని తెలిపినారు. ఇలా అప్పుల కుప్పలు ఏ యేడాదికి ఆ యేడాది భారీగా పెరుగుతుంది. దేశ స్థూల ఉత్పత్తి జిడిపిలో అప్పుల వాటా 2017-18లో 48.5శాతం, 2018-19లో 49 శాతం, 2019-20లో 52.4 శాతం, 2020-21లో 58.7 శాతం, 2022-23లో(సవరించిన బడ్జెట్లో)57.3 శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే జిడిపిలో అప్పుల వాటా కూడా యేడాది యేడాదికి పెరిగిపోతుంది. అలాగే డాలర్‌తో పోలిస్తే దేశీయ కరెన్సీ రూపాయి విలువ రూ.82కు పడిపోయింది. అలాగే గత ఐదేళ్లలో మనదేశంలో కుబేరులకు రూ.8.72 లక్షల కోట్లు మాఫీ చేశారు. ఇది పాలకుల వివక్షకాదా! దీన్ని ప్రజాసేవా అంటారా, ఓట్లు వేసిన ప్రజలకు శఠగోపం? కుబేరులకు కనక వర్షమా! ఇది భావ్యమా? దీని నుండి ప్రజలు చైతన్యవంతులు కావాల్సి ఉంది. వాస్తవాలు తెలుసుకోవాల్సి ఉంది. మనదేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో అప్పులకుప్పలు పేరుకుపోతున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదని మరోవైపు నీతులు బోధిస్తున్నారు. ఇంకోవైపు ప్రభుత్వ ఆస్తులు, సంస్థలను వ్యాపార ధోరణితో కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. దేశ ప్రజలకు రుణభారం పెరిగిపోతుంది. ప్రభుత్వ సంస్థలు, ఆస్తులు తరిగిపోతున్నాయి. ఇలా ప్రజాప్రభుత్వాలు ప్రజలకు సేవలందించాల్సిన బాధ్యతలను విస్మరించి ఆర్థిక అసమానతలు రుణభారం పెంచడం భావ్యమా! ఎన్నికలవేళ ప్రజల సమస్యలను ఏకరువు పెట్టి, ఓటు బ్యాంకు పథకాల వల విసిరి, మరోవైపు భావోద్వేగాలను రెచ్చగొడుతూ ప్రజలను ఓట్ల కోసం మతాలుగా, కులాలుగా, ప్రాంతాలు విభజన రేఖలు గీసి, పూటకో మాటతో విద్వేష పూరిత సందేశాలను ఆత్మగౌరవం పేరుతో రెచ్చగొడుతూ అధికారంలోకి వస్తున్నారు. ఆ తరువాత వారి సొంత ఎజెండాలను అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నా రు. ప్రజలు ప్రస్తుత సమకాలీన పరిస్థితులు, పరిణామాల నుండి చైతన్యవంతులు కావాల్సి ఉంది. నాటి నిస్వార్థ జాతీయోద్యమంలోని ప్రజా నాయకుల త్యాగాలను విస్మరిస్తున్న తీరును, రాజ్యాంగబద్ధ పాలన సాగించని విధానాల నుండి పాఠం నేర్చుకోవాల్సి ఉంది. నాటి నాయకులు సర్వం త్యాగం చేసి దేశానికి స్వాతంత్య్రం తెస్తే ఆ తర్వాత డాక్టర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికీ సమానమైన ఓటు హక్కును కల్పించారు. ఆనాడే వారు స్వేచ్ఛ సమానతలు సాధించాల్సిన బాధ్యత నేటి పాలకులపైనే ఉందని నొక్కి చెప్పినారు. కానీ అవి యేవి సంపూర్ణంగా అమలు జరగడం లేదు. ప్రజలు నేటి పాలకుల వైఫల్యాలు, స్వార్థ విధానాల మూలంగా దాపురించిన అనుభవాల నుండి చైతన్యం పొందాలి. లేదంటే మళ్లీ రాజకీయ పార్టీ వలలో పడి మోసపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించాలి. ●

# 'మహా' గోసకు పరిష్కారం లభించేదెలా?


సంపత్ గడ్డం

నిజాం ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానంగా కొనసాగిన తెలంగాణ, మహారాష్ట్రలోని ఆరు జిల్లాలు, ఇటు కర్ణా టక ఉన్నాయి. అయితే నిజాం అనంతరం ఏర్పడిన ఆయా రాష్ట్రాలవల్ల హైదరాబాద్ సంస్థానంలోని మహారాష్ట్ర ప్రాంతాలు ఆ పరిధి లోకి కర్ణాటక ప్రాంతాలు చేరాయి. కాగా తెలంగాణను బలవంతం గా ఆంధ్రలో విలీనంచేయడంతో దాదాపు ఏడుదశాబ్దాలు ఈ గడ్డ పడ్డ గోస అందరికి తెలిసిందే. అయినప్పటికీ తెలంగాణ విముక్తి కోసం ఏ నాయకుడు బలంగా కొట్లాడిన దాఖలాలు లేవు. మరో వైపు తెలంగాణకు రావలసిన వాటాపై నిలదీసిన నాయకుడు లేక పోవడంతో తెలంగాణ తరతరాలుగా అన్యాయానికి గురవుతూనే వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే సబ్బండ వర్గాల బతుకులు బాగుపడతాయని ఉద్యమ రథసారధి కెసిఆర్ బలమైనసంకల్పంతో రాష్ట్రాన్ని సాధించుకొని నేడు కేవలం9ఏళ్ల కాలంలోనే దేశానికే మార్గదర్శకంగా నిలిచేలా ప్రస్తుతం తెలంగాణ గడ్డ నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఆరంభం రాజకీయ ఉద్యమంతో నాంది పలికింది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించి సత్తానుచాటింది. ఆ ఎన్ని కలతో తెలంగాణ ఉద్యమం ఓ శక్తిగా రూపుదిద్దుకున్నదని చెప్ప వచ్చు. ప్రస్తుతం ఉద్యమ రథసారధి కెసిఆర్ దేశంలో గుణాత్మక మార్పు కోసం కిసాన్ సర్కారును నిర్మించడానికి బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారు. కాగా బిఆర్ఎస్ ఏర్పాటుతో మహారాష్ట్ర వాసుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఆదిలాబాద్‌కు ఆనుకొని ఉన్న మహా రాష్ట్రకు చెందిన అనేక పల్లెలు తమ గ్రామాలను తెలంగాణలో కలపాలని ఆనాడే తీర్మానాలు చేశాయంటే అప్పటి నుంచే అక్కడి ప్రజలకు కెసిఆర్ నాయకత్వం పట్ల సుదీర్ఘమైన విశ్వాసం ఉన్న దన్న సంగతి గమనించవచ్చు. ఇటీవల బిఆర్ఎస్ ఆవిర్భావ సభ అనంతరం రెండో సభమహారాష్ట్రలోని నాందేడ్‌లో నిర్వహించారు. దీంతో అక్కడి ప్రాంత వాసుల నుంచి విశేష ఆదరణ వచ్చింది. తమ గోసలు తీర్చే నాయకుడు కెసిఆర్ అనే నమ్మకాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలోనే రైతులు ఆత్మహత్యలు అధికంగా ఉండే రాష్ట్రం మహారాష్ట్రనే ఉండడం బాధాకరం. మహారాష్ట్ర మీదుగా తెలంగాణకు వచ్చే గోదావరి, మంజీర నదుల వంటివి ఉన్న ఆ వనరులను రైతాంగానికి అందించడంలో పాలకుల నిర్లక్ష్యం తీవ్రంగా కనిపిస్తుంది. దీంతో దశాబ్దాలుగా మహా రాష్ట్రలోని ప్రజల బతుకులు మారడం లేదు. మరోవైపు ఇటు తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ముంబాయికి వలసలు ఉండేవి. అయితే ఆయా ప్రాంతాల్లో తెలుగు వారు వివిధ ప్రాంతా ల్లో వ్యాపారాలతో నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఇది కూడా బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా కలిసి వచ్చే అవకాశం ఉంది. సిఎం దూరదృష్టితో మహారాష్ట్రలోని గోసను విముక్తి చేయడానికి పక్కా ప్రణాళికలతో కృషిచేయడంతో మహారాష్ట్ర వాసులకు కెసిఆర్ మహా ఆశాకిరణంలా మారారు. దేశవ్యాప్తంగా రైతు సంక్షేమమే ఏకైక ఎజెండాగా ముందుకు వస్తున్న కెసిఆర్ మొదటగా కిసాన్ సెల్ బాధ్యులను ఆయా రాష్ట్రాకు నియమిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షునిగా మాణిక్ కదమ్‌ను నియమించారు. దీంతో అక్కడ రైతులు, ఇతర వివిధ ప్రముఖులు బిఆర్ఎస్‌లో చేరి కిసాన్ సర్కారుతో బతుకులను బాగుపరుచుకోవడానికి ముందుకు వస్తున్నారు. పాత హైదరాబాద్ సంస్థానంలోని ఔరంగాబాద్, బీడ్, నాందేడ్, పర్బనీతో వివిధ ప్రాంతాల్లోని ప్రజలు సైతం కలిసిరావడం శుభపరిణామం. మరోవైపు మహారాష్ట్ర నలువైపులా ఇటు కర్ణాటక ప్రాంతాల నుంచి చేరికలు జరుగుతూ బిఆర్ఎస్ పార్టీ వేగంగా విస్తరిస్తోంది. అందుకు ప్రధాన కారణం కెసిఆర్ నాయకత్వమనే చెప్పవచ్చు. ఇటీవల మహారాష్ట్ర ఆప్ పార్టీ ఉపాధ్యక్షు నితోపాటు మరెంతో మంది బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. అంటే మహారాష్ట్ర వాసులకు బిఆర్ఎస్ ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా కన్పి స్తున్నది. సహజవనరులు ఉన్నా మహారాష్ట్రలోని ప్రజల రైతుల బతుకులు బాగుపడలేకపోయాయి. దీంతో మహారాష్ట్రవాసులకు బిఆర్ఎస్ మహా ఆశకిరణంలా నిలుస్తుంది. బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సైతం మహారాష్ట్రపై ప్రత్యేక దృష్టిసారించారు. అందుకు బిఆర్ఎస్ ఏర్పడిన తరువాత మొదటిసారిగా అక్కడ స్థానిక సంస్థల ఎన్ని కల్లో పోటీ చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని చూస్తుంటే తెలంగాణ రాష్ట్రం సాధన క్రమంలో ఇక్కడ స్థానిక సంస్థల్లో పోటీచేసి గెలుపొంది ప్రభావం చూపినట్లు మహారాష్ట్ర లోను స్థానికసంస్థల ఎన్నికలలో సత్తాచాటి దేశానికి ఓ సందేశాన్ని ఇవ్వడానికి సిద్ధమైందని భావించ వచ్చు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్‌తో కెసిఆర్ కదిలితే దేశంలోని బిజెపి సంపన్నుల తో దోస్తీ చేస్తుంది. ఏదిఏమైనా తెలంగాణ ఉద్యమ రథసారధి మరోసారి దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాలకు మెజారిటీ ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వడివడిగా విస్తరి స్తున్న భారత రాష్ట్రసమితికి మహారాష్ట్ర మణిహారంగా నిలువ నున్నది. బిఆర్ఎస్ ఆవిర్భావం తరువాత నాందేడ్‌లో తొలి సభనిర్వహించగా ఇప్పుడు నిర్వహిస్తున్న కందార్‌సభ మహాప్రభావం చూపిదేశ నలుమూలల బిఆర్ఎస్ వేగంగా విస్తరించనుందని చెప్పవచ్చు. ●

# నోట్ల రద్దు ఎవరికి లాభం?

మోటె చిరంజీవి

నోట్ల రద్దు పూర్తిగా మతిలేని చర్య. అనేక మంది పౌరులు నోట్లరద్దు కారణంగా కష్టాలుపడుతున్నారు. గంటల కొద్దీ ఎటిఎంల ముందు నిలబడి కొత్త కరెన్సీ కోసం అవస్థలు, మితంగా డబ్బులు ఇవ్వడం, ట్రాన్సక్షన్ తగ్గించడం జరిగింది. నోట్లరద్దు వల్ల బ్లాక్ మనీ, ఫేక్ కరెన్సీ మనుగడలో లేకుండాపోతుందని ప్రభుత్వం చెప్పింది. కానీ ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. సాధారణంగా ఆర్బీఐ బోర్డు రికమెండ్ చేస్తే నోట్లరద్దు జరుగుతుంది. కానీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో నోట్లను రద్దు చేసింది. డీమానిటైజేషన్ విషయంలో ఇంత మెరుపు వేగంతో ఎందుకు వ్యవహరించారు? నోట్లరద్దు వల్ల కలిగే లాభనష్టాలపై అసలు చర్చించారా అన్న విషయాన్ని ఇప్పటివరకు తెలుపలేదు. నవంబర్ 7న రాసినలేఖ, ఆర్బీఐ బోర్డు అజెండాను ఇంతవరకు పార్లమెంటు ముందు పెట్టలేదు. ఏ పబ్లిక్ డొమైన్‌లో కూడా అదుబాటులో లేవు. దీన్ని బట్టే కేంద్రప్రభుత్వం ఈ విషయంలో ఎలా వ్యవహరించిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలోని నల్లడబ్బు దొంగలను పట్టుకునేందుకు అవసరమైనదిగా కేంద్రప్రభుత్వం దీన్ని భావించింది. అది అట్టర్ ఫ్లాప్‌యింది. పెద్దనోట్ల రద్దువల్ల నల్లడబ్బును నియంత్రించకపోగా సామాన్య ప్రజలు అనేక కష్టాలకు గరవుతున్నారు. అంతే కాకుండా బడా కంపెనీలకు బాసట అయింది పెద్దనోట్ల రద్దు. పెద్దనోట్ల రద్దు విషయం జరిగి ఆరేళ్లు దాటిపోయినా, అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయింది కేంద్రప్రభుత్వం. అప్పుడురద్దయిన పెద్దనోట్లు 1000, 500 రూపాయల తాలూకు మొత్తం విలువ 15.41 లక్షల కోట్ల రూపాయలుగా రిజర్వ్‌బ్యాంకు గణాంకాలు చెప్పింది. నోట్ల రద్దు జరిగిన సమయంలో చెలామణిలో ఉన్న కాగితపు కరెన్సీ మొత్తం విలువ 17.74 లక్షల కోట్ల రూపాయలు కాగా 2022 డిసెంబరు 23 నాటికి రిజర్వ్‌బ్యాంకు గణాంకాల ప్రకారం ఈ మొత్తం 32.42 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. ఆశించినంత డిజిటల్ లావాదేవీలు పెరగకపోవడం, ఆన్‌లైన్ లావాదేవీలలో సుంకంపెంచడం, ఆన్‌లైన్ లావాదేవీలను నెలలో కొంత మేరకు మాత్రమే వాడుకోవాలని నియమ, నిబంధనలు పెట్టడం జరిగింది. అయినప్పటికినీ ప్రైవేట్ యాప్‌ల ద్వారా లావాదేవీలు బాగానే జరిగాయి. జరుగుతున్నాయి కూడా. రద్దయిన 1000, 500 రూపాయల నోట్లస్థానంలో వెలువడిన 2000 రూపాయల నోట్లు నేడు సాధారణ చెలామణిలో కనబడడం లేదు. ఈ నోటు బడా బాబులు, బడా కంపెనీలు, రాజకీయనేతలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ దిగ్గజాలకు చేతుల్లోమాత్రమే కనిపిస్తున్నాయి. నోట్ల రద్దు లక్ష్యాలు ఏమైనప్పటికీ దాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానం చట్ట విరుద్ధంగా ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పెద్దనోట్ల ద్వారా రూపా



యి విలువ కూడా తగ్గిపోయింది. ఒక డాలర్‌కు 82 రూపాయల పైగా పెరిగింది. దీనికి కారణం కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అనే మాట వాస్తవం. పెద్ద నోట్ల రద్దు అంటూ ఆరున్నరేళ్ల కిందట ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న ఏకపక్ష నిర్ణయంతో దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.ఐదు లక్షలకోట్ల వరకూ నష్టంవాటిల్లింది. దేశ జిడిపి వృద్ధికి కీలకంగా పరిగణించే వ్యవసాయం, రియల్ ఎస్టేట్, నిర్మాణరంగం, హెల్త్‌కేర్, టూరిజం, హాస్పిటాలిటీ, మ్యాను ఫాక్చరింగ్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు, యేవియేషన్, ఆటోమొబైల్ తదితర పదికిపైగా రంగాలు కుదేలయ్యాయి. ఈ ప్రభావంతో దాదాపు 62లక్షలమంది కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఏవియేషన్, టెలికం ఇలా మరికొన్ని రంగాలపై కూడా పెద్దనోట్ల రద్దు నిర్ణయం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. నగదు చెలామణిలో లేకపోవడం ఒకవైపు, డిజిటల్ చెల్లింపులపై అప్పట్లో అంతగా అవగాహన లేకపోవడంతో ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేక పలువురు కంపెనీలను మూసివేశారు. దీంతో లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు. ఆటోమొబైల్ సేల్స్ 70శాతం వరకు పడిపోయాయి. మొత్తం రూ.1.36 లక్షల కోట్ల వరకు ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిలినట్లు ఆర్థికరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. పెద్దనోట్ల రద్దు ప్రకటనతో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక దుకాణదారులు పాత రూ.500 రూ.1000 నోట్లను తీసుకోవడానికి నిరాకరించారు. డిజిటల్ పేమెంట్ల వాడకం అప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో రైతన్నలు యాసంగి కాలాన్ని కోల్పోవల్సి వచ్చింది. నేషనల్ సీడ్ కార్పొరేషన్ దగ్గర 1.38 లక్షల క్వింటాళ్ల గోధుమ విత్తనాలు అలాగే ఉండిపోయాయంటే పరిస్థితి ఏ స్థాయిలో అదుపుతప్పిందో అర్థంచేసుకోవచ్చు. మరోవైపు అప్పటికే పంట వేసిన రైతన్నలు కూలీలకు నగదు ఇవ్వలేక కోతలను నిలిపేశారు. దీంతో వేలాది మంది రైతు కూలీలు ఉపాధి కోల్పోయారు. ఇక అప్పటికే చేతికొచ్చిన పంటను విపణిలో విక్రయించడానికి చిన్న, సన్నకారు రైతులు అరిగోసలు పడ్డారు. ఇలా మొత్తంగా పెద్దనోట్ల రద్దు నిర్ణయం వల్ల రెండేళ్లపాటు సాగురంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భారత స్థూల విలువ జోడింపు (జిడిపి)లో సగ భాగంగా పరిగణించబడే వ్యవసాయం, తయారీ, నిర్మాణం వంటి రంగాలు నోట్ల రద్దుతో కుదేలయ్యాయి. దేశంలో ఉద్యోగాలు సృష్టించడంలో ఈ మూడు రంగాలదే కీలకపాత్ర. జీవిఏనుమొత్తం ఉత్పత్తుల విలువ, అందించిన సేవల ఆధారంగా లెక్కిస్తారు. జివిఏ గణాంకాలను విశ్లేషిస్తే ఈ మూడు రంగాలు కొన్నేళ్లుగా ఎనిమిది శాతం వృద్ధిరేటుతో ముందుకు వెళుతున్నాయి. ఈ గణాంకాలు నోట్ల రద్దుకు ముందు నమోదయ్యాయి. కానీ నోట్ల రద్దు తర్వాత గణాంకాలను విశ్లేషిస్తే తర్వాతి రెండు త్రైమాసికాల్లో ఈ రేటు 8 శాతం నుంచి 4.6 శాతానికి పడిపోయింది. పెద్దనోట్ల రద్దు ద్వారా కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, చిరు వ్యాపారులు, దినసరి కూలీలు, రైతులు, వివిధ రంగాలలో పనిచేసేటువంటి కార్మికులు. సబ్బండ జాతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నోట్ల రద్దు ద్వారా సామాన్య జనంపైన కూడా ప్రభావం పడి, వివిధరకాల పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి కట్టడం జరుగుతుంది. ●

# నితీష్‌కుమార్‌కు తలుపులు మూసేసిన బిజెపి

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**నవాడా(బీహార్), ఏప్రిల్ 2:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు బిజెపి తలుపులు మూసేసిందని అలాగే ఆయన దేశ ప్రధాని కావాలన్న కలలు భ్రమగానే మిగిలిపోతాయని, ఎందుకంటే అక్కడ పోస్టు ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టంచేసారు. బీహార్‌లోని నివాడాలో జరిగిన ఒక బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగసభనుంచే నేను స్పష్టంచేయాలని భావించానని, లలన్‌బాబు అంటే జెడియు జాతీయ అధ్యక్షుడు రాజీవ్‌రంజన్‌సింగ్ అలియాస్ లలన్‌సింగ్‌నుద్దేశించి అమిత్‌షా మాట్లాడుతూ బిజెపి మరెప్పటికీ కూడా నితీష్‌కుమార్‌కు తలుపులు మూసేసిందని గుర్తుంచుకోవాలని ఆయన ప్రకటించారు. ఇదేసభలో మాజీ నవాడా బిజెపి ఎంపి కేంద్ర మంత్రి గిరారాజ్‌సింగ్ కూడా ఉన్నారు. గత ఏడాదిసెప్టెంబరులో పూర్ణియాలో జరిగిన బహిరంగసభలో కూడా అమిత్‌షా ఇదేవిధంగా ప్రకటించారు. నితీష్‌కుమార్‌కు బిజెపి తలుపులు మూసేసిందని అప్పట్లో ప్రకటించారు. నితీష్‌కుమార్ పార్టీ జెడియు బిజెపితో గత ఏడాది ఆగస్టులో బంధం తెంచేసుకుని మహాఘటబంధన్‌ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ కూటమిలోజెడియుతోపాటు మరో ఆరు పార్టీలున్నాయి. వీటిలో రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ పార్టీలు కూడా భాగస్వాములే. మళ్లీ ఆదివారం నవాడా సభలో అమిత్‌షా నితీష్‌కుమార్‌నుద్దేశించి ఘాటు వ్యాఖ్యలుచేసారు. ఒకరు దేశానికి ప్రధాని కావాలని కలలు కంటున్నారని, మరొకరు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని తపనపడుతున్నారని, అయితే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీహార్‌ప్రజలు మాత్రం తప్పులుచేయరని, మొత్తం 40 లోక్‌సభ స్థానాల్లో ప్రధానిమోడీకోసం ఓటువేయాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఎప్పటికీ కూడా ఆయన లాలూప్రసాద్ తొడలమీదనే కూర్చొనే దురదృష్టవంతుడని, ఆయన హయాం మొత్తం జంగిల్‌రాజ్‌గా నడిచిందని ఆయనకు తెలిసినా నితీష్ ఆయనతోనే పోతున్నారన్నారు. గతంలో నితీష్‌కుమార్‌ను తప్పుడు మామ, పాములాంటివాడని, మోసగాడు అని వ్యాఖ్యలుచేసిన తేజస్వి యాదవ్‌తోనే ఇపుడు నితీష్ అన్నీ మరిచిపోయి చేతులు కలిపారని ఎద్దేవాచేసారు. ఎన్నికల్లో ప్రజలు అన్ని గుర్తిస్తారని, ఈ మహాఘటబంధన్‌ను కూకటివేళ్లతో పెకలిస్తామని ఆయన అన్నారు. ఇదేరోజు ససారాంలో కూడా బహిరంగసభలో ప్రసంగించాల్సి ఉండగా ఉద్రిక్తవాతావరణం నెలకొనడంతో పర్యటన రద్దు చేసుకున్నారు. ససారామ్‌ను మరోసారి సందర్శిస్తానని, సామ్రాట్ అశోక్‌పై గౌరవభావంతో పర్యటిస్తానన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాడులుచేసే ఆందోళన కారులకు గుణపాఠం చెపుతామని అన్నారు.

# ఎలాంటి పరిస్థితికైనా సాయుధ దళాలు సన్నద్ధం కావాలి

## కమాండర్ల ముగింపు సమావేశంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** భారత్‌కు ఎదురవుతున్న సవాళ్లనుప్రతిఘటించేందుకు సన్నద్ధం కావాలని మిలిటరీ కమాండర్లకు ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. జాతినిర్మాణంలోను, భద్రత కల్పించడంలోను, ప్రకృతి వైపరీత్యాల్లో అందిస్తున్న మానవతా సాయంపై మిలిటరీ కమాండర్లను మోడీ అభినందించారు. అలాగే మిత్రదేశాల్లో కూడా కమాండర్ల దళసేవలు ప్రశంసనీయంగా ఉన్నాయన్నారు. ఎదురయ్యే సవాళ్లను ప్రతిఘటించేందుకువీలుగా సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, టెక్నాలజీని కూడా అందిస్తున్నట్లు ఆయన అన్నారు. మిలిటరీ కమాండర్ల సదస్సు ముగింపు రోజున ఆయన త్రివిధదళ కమాండర్ల సమావేశంలో పాల్గొనిప్రసంగించారు. కమాండర్ల సదస్సులోనే ప్రధానమంత్రి సాయుధదళాల సన్నద్ధతను సమీక్షించారని, భద్రతపరిస్థితిని కూడా పరిశీలించారన్నారు. సిడిఎస్ జనరల్ అనిల్‌చౌహాన్ ప్రధానిమోడీకి మొత్తం సాయుధదళాల భద్రతా సన్నద్ధతపై పూర్తి నివేదిక ఇచ్చారు. డిజిటైజేషన్, సైబర్ సెక్యూరిటీ, సోషల్‌మీడియా సవాళ్లు, రక్షణరంగంలో స్వయంసమృద్ధి, అగ్నివీర్‌లను మిలిటరీ దళాల్లోకి చేర్చుకోవడం వంటివాటిపై చర్చలుజరిగాయి. త్రివిధ దళాలనుంచి సైనికులస్థాయినుంచి కూడా ఈ సదస్సులో ముఖాముఖి జరిగింది. అండమాన్ నికోబార్ కమాండ్ సైతం ఈసారి సదస్సులో పాల్గొన్నట్లు రక్షణమంత్రిత్వశాఖ మోడీ ప్రసంగం అనంతరం ప్రకటన విడుదలచేసింది. శరవేగంగా అభివృద్ధిచెందుతున్న భారత్‌కు భద్రతపరంగా తరచూ ముప్పు ఎదుర్కొంటున్నామని, సరిహద్దుల్లోనే కాకుండా త్రివిధ దళాలపరంగా ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని ప్రధానిమోడీ సందర్భంగా కమాండర్ల సమావేశంలో పిలుపునిచ్చారు.



# అమెరికా టోర్నడోల వల్ల 26 మంది మృతి

**వియాన్నె,(యుఎస్),ఏప్రిల్ 2:** అమెరికా దక్షిణప్రాంతంలోను, మిడ్‌వెస్ట్‌ప్రాంతాల్లో ఏర్పడిన టోర్నడోలు సుమారు 26 మందిని పొట్టనపెట్టుకున్నాయి. చిన్న పట్టణాల నుంచి పెద్దనగరాలను సైతం ఈ టోర్నడోలు ముంచెత్తాయి. అర్కాన్సాస్ రాజధాని ఇల్లినాయిస్‌లో అత్యంత రద్దీగా జరుగుతున్న ఒక కార్యక్రమంపై ఇంటిపైకప్పుపడి అనేకమందిని గాయాలపాలుచేసింది. ఎనిమిది రాష్ట్రాల్లో టోర్నడోలు ఇళ్లు, వ్యాపారాలను ధ్వంసం చేసాయి. చెట్లను కూల్చివేసాయి. ఇరుగుపొరుగుప్రాంతాలపై చెట్లు కూలిపడ్డాయి. టెన్నెసీ కౌంటీలోనే తొమ్మిదిమంది చనిపోయారు. మరో నలుగురు వియాన్నె, అర్కన్సాస్, సల్లివాన్, ఇండియానా, ఇల్లినాయిస్ వంటి పట్టణాల్లో చనిపోయారు. అలబామా, మిస్సిసిపీ, లిటిల్‌రాక్ వంటిప్రాంతాల్లో కూడా భారీ నష్టం సంభవించింది. సుమారు 2600కుపైగా భవనాలు దెబ్బతిన్నాయి. వియాన్నె పట్టణంలో సుమారు 8వేలమంది ప్రజలు నివసిస్తున్నారు. మెంఫిస్, టెన్నెసీకి పశ్చిమప్రాంతంలో ఈ పట్టణంఉంటుంది. ఒక హైస్కూలు పైకప్పు కూలిపడి తీవ్రనష్టం కలిగించింది. భారీవృక్షాలు నేలకొరిగాయి. బీటలువారిన గోడలు, కిటికీలు, పైకప్పులు అన్నీ దర్శనమిస్తున్నాయి మొత్తంగాచూస్తే టోర్నడోలు గతంలో ఎన్నడూలేనంత నష్టాని అమెరికాలోని దక్షిణప్రాంత ప్రజలకు కలుగచేసాయని స్పష్టం అవుతోంది.



# రాహుల్‌పై హరిద్వార్ కోర్టులో మరో పరువు నష్టంకేసు

**డెహ్రాడూన్, ఏప్రిల్ 2:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు మాజీ ఎంపి రాహుల్ గాంధీపై మరో పరువునష్టం కేసు దాఖలు అయింది. మొదటికేసు మోడీ ఇంటిపేరును అవమానించారని సూరత్‌లో పరువునష్టంకేసు దాఖలుకాగా ఈసారి ఆర్‌ఎస్‌ఎస్‌నుద్దేశించి కౌరవులని సంభోదించడంపై పరువునష్టంకేసు దాఖలు చేసారు. భారత్ జోడోయాత్రలో రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్‌నుద్దేశించి కౌరవ సమూహం అని సం భోదించడంపై న్యాయవాది అరుణ్ భదౌరియా పిటిషన్ వేయడంతో కేసు రిజిష్టరుచేసారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ కోర్టులో ఈమేరకు కేసు విచారణకు స్వీకరించారు. హర్యానాలో రాహుల్ తన జోడోయాత్రలో మాట్లా డుతూ ఆర్‌ఎస్‌ఎస్ 21వ శతాబ్దపు కౌరవ సమూహం అని వ్యాఖ్యానించినట్లు బదౌరియా ఆరోపించారు. ముఖ్యకూడలి సమావేశంల భారత్ జోడోయాత్ర సందర్భంగా హర్యానాలోని అంబాలాలో ఈ ఏడాది జనవరి 9వ తేదీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్‌సభ్యులు 21వ శతాబ్దపు కౌరవులని సంభోదించారని ఆయన ఆరోపించారు. కౌరవులు ఎవరని, 21వ శతాబ్దపు కౌరవులగురించి నేను చెప్పాలని భావిస్తున్నట్లు చెప్పిన రాహుల్ వారంతా ఖాకీ నిక్కర్లు తొడిగి, లాఠీ చేతబట్టినవారని, భారత్‌లోని ఇద్దరుముగ్గురు బిలియనీర్లు ఇపుడు ఈ కౌరవులతో కలిసి పయనిస్తున్నారని వ్యాఖ్యలుచేసినట్లు బదౌరియా ఆరోపించారు. విచారణకు స్వీకరించిన కోర్టు ఈనెల 12వతేదీకి వాయిదావేసింది. జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ శివసింగ్ ఈకేసును మిస్లేనియస్ కేసుగా పరిగణించి విచారణ చేస్తామని తెలిపారు. హరిద్వార్‌లోని కంఖల్ ప్రాంతానికి చెందిన రుద్రవిహార్ గ్రామస్తుడు అయిన కమల్ భదౌరియా ఆరెస్సెస్ సంఘ్ సభ్యునిగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలవల్ల మొత్తం ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు ఎంతో మానసిక ఆందోళనకు గురయ్యారని ఆయన వ్యాఖ్యలు తనను కూడా ఎంతో బాధించాయని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3823, మృతి నాలుగు

## దేశంలో మొత్తం బాధితులు 4,47,22,605

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3823 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితులసంఖ్య 4,47,22,605కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,73,335 మంది కోలుకోగా 18,389 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,881కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,44,780కి చేరగా, 79,93,015మంది వరకు కోలుకున్నారు. 1,48,441మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,37,567కి చేరింది. అందులో 67,60,990 మంది కోలుకున్నారు. 71,624మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,77,636కి చేరింది. అందులో 40,36,053 మంది కోలుకున్నారు. 40,324మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,946కి చేరింది. అందులో 35,58,060 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# అసోం వస్తే జైలుకు పంపిస్తామన్న వ్యాఖ్యలు సిఎం హోదాకు తగవు

## గువాహతిలో భారీ ఆప్ ర్యాలీలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్



**గువాహతి, ఏప్రిల్ 2:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తనకు చేసిన హెచ్చరికలకు ధీటుగా కేజ్రీవాల్ ఆదివారం అస్సాం రాజధాని గువాహతిలో భారీ ర్యాలీ నిర్వ హించారు. బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని, మురికి రాజకీయాలు చేస్తున్నారని, గడచిన ఏడేళ్లుగా రాష్ట్రానికి మంచిచేసిందేమీ లేదన్నారు. అస్సాం ముఖ్యమంత్రి భార్య నడుపుతున్న కంపెనీకి ఢిల్లీలో పిపిఇ కిట్ల సరఫరాకకు కాంట్రాక్టు ఇవ్వాలని సిఎం ఒత్తిడితెచ్చారని గతంలో డిప్యూటిసిఎం మనిష్ సిసోడియా చేసిన వ్యాఖ్యలపై అస్సాం సిఎం అస్సాం కనుక వస్తే ఈ ఆరోపణలపై తాను వెంటనే జైలులో పెడతానని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై గువాహతి పర్యటనకు వచ్చిన కేజ్రీవాల్ అస్సాం ప్రజలు ఎంతో సహృదయులని హిమంతబిశ్వశర్మలాంటివారు కాదని, ఇకనుంచి అయినా శర్మ అస్సాం ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. తాను అస్సాం ముఖ్యమంత్రిని ఢిల్లీకి ఆహ్వానిస్తానని, ఢిల్లీ మొత్తం పర్యటింపచేస్తానని, తన ఇంటికి ఆహ్వానించి తేనీటి విందు ఇస్తానని కానీ శర్మ తరహాలో హెచ్చరి కలుచేయడం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తులకు తగదని కేజ్రీవాల్ వెల్లడించారు. ఇప్పటికీ తాను మోడీ విద్యార్హతలపైనే ప్రశ్నిస్తున్నానని, విద్యావంతులు స్ఫూర్తిదాయకమైన యువతను తక్కువ విద్యార్హతలున్న వారు పాలించడాన్ని ఈ తరం అంగీకరించరని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ మోడల్‌లో ఈశాన్యరాష్ట్రంలో అభివృద్ధిని తెస్తామన్నారు. ఏడేళ్లపాలనలో సుపరిపాలన పేరిట ఈశాన్యప్రాంత ప్రజలను పార్టీలు మోసం చేసాయని, నిలువుదోపిడీ చేసాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి 52 ఏళ్లు పగ్గాలిచ్చారని, పదేళ్లపాటు అసోం గణపరిషద్, బిజెపికి ఏడేళ్లపాటు అధికారం ఇచ్చారని, వారినుంచి మీరు సాధించిందేమిటని కేజ్రీవాల్ పేర్కొన్నారు. అందుకోసమే ఢిల్లీ ఇపుడు అస్సాంకంటే అభివృద్ధితో నడుస్తోందని, అదే తరహా అభివృద్ధిని అసోంలో కూడా ప్రవేశపెడతామన్నారు. పంజాబ్‌లో కూడా ఇదే తరహా ప్రగతి ప్రాజెక్టులు నడుస్తున్నాయని, అస్సాంలో అవకాశం వస్తే ఇక్కడ సైతం మంచి పనులుచేస్తామని కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌కూడా ఢిల్లీ సిఎం వెంట అస్సాం పర్యటనలో పాల్గొన్నారు. ఇదిలా ఉంటే అస్సోంలో కేజ్రీవాల్ పార్టీ మెగా భారీ ర్యాలీ నిర్వహించడంపై ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ మాట్లాడుతూ ఒక పిరికిపంద అని కేసులనుంచి తప్పించుకుంటూ ఢిల్లీ అసెంబ్లీ మాటున అబద్ధాలు వల్లెవేస్తున్నారని ఎద్దేవాచేసారు. తనపై అవినీతికేసు ఉందని, పెండింగ్‌లో ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రిని చెప్పుకోనీయండి మనీష్ సిసోడియాపై నమోదుచేసి జైలుకు పంపించినట్లే తాను కూడా కేజ్రీవాల్‌పై కేసువేసి చర్యలు తీసుకుంటానని అస్సాం ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.



# లోయలో పడ్డ బస్సు, ఇద్దరు మృతి

**డెహ్రాడూన్, ఏప్రిల్ 2:** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ముస్సోరీ నుంచి డెహ్రాడూన్ వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, డ్రైవర్‌సహా మరో 20మందికి గాయాలయ్యాయి. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇండో టిబెటన్ బార్డర్ పోలీసుల సాయంతో గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించామని ముస్సోరీ పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన బస్సు ఉత్తరాఖండ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందింది. ప్రమాదసమయంలో 25మంది ప్రయాణికులు బస్సులోఉన్నారు. శేర్‌ఘాటీ సమీపంలో అదుపుతప్పి లోయలో పడింది. సుమారు 70 అడుగుల లోయలో పడినట్లు తెలుస్తోంది.

# 68.40 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్‌కేసులు

## 68.32 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు



**జెనీవా, ఏప్రిల్ 2:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు భారీ ఎత్తున పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజాలతో ప్రపంచదేశాలు కల్లోలం అవుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.40కోట్లమందికిపైగా వైరస్‌బారినపడి 68.32 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 39,908 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంటే రికవరీలు భారీగానే ఉన్నాయి. 65.69 కోట్లమంది కోలుకున్నట్లు తేలింది. మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమంది కరోనాబారినపడి 20.30 లక్షలమంది చనిపోయారు. మరో 6427మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.51 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.56 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.22 లక్షలమందిచనిపోయారు. 7149 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,551 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదు కాగా 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,76,237 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,663 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,395 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,702 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,51,707 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్ బులిటెన్లు విడుదలచేసాయి.



# ట్రంప్‌కు వెల్లువెత్తిన విరాళాలు

## 24 గంటల్లో రూ.33 కోట్లు

**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** లైంగిక వేధింపుల కేసు ఎదుర్కొంటున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అభిమానుల నుంచి సానుభూతి వ్యక్తమవుతోంది. పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్ వివాదంలో విచారణకు మాన్‌హట్టన్ గ్రాండ్ జ్యూరీ అనుమతి ఇచ్చినట్లు వార్త వెలువడిన 24గంటల్లోనే ఆయనకు 4 మిలియన్ డాలర్ల(సుమారు రూ.33 కోట్లు) విరాళాలను అభిమానులు పంపించారు. అందులో 25 శాతం మంది తొలిసారి ట్రంప్ పట్ల అభిమానంతో విరాళాలు పంపినవారే కావడం గమనార్హం. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి విరాళాలు వచ్చాయి. ట్రంప్ ప్రచా రానికి వస్తున్న సగటు విరాళం34 డాలర్లే. దీన్నిబట్టి ఎంతమంది సాధారణ ప్రజలు విరాళాలు ఇస్తున్నారో గుర్తించండి. న్యాయవ్యవస్థను ఆయుధంగా వాడుకోవడాన్ని అమెరికన్లు తిరస్కరిస్తున్నారని క్షేత్రస్థాయిలో వస్తున్న విరాళాలను బట్టి తెలుస్తోంది అని ట్రంప్ ప్రచార బృందం పేర్కొంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి ట్రంప్ ఇప్పటికే ఆసక్తి చూపిన విషయం తెలిసిందే.

### డేనియల్స్‌కూ పెరిగిన ఇమేజ్..!

ట్రంప్‌పై ఆరోపణలు చేసిన పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్‌కూ కలిసొస్తోంది. ఆమె ఫోటోలు, సంతకంతో కూడిన మర్చెండైజ్‌ను కొనేందుకు జనం ఎగబడుతున్నారు. డేనియల్స్ బికినీ ధరించిన చిత్రంలోపాటు ఆమె సంతకం ఉన్న టీ షర్టులకు ఆర్డర్లు పెరుగుతున్నాయి. ఒక్కోటీషర్ట్‌ను రూ.1600 నుంచి1700 వరకు విక్రయిస్తున్నారు.

# సుపారీ ఇచ్చిన వారి పేర్లు చెప్పండి

## విచారించే అవకాశముంటుంది ప్రధాని మోడీకి కపిల్ సిబల్ సూచన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 :** తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అందుకోసం సుపారీ కూడా ఇచ్చారని ప్రధాని నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ స్పందించారు. సుపారీ ఇచ్చిన వారి పేర్లు చెప్పాలని, అలాంటి వారిని విచారించేందుకు అవకాశముంటుందని ప్రధాని మోడీకి సిబల్ విజ్ఞప్తి చేశారు. ‘ తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. తన సమాధి కట్టేందుకు కూడా కొందరు సుపారీ ఇచ్చారని మోడీజీ ఆరోపించారు. 1 వ్యక్తులు 2 సంస్థలు 3 దేశాలు..అందులో ఎవరున్నా..వారి పేర్లు చెప్పండి. ఇది దేశ రహస్యం కాకూడదు. వారిని విచారిద్దాం అని కపిల్ సిబల్ అన్నారు. శనివారం భోపాల్‌లోని రాణి కమలాపతి స్టేషన్‌లో వందేభారత్ రైలును ప్రారంభించిన అనంతరం మోడీ మాట్లాడ్తూ సుపారీ వ్యాఖ్యలు చేశారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు దేశం లోపల, దేశం బయట కొందరు పని చేస్తున్నారని ప్రధాని ఆరోపించారు. భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది అని లండన్‌లో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇటీవల వ్యాఖ్యానించడం పట్ల బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఓ క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్‌ను దోషిగా స్థానిక కోర్టు తేల్చడం, ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దు కావడం గమనార్హం. ఈ సంఘటనలను దృష్టిలో పెట్టుకొని భారత్‌లోని పరిణామాల్ని గమనిస్తున్నామని బ్రిటన్, జర్మనీ ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.

# చత్తీస్‌గఢ్‌లో గ్రామస్థులను భయపెట్టిన కింగ్ కోబ్రా

## పట్టుకొని అడవిలో వదిలేసిన ఫారెస్ట్ సిబ్బంది


**రాయ్‌పూర్, ఏప్రిల్ 2:** చత్తీస్‌గఢ్‌లో ఓ కింగ్ కోబ్రా హల్‌చల్ చేసింది. కోర్బా జిల్లా పవన్‌ఖేడ్ గ్రామంలోని ఓ వ్యక్తి ఇంటి పెరట్లో 11 అడుగుల పొడవున్న కింగ్‌కోబ్రాను చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విషయాన్ని వెంటనే అటవీ అధికారులకు తెలియజేశారు. ఘటనాస్థలికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు జనాలను దానికి దూరంగా పంపించారు. అనంతరం జితేంద్రసారథి నేతృత్వంలోని అటవీ బృందం కోబ్రాను చాకచక్యంగా పట్టుకొని సమీపంలోని అడవిలో వదిలేసింది. దాంతో, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కింగ్ కోబ్రాను స్థానిక భాషలో పహార్ చిట్టి అని పిలుస్తారు. సాధారణంగా ఇలాంటి కింగ్‌కోబ్రాలు 20 నుంచి 21 అడుగుల వరకూ పెరుగుతాయి. ఈ జాతి కింగ్ కోబ్రాలు అరుదుగా కనిపిస్తాయి. ఇది ప్రపంచంలోనే అత్యంత పొడవైన, ప్రమాదకరమైన పాములలో ఒకటని జితేంద్రసారథి తెలిపారు.



# ఐఐటి మద్రాస్‌లో పిహెచ్‌డి స్కాలర్ ఆత్మహత్య

## ఈ యేడాదిలో మూడో ఘటన

**చెన్నై, ఏప్రిల్ 2 :** ఐఐటి మద్రాస్‌లో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సచిన్‌కుమార్‌జైన్(32) అనే పిహెచ్‌డి విద్యార్థి చెన్నైలోని వేలాచెరిలో తాను అద్దెకుంటున్న నివాసంలో ఉరేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. మృతుడు పశ్చిమబెంగాల్‌కు చెందిన విద్యార్థి. ఈ యేడాది ఐఐటి మద్రాస్‌లో ఇది మూడో ఆత్మహత్య కాగా, 2018 నుంచి 11 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.




పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మహత్యకు పాల్పడిన సచిన్..మార్చి 31న ‘ ఐయామ్ సారీ..అంత మంచిగా ఏమీ లేదు అని వాట్సాప్ స్టేటస్ పోస్ట్ చేశాడు. దాంతో, మిత్రులు కొందరు అతని నివాసానికి వెళ్లి చూడగా..గదిలో ఉరేసుకొని కనిపించాడు. అం బులెన్స్‌లో ఆస్పత్రికి తరలించగా..అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. సచిన్ మృతిపట్ల ఐఐటి మద్రాస్ ఓ ప్రకటనలో సంతా పం తెలిపింది. సచిన్ ఆత్మహత్యకు పాల్పడటం తమను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని, ఉన్నత ప్రతిభావంతుడైన విద్యార్థిని కోల్పోవడం తీరని లోటని పేర్కొంది. అతని ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రార్థించింది. ఈ యేడాది మార్చి 14న బిటెక్ మూడో సంవత్సరం విద్యార్థి వాయిపు పుష్పక్‌శ్రీసాయి(20) కూడా ఐఐటి మద్రాస్ క్యాంపస్‌లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఇతడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థి. ఫిబ్రవరి 14న మహారాష్ట్రకు చెందిన రీసెర్చ్ స్కాలర్ కూడా అదే క్యాంపస్‌లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# బిజెపిలో చేరిన జెడిఎస్ ఎమ్మెల్యే ఎటి రామస్వామి

**బెంగళూర్, ఏప్రిల్ 2:** జెడిఎస్ ఎమ్మెల్యే ఎటి రామస్వామి(71) బిజెపిలో చేరారు. గత ఎన్నికల్లో జెడిఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన రామస్వామి శుక్రవారమే తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. అర్కల్‌గూడు నుంచి రామస్వామి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతంలో కాంగ్రెస్‌లోనూ ఆయన పని చేశారు. వక్కలిగ వర్గానికి చెందిన రామస్వామి..డబ్బులతో నడుస్తున్న రాజకీయాల్లో తాను ఇముడలేనంటూ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆయన ప్రాతినిధ్యం వహించిన అర్కల్‌గూడు స్థానాన్ని గతంలో తనకు ప్రత్యర్థిగా నిలుచున్న ఎ.మంజుకు జెడిఎస్ కేటాయించడం రామ స్వామికి ఆగ్రహం తెప్పించింది.

దాంతో, ఆయన బిజెపి లో చేరినట్లు భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడు దలైన తర్వాత జెడిఎస్‌ను వీడిన రెండో ఎమ్మెల్యే రామ స్వామి. గుబ్బి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్ఆర్ శ్రీనివాస్ జెడిఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. బిజెపికి చెందిన కుడ్లిగి ఎమ్మెల్యే కూడా శాసన సభ్యత్వానికీ, పార్టీకి రాజీనామా చేశారు. బిజెపి నుంచి ఈసారి ఆయ నకు టికెట్ రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.



# హైకోర్టు న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 27:** హైకోర్టు న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయనపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. హైకోర్టు బార్ ఆసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో వినోద్‌కుమార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యకర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. హైకోర్టులోని మెడికల్ డిస్పెన్సరీని అప్‌గ్రేడ్ చేసి వైద్య సిబ్బందిని నియమించాలని, లైబ్రరీ నిర్వహణ కోసం నిధులు మంజూరు చేయాలని ఆసోసియేషన్ సభ్యులు కోరారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన శిక్షణ పొందే న్యాయవాదులకు స్టాండింగ్ కౌన్సిల్‌గా అవకాశాలు కల్పించాలన్నారు. జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ బార్ ఆసోసియేషన్ సూచించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు చెంగల్వ కళ్యాణ్‌రావు, కార్యదర్శి దేవేందర్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

# అప్పుల ఊబిలో రైతులు

## ● చక్ర వడ్డీల మోత ● పెరుగుతున్న రుణ భారం ● మాఫీ కోసం ఎదురుచూపు



**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. రుణ మాఫీ కాకపోవడంతో అన్నదాతలకు అప్పుల భారం పెరిగిపోతోంది. వడ్డీలపై వడ్డీలు, చక్ర వడ్డీలు వేస్తూ బ్యాంకులు, సహకార సంఘాలు దోచుకుంటున్నాయి. పంట రుణాలకు సంబంధించిన బకాయిల ముక్కుపిండి మరీ వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తున్నాయి. అంతేకాకుండా వాయిదా మీరిన బకాయిలు ఉన్నాయనే పేరుతో వానాకాలం, యాసంగి సీజన్లలో బ్యాంకులు రైతులు కొత్త రుణాలు ఇవ్వడం లేదనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరో పక్క రుణాల వసూళ్ల నిమిత్తం బ్యాంకుల వత్తిళ్ల మధ్య రైతులు నలిగిపోతున్నారు. రుణాల మాఫీ అమలు కాకపోవడంతో పంట రుణాల బకాయిల వసూళ్ల కోసం పలు వాణిజ్య బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు జులుం ప్రదర్శిస్తున్నాయి. తీసుకున్న పంటలను సకాలంలో చెల్లిస్తే వడ్డీలో సగం సబ్సిడీ రూపంలో కేంద్రం భరిస్తోంది. ఈ నేపథ్యంలో పంట రుణాలు మంజూరు చేసే సమయంలో 100 రూపాయలకు నెలకు 60 పైసల చొప్పున వడ్డీ చొప్పున వసూలు చేస్తామని రైతులకు బ్యాంకులు చెబుతున్నాయి. అయితే లక్ష రూపాయల వరకూ రుణా మాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన పరిస్థితుల్లో రైతులు వాటిని సకాలంలో చెల్లించ లేదు. రుణాలను మాఫీ చేస్తామని చెప్పి నాలుగేళ్లు అయినా ఇప్పటి వరకూ పూర్తి స్థాయిలో అమలు కాలేదు. 50 వేల రూపాయల లోపు రైతుల పంట రుణాలు మాఫీ చేయాల్సి ఉండగా, 1,027 కోట్ల రూపాయలను విడుదల చేయకపోవడంతో 37 వేల రూపాయలలోపు ఉన్న పంట రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయి. ఈ నిధుల విడుదలకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు బిల్లులు సమర్పించినా ఆర్థిక శాఖ వాటిని పక్కన పెట్టింది. ఈ విధంగానే రైతు రుణ మాఫీ నిమిత్తం బడ్జెట్‌లో మూడేళ్లలో 17 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 3 వేల కోట్ల రూపాయలను మాత్రమే ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో అనుకున్న సమయంలో, ఏక కాలంలో వ్యవసాయ రుణాలు మాఫీ చేయకపోవడంతో చక్రవడ్డీలు, అపరాధ వడ్డీ, లీగల్ ఫీజుల రూపంలో అన్నదాతలపై దాదాపు 13 వేల కోట్ల రూపాయల మేర అదనపు భారం పడుతోందని అంచనా. రాష్ట్ర వ్యాప్తంగా 40.66 లక్షల మంది రైతులుకు రుణ మాఫీ కావాల్సి ఉండగా, 25 వేల రూపాయల లోపు 2.96 లక్షల మంది, 50 వేల రూపాయల లోపు దాదాపు 4.50 లక్షల మందికి మాత్రమే మాఫీ అయ్యాయి. ఇంకా 34 లక్షల మంది రైతులు రుణ మాఫీక అసలు కంటే వడ్డీలు రెట్టింపు అవుతున్నాయి. ఈ విధంగా తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 34 లక్షల మంది రైతులు పంట రుణాలు ఏళ్ల తరబడి వాయిదా మీరిన బకాయిలుగా మిగిలిపోయాయి. దీంతో ఏడాది దాటిన పంట రుణాలకు లక్ష రూపాయలకు నెలకు 1,500 రూపాయలు చొప్పున వడ్డీని వసూలు చేస్తున్నాయి. ఇది కాకుండా అదనంగా అపరాధ వడ్డీ కింద మరో 3 శాతం మేర వసూలు చేస్తుండగా, సహకార సంఘాలు అయితే 3.5 శాతం నుండి 6 శాతం వరకూ ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నాయి. మరికొన్ని బ్యాంకులు, సహకార సంఘాలు వడ్డీలు కట్టించుకుని పాత రుణాలను చెల్లించినట్లుగా రెన్యువల్ చేసి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసినట్లు రికార్డులను తారుమారు చేస్తున్నాయి. ఇందుకు వడ్డీలు, చక్రవడ్డీలు, అపరాధ వడ్డీలే కాకుండా రెన్యువల్ చేసినందుకుగాను అదనంగా మరో 3 శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నాయి. వీటితోపాటు, దావా చార్జీలు వంటి వాటిని అదనంగా కలెక్షన్ చేస్తున్నాయని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.




# 30 లక్షల మంది నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం

## ప్రభుత్వ అరాచకాలపై ఐక్యంగా ఉద్యమం

## అన్నిపార్టీలతో సమావేశమై కార్యాచరణ ప్రకటిస్తాం

## టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం 30లక్షలమంది నిరుద్యోగులతో చలగాటం ఆడుతుందని వారికి జరిగిన అన్యాయానికి నష్టపరిహారం చెల్లించాలని టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం నాంపల్లిలోని మదీనా ఎడ్యుకేషన్ సొసైటీలో టిఎస్‌పిఎస్సీ పేపర్ల లీకేజీ -ప్రభుత్వ వైఫల్యంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లురవి, టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశప్ప, సర్దార్ వినోద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం, గద్దర్, సిపిఐఎంఎల్ నేతలు గోవర్ధన్, ప్రొఫెసర్లు చలపతిరావు, గాలి వినోద్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షు బల్మూరి వెంకట్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ప్రశ్నాపత్రం లీకేజీ ఇద్దరు వ్యక్తుల సమస్య కాదని పాలకులకు సంబంధం ఉందన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అరాచకాలపై అనిపార్టీలతో సమావేశమై త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని కెసిఆర్ పైస గెలుస్తుందా..మా పోరాట పటిమ గెలుస్తుందా చూద్దామన్నారు. కాంగ్రెస్ నేత మల్లురవి మాట్లాడుతూ సిఎం ఒక్కడే తెలంగాణ సాధించినట్లు చెప్పడం..మంచి జరిగితే ఆయన అకౌంట్లో వేసుకుని ..చెడు జరిగే ఇతరులపై వేయడం సరైందని కాదన్నారు. 30లక్షల మంది నిరుద్యోగుల సమస్యలపై కెసిఆర్ ఎందుకు స్పందిండచం లేదో చెప్పాలన్నారు. ప్రజాగాయకకుడు గద్దర్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పాలకులు పట్టించుకోవడం లేదని ఎప్పుడు వస్తాయో తెలియని నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు లక్షల రూపాయలు పోస్తున్నారన్నారు. సాధించుకున్న తెలంగాణ కొందరిదే అయ్యిందని అందరి తెలంగాణకోసం మరో పోరాటం అవసరమన్నారు.


# నిర్మల్ జిల్లాలో అధికార పార్టీకి తొలిషాక్

## సొంత పార్టీలోనే అసమ్మతి స్వరం

## మంత్రిపై బిఆర్ఎస్ నేత ఆగ్రహం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆదిలాబాద్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కె.శ్రీహరిరావు అధికార పార్టీపై ధిక్కారస్వరం ప్రకటించారు. కేసిఆర్ ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకుండా పార్టీ జెండాలు మోసిన ఉద్యమకారులను పక్కన పెట్టి నియోజక వర్గంలో మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారంటూ శ్రీహరిరావు ఈ మేరకు ఆదివారం ప్రెస్‌నోట్ విడుదల చేసి మీడియాతో మాట్లాడారు. పార్టీ అధికారంలోకి వచ్చిన రెండుసార్లు మంత్రిగా కొనసాగుతున్న ఇంద్రకరణ్‌రెడ్డి అనేక కష్టాలు పడుతున్న నాయకులు, కార్యకర్తలను, ఉద్యమ కారులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.

2018 ఎన్నికల్లో తన పార్టీ అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గంలో అధికార పార్టీ 3వ స్థానానికి పడిపోవడానికి ఎవరు కారణమని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో క్షేత్రస్థాయిలో కొట్లాడిన అసలైన నాయకులను, కార్యకర్తలను ఉద్యమకారులను ప్రభుత్వ నామినెటెడ్ పదవుల్లో, క్షేత్రస్థాయిలో ఇచ్చే పార్టీ పదవుల్లో అవకాశం ఇవ్వకుండా మంత్రి వర్గీయులకు మాత్రమే ఇచ్చారని ఇది కేసిఆర్ ఆదేశాలకు విరుద్దంగా జరిగిందని ఆయన ఆరోపించారు. నాయకులను కార్యకర్తలను పట్టించుకోకపోతే ఇంద్రకరణ్ రెడ్డి మంత్రి పదవిలో ఉండి ఎం లాభం అని ప్రశ్నించారు.


లేఖను విడుదల చేస్తున్న శ్రీహరిరావు

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేస్తున్న ఆత్మీయ సమ్మేళనాలకు అసలు అర్థమే లేదని, నిర్మల్ నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులని, చరిత్ర ఎందరినో మోసింది, ఎన్నింటిని చూసింది, చరిత్ర ఎవరిని వదిలిపెట్టదని కార్యకర్తలే మన బలం అంటూ శ్రీహరిరావు ఆ లేఖలో పేర్కొన్నారు.

### అధికార పార్టీలో శ్రీ హరిరావు కలకలం

నిర్మల్ నియోజకవర్గం నుండి రెండుసార్లు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి వాటిని శ్రీహరిరావు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా పని చేశారు. పార్టీ బలోపేతం కోసం ఎంతగానో శ్రమించి కేసిఆర్ దృష్టిని ఆకర్షించారు. కేటిఆర్‌కు అత్యంత సన్నితుడుగా ముద్ర పడిన నేత ఇప్పుడు తీసుకున్న నిర్ణయం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో చర్చనీయంశాంగా మారింది. త్వరలోనే శ్రీ హరిరావు భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని వెల్లడించారు.

# 14 నుండి రెండో విడత గొర్రెల పంపిణీ!

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** తెలంగాణలో రెండో విడత గ్రొరెల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. అంబేద్కర్ జయంతి రోజు అయిన ఏప్రిల్ 14 నుండి రాష్ట్రంలో గొర్రెల పంపిణీని చేపట్టాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఈ రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 3.38 లక్షల మంది లబ్దిదారులను గుర్తించగా, వీరికి పంపిణీ చేయాలిసన గొర్రెలను కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కొనుగోలు చేయనుంది. ఒక యూనిట్ కింద లబ్దిదారులకు 20 ఆడ, ఒక మగ గొర్రెను ప్రభుత్వం ఇస్తుంది. తొలి విడతలో 3.93 లక్షల మందికి 82.64 లక్షల గొర్రెలను పంపిణీ చేసింది.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

# బిసి విద్యార్థులకు పది నెలలుగా మెస్‌ఛార్జీలు రావట్లేదు

## వారం రోజుల్లో ఇవ్వకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తాం : ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 700బిసి హాస్టళ్లలో ఉంటున్న 70వేలమంది బిసివిద్యార్థులకు గత 10నెలలుగా మెస్‌ఛార్జీలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారంరోజుల్లో ప్రభుత్వం స్పందించి మెస్‌బిల్లులు ఇవ్వకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈమేరకు ఆదివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగిసిందని కానీ హాస్టళ్ల బిల్లులు మాత్రం పాస్‌కాలేదన్నారు. హాస్టళ్లలో అటు విద్యార్థులకు, ఇటు హాస్టళ్లకు బిల్లులు రాక అద్దె, కరెంట్ బిల్లు, చెల్లించలేకపోతు న్నార న్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యావసర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు సైతం బిల్లులు రాకపోవడంతో వంటసామాగ్రిని సరఫరా చేసేందుకు వెనకడుగు వేస్తున్నారన్నారు. దీంతో హాస్టళ్లు మూసేసే పరిస్థితి నెలకొందన్నారు. అలాగే ప్రభుత్వం ఇటీవల మెస్‌ఛార్జీలు 25శాతం పెంచుతామని ప్రకటించనప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి జీవో రాలేదని అయితే ఆచార్జీలు విద్యార్థులకు సరిపోవని దానికి 50శాతానికి పెంచి జీవో జారీ చేయాలని సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, సి.రాజేందర్, నిరంజన్, అనంతయ్య, పగిళ్ల సతీష్,సుమతి, నీఃల్, షేక్‌మౌలా తదితరులు పాల్గొన్నారు.

# అమూల్ పాల ధరలు పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** అమూల్ పాల ధరలు మరోసారి పెరిగాయి. అమూల్ మార్కెటర్ గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (జిసిఎంఎంఎఫ్) పాల ధరలలో లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచింది. ఈ పెంచిన ధరలు వెంటనే అమల్లోకి వచ్చినట్లు సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో గుజరాత్ మినహా దేశం అంతటా లీటరుకు 3 రూపాయలు పెంచింది. ప్రస్తుతం అమూల్ గోల్డ్, అమూల్ తాజా, అమూల్ ఆవు, అమూల్ గెదె పాలకు ఈ పెరిగిన ధర వర్తిస్తుంది. పెంపు తర్వాత ఫుల్ క్రీమ్ అముల్ గోల్డ్ ధర లీటరుకు 64 రూపాయలు, అ మూల్ శక్తి 58 రూపాయలు, అమ ఊల్ తాజా లీటరుకు 52 రూపాయలు, అమూల్ టీ స్పెషల్ 58 నుండి 60 రూపాయలుగా ఉంటుంది.

# బహుజన జాతి ఐక్యత కేంద్రబిందువు సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్

## సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## జనగామ జిల్లాకు పాపన్న పేరుపెట్టాలి : జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ గడ్డపై సామాన్య కుటుంబంలో పుట్టి కల్లుగీత వృత్తి చేసుకుంటూ బహుజనులకు అహర్నిశలు అండగా నిలుస్తూ, వారిని దోచుకొంటున్న వారిని ప్రతిఘటించి, ధైర్య సాహసాలతో వీరోచితంగా పోరాడిన బహుజనుల నాయకుడు సర్దార్ సర్వాయ్ పాపన్న బహుజనజాతికి ఐక్యతకు కేంద్రబిందువని సాంస్కృతిక, పర్యాటక, ఆబ్కారీశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో ఆదివారం మొట్టమొదటిసారిగా ప్రభుత్వపరంగా బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సభాధ్యక్షతన నిర్వహించిన పాపన్నగౌడ్ మహరాజ్ 313 వర్ధంతి సభకు మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా వచ్చారు. విశిష్ట అతిథులు బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కిషోర్‌గౌడ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులతో కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. గౌడకులస్తులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలు తెలియజేస్తూ, అతిత్వరలోనే ట్యాంక్‌బండ్‌పై సర్దార్ పాపన్న మహరాజ్ విగ్రహం, సెల్ఫ్ రెస్పెక్టెడ్ నీరా హెల్త్‌డ్రింక్ సెంటర్, గౌడ ఆత్మగౌరవ భవనాన్ని ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ సమసమాజం, బహుజనుల సమాన హక్కులు, ఏ ఒక్క వర్గం, కులం కోసం కాకుండా నాగరిక సమాజం, ప్రజాస్వామ్య రాజ్యంగా తీర్చిదిద్దడానికి ప్రజలను యోధులుగా తయారుచేసి ధైర్యసాహసాలతో వీరోచితంగా పోరాడిన ధీరుడు తొలి తెలుగు బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అభివర్ణించి ఘననివాళులర్పించారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న మహరాజ్ పేరును పెట్టాలన్నారు. అనంతరం మిగతా అతిథులు పాపన్నను స్మరించుకొంటూ ఆయన చరిత్రను మననం చేసుకుంటూ ప్రసంగించి నివాళులర్పించారు.


సర్దార్ సర్వాయి పాపన్న మహరాజ్ 313 వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, బుర్రా వెంకటేశం, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, జాజుల శ్రీనివాస్‌గౌడ్, డా. బి.విజయభాస్కర్‌గౌడ్ తదితర అతిథులు

# ఆక్రమణ స్థలాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వాటిని క్రమబద్ధీకరించేందుకు మరో అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకూ అవకాశం కల్పించింది. అంతేకాకుండా 2014 జూన్ 2 వ తేదీ లోపు సంబంధిత స్థలంలో నివాసం ఏర్పాటు చేసుకుని ఉండాలన్న నిబంధను సవరించింది.

2020 సంవత్సరం జూన్ 2వ తేదీ లోపు వారి ఆధీనంలో ఉన్నట్లు ఆధారాలు చూపాల్సి ఉంటుంది. అలాగే సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకూ వీలు కల్పించింది. మీ సేవా కేంద్రాల ద్వారా అర్హులైన వారు ధరఖాస్తు చేసుకునే పక్రియను ప్రారంభించింది. కొత్త జీవో 29 ప్రకారం ధరఖాస్తు చేసుకునేందుకు వీలుగా మీ సేవా కేంద్రాలోలన జీవో 58, 59 పోర్టల్‌ను తిరిగి తెరిచింది.

# సిఎం సారూ.. కరుణించండి!

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల వినతి

## శ్రమదోపిడికి గురువుతున్న 21వేల మంది ఉద్యోగులు


నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

**భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమం నడిపిన కేసిఆర్ రాష్ట్రం సిద్ధించాక 21వేల మంది కలిగిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల శ్రమ దోపిడీని అరికట్టి న్యాయం చేయాల్సిందిగా కోరుతూ ఆందోళన చేస్తున్నారు. అందరి బాధలు ఆలకించే సీఎం సారూ తమ బాధలను కూడా ఆలకించమని సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు విన్నవించుకుంటున్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్, సీఆర్‌పీ, ఎంఐఎస్‌సీఓఎస్, ఐఈఆర్‌పీఎస్, డీపీవో స్టాఫ్ విభాగాల్లో 21 వేల మంది 15 ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలైన ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న కస్తూర్బా గాంధీ పాఠశాలలు జూనియర్ కళాశాలలో పాటు ఇతర గురుకులాల్లో పనిచేస్తున్న బోధన భోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రతను కల్పించాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా అదే విధంగా తమ తమ ఉద్యోగులను క్రమబద్ధీకరించి భద్రత కల్పించాలని ముఖ్యమంత్రిని ఆయా ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్లు గురుకులాల్లో టీచర్లను ఆశా వర్కర్లతో సహా అనేక విభాగాల్లోని వారికి క్రమబద్ధీకరణ చేశారని, క్రమబద్ధీకరణ జరగని కొందరికి వేతనాలను పెంచి వారికి కూడా ఉద్యోగ భద్రత కల్పించారని ఆయా సంఘాలు పేర్కొంటున్నాయి.

### కెజిబివిలోనే 14,100 ఉద్యోగులు ఉన్నారు

రాష్ట్రవ్యాప్తంగా 470 కేజీబీవీ పాఠశాలలు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు బోధన, భోధనేతర ఉద్యోగులు 14వేల ఒక 100 మంది పనిచేస్తున్నారు. వీరిలో ఎస్‌వో, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు, (సీఆర్‌టీ), అదేవిధంగా పీజీ సీఆర్టీలు, పీఈటీలు, డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డీఎస్‌సీ) ద్వారా రూల్ ఆఫ్ రోస్టర్ విధానంలో ఎంపికై పనిచేస్తున్నారు. 15 ఏళ్లకు పైబడి వీరంతా కాంట్రాక్ట్ పద్ధతిలోనే పనిచేస్తున్నారు. ఇది వరకే పిఆర్సీ కమిటీ కూడా వీరికి కనీసం, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదించింది. సర్వోన్నత న్యాయస్థానం కూడా వీరికి పే స్కేల్ తప్పనిసరిగా అమలు చేయాలని కూడా ఆదేశాలు ఇచ్చింది. ఇక అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయానికి వస్తే... వీటిలో బాయ్స్ విద్యాభోదన జరుగుతోంది. ఈ పాఠశాలల్లోనూ బోధన, భోధనేతర సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతిలోనే పనిచేస్తున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో సీఆర్పీలు, ఎంఐసీఎస్ఓఎస్‌లు, ఐఈఆర్‌పీఎస్, డీపీవో స్టాఫ్ విభాగాల్లో అనేకమంది ఉద్యోగులు చాలి చాలని జీతాలతో పనిచేస్తున్నారు. ఈ ఉద్యోగులంతా క్రమబద్ధీకరణకు పూర్తిస్థాయిలో అర్హత కలిగి ఉన్నారు.

# ప్రధాని పదవి ప్రతిష్టను దిగజార్చిన మోడీ

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** భోపాల్‌లోని రాణి కమలాపతి రైల్వేస్టేషన్‌లో, భోపాల్ ఢిల్లీ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించి ప్రసంగించిన ప్రధాని మోడి కాంగ్రెస్‌ను ఉద్దేశించి చేసిన విమర్శలు దేశ ప్రతిష్టను దిగజార్చాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. సుపారి ఇచ్చారని ప్రధాని పదవి ప్రతిష్టను మోడీ దిగజార్చారని అన్నారు. ప్రధాని పదవిలో ఉండి, తమనకు వ్యతిరేకంగా సుపారి ఇచ్చారనడం ఆయన చేతకాని తనానికి నిదర్శనంగా భావించాల్సి వస్తుందన్నారు. ప్రతిపక్షాలను అణచి వేసే భవిష్యత్తు కుట్రలో భాగంగా మోడి సుపారి అనే పదాన్ని ఉపయోగించారన్నారు. ఆర్థిక నేరస్తులు నీరవ్‌మోడి, లలిత్ మోడి, ఆదానీల విషయంలో ప్రతిపక్షాలు అసలు విషయాలను బయటపెట్టాలని నిలదీస్తే, ముఖం చేటేస్తున్న మోడి తన ప్రతిష్టను దిగజార్చుకుంటున్నాడన్నారు. ఇందుకు కాంగ్రెస్ కానీ ఇతర ప్రతిపక్షాలుకానీ బాధ్యులు కాదన్నారు. యావత్ దేశ ప్రజలు ఈనాడు మోడీ వ్యవహారశైలిని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజల దృష్టిని మరల్చడానికి సుపారి ఇచ్చారని మోడి కాంగ్రెస్‌పై అభాండాలు వేస్తున్నారన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు మావోయిస్టుల హెచ్చరిక

## బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మహిళలను వేధిస్తున్నాడని ఆరోపణ

## ప్రజా కోర్టులో శిక్ష తప్పదు

## సిపిఐ (మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కార్యదర్శి పేరిట లేఖ విడుదల

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బెల్లంపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను హెచ్చరించిన భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కార్యదర్శి కె.ప్రభాత్ పేరుతో ఆదివారం ఒక లేఖ బయటకు రావడం సంచలనం రేకెత్తించింది. ఆరిజాన్ అనే పాల సంస్థకు ఆయనకు మధ్య జరిగిన ఒప్పందం బెడిసికొట్టి, ఆ సంస్థ సభ్యులు నుంచి ఆయన తీవ్ర లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రత్యర్థులు ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు పేరుతో ఎమ్మెల్యేకు బెదిరింపు లేఖ బయటకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదిలా ఉండగా మావోయిస్టుల ఉనికి జిల్లాలో కనుమరుగై పోయిన నేపథ్యంలో హెచ్చరికతో కూడిన లేఖ బయటకు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను హెచ్చరించిస్తూ రెండు పేజీల లేఖను రాశారు. అరిజాన్ పాల సంస్థతో ఎమ్మెల్యే అనైతిక ఒప్పందం చేసుకుని రైతులను ఆర్థికంగా దోచుకున్నట్లు పేర్కొన్నారు. రైతులు నష్టపోవడానికి బాధ్యత వహించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరిజాన్ పాల సంస్థలోని మహిళలను లైంగిక వేధింపులకు పాల్పడినందున బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాకోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. కాగా, లేఖ విడుదల చేసిన తీరును రాసిన విధానంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయనున్నటగ్లు ఒక పోలీసు అధికారి తెలిపారు.

### గతంలో ముగ్గురు ఎమ్మెల్యేలకు మావోయిస్టుల హెచ్చరిక

గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్, రామగుండం ఎమ్మెల్యే కొరుకంటి చందర్‌లు అవినీతికి పాల్పడుతున్నారని ఇంతకు ముందే వీరికి మావోలు హెచ్చరికతో కూడా లేఖలు రాసిన విషయం విదితమే.



రష్యా దాడుల్లో..

## 262 మంది ఉక్రెయిన్ క్రీడాకారుల మృతి

**కీవ్, ఏప్రిల్ 2:** రష్యా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన 262మంది క్రీడాకారులు మరణించినట్లు ఆ దేశ క్రీడాశాఖ వెల్లడించింది. 363 క్రీడా ప్రాంగాణాలు ధ్వంసమైనట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఒలింపిక్స్‌తోపాటు అంతర్జాతీయ పోటీల్లో రష్యా క్రీడాకారులను అనుమతించొద్దని ఉక్రెయిన్ క్రీడాశాఖమంత్రి వదిం హట్‌సెయిట్ డిమాండ్ చేశారు.
ఈ నేపథ్యంలో 2024లో పారిస్‌లో జరిగే ఒలింపిక్స్‌లో రష్యాకు పాల్గొనే అవకాశమిస్తారా..? అనేది చూడాలి. 2024 క్రీడలకు జరిగే క్వాలిఫయింగ్ ఈవెంట్లలో రష్యాతో తమ క్రీడాకారులు తలపడాల్సివస్తే తమను అనుమతించొద్దని ఉక్రెయిన్ కోరింది.

యేడాదికాలంగా రష్యా కొనసాగిస్తున్న దాడులతో భారీ ప్రాణ నష్టం జరిగిందని అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఉక్రెయిన్‌లో కొన్ని నగరాలు నామరూపాలు లేకుండా పోయాయి. లక్షలమంది వలస వెళ్లారు. మరికొన్ని చోట్ల రష్యా సైన్యం దాడులకు వేలమంది బలయ్యారు. ఈ పరిణామాల మధ్య ఉక్రెయిన్‌కు చెందిన సాధారణ పౌరులు కూడా యుద్ధ రంగంలోకి వెళ్తున్నారు. ఈ క్రమంలో స్కేటర్ దిమిత్రీ షార్పర్, డెకథ్లాన్ ఛాంపియన్ వొలోదిమిర్ ఆండ్రోష్‌చక్‌సహా పలువురు అంతర్జాతీయ క్రీడాకారులు ప్రాణాలు కోల్పోయారు.

## తెలంగాణలో రానున్న ఐదు రోజులపాటు వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 2:** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. జనం బయటకు రావాలంటే భయపడుతున్నారు.కొన్ని జిల్లాలో ఇప్పటికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. రాష్ట్రానికి వర్షం సూచన ఉన్నట్లు తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా తెలంగాణలో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఏప్రిల్ 2 నుంచి ఐదు రోజులు తేలిక పాటి నుంచి మోస్తారు వర్షాలు పడనున్నాయి. పలు జిల్లాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలు

### బాధ్యతారాహిత్యం: సిపిఐ నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్,ఒడిశా సరిహద్దులోని కొటియా గ్రామాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అక్కడి ఏపీ అధికారులను గో బ్యాక్ ఆంధ్రా అనడం ప్రకంపనలు సృష్టి స్తోంది. దీనిపై సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. కొటియా గ్రామాల్లోని ఆంధ్ర అధికారులను గో బ్యాక్ ఆంధ్రా అనడం కేంద్ర మంత్రికి తగదని అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా ధర్మేంద్ర ప్రదాన్ అటువంటి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించే ఇలాంటి నేతలతో కేంద్రానికి నష్టం జరుగుతుందని,మోడీ వెంటనే ధర్మేంద్ర ప్రధాన్‌ను కేబినెట్ నుంచి తొలగించాలని నారాయణ డిమాండ్ చేశారు. శనివారంనాడు ధర్మేంధ్ర ప్రధాన్ కొటియా గ్రామాల్లో పర్యటించగా, సిఐ రోహిణి పతి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చారు. అయితే,కేంద్ర మంత్రి భిన్నంగా స్పందించారు. ఏపీ అధికారులకు ఇక్కడేం పని అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐ చెప్పేది కూడా వినిపించుకోకుండా నో ఆంధ్రా,ఓన్లీ ఒడిశా అంటూ వ్యాఖ్యానించారు.

## లీకేజి విచారణ వేగిరం

≫ రమేష్, మాజీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సురేష్‌ల పాత్ర వెలుగు చూసింది. వీరి విచారణలో అనేక కొ త్త విషయాలు వెలుగుచూశాయి. వీరి వద్ద వున్న పెన్ డ్రైవ్‌లో గ్రూప్ వన్ ప్రిలిమ్స్, ఏఈఈ, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, డీఏఓ జనరల్ స్టడీస్, గణితం, ఏఈ జన రల్ స్టడీస్, సి విల్, ఎలక్ట్రికల్, మెకానికల్ పేపర్లు, ఏఈ సివిల్, ఎలక్ట్రికల్, పేపర్లు, ఏఈ సివిల్ ఎలక్ట్రికల్ పేపర్ 2, టౌన్ ప్లానింగ్. జూలైలో జరగాల్సిన జెఎల్ ప్ర శ్నా పత్రాలు దొరికాయి. ఈ ముగ్గురి పెన్ డ్రైవ్‌లో మొత్తం 15 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు లభ్యమయ్యాయి. ఇందులో మూడింటివి ముందుగానే వె లుగు చూశాయి. దీంతో ఈ ముగ్గురితో పాటు ఏఈ పరీక్షల లీక్ కేసులో ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యలను సిట్ అధికారులు అరెస్టు చేశారు. దీంతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 15కు చేరింది. ఇంకా ఈ స్కాంలో ఎవరైనా వున్నారా...? అనే కోణంలో విచారణ సాగుతూనే వుంది. మరోవైపు ఈ స్కాంలో అరెస్టయిన 15 మందిలో 12 మందిని ఇప్పటి వరకు కస్టడీలోకి తీసుకుని విచారించడం పూర్తయ్యింది. మొదట తొమ్మిది మందిని వారం రోజుల పాటు ఆ తరువాత మరో ము గ్గురిని మరికొన్ని రోజులు రెండవసారి కస్టడీ లోకి తీసుకుని విచారించారు. దీని తరువాత షమీం, రమేష్, సురేష్‌లను ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారి ంచారు. ఇలా ఈ స్కాంలో అరెస్టయిన 15 మందిలో 12 మందిని కస్టడీలోకి తీసుకుని విచారించడం పూర్తయ్యింది. మిగతా ముగ్గురి కస్టడీపై నాంపల్లి కోర్టు సోమవారం తీర్పు ఇవ్వనుంది, ఇక ఈ స్కాంలో సి ట్ అధికారులు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్, సభ్యుడు లింగారెడ్డిని శనివారం నాడు విచారించారు. ప్రవీణ్ అనితా రామచంద్రన్ వద్ద పిఎగా వుండగా రమే ష్ లింగారెడ్డి వద్ద పిఎగా వుండడం గమనార్హం. ఇక ఈ కేసులో బోర్డు ఛైర్మన్ జనార్దన్ రెడ్డితో పాటు ఆరుగురు స భ్యులను విచారించేందుకు సిట్ అధికారులు నిర్ణయిం చగా ఈ విచారణ ఒకటి రెండు రోజుల్లో మొదలయ్యే వీలుంది. ఇలా 20 రోజులకు పైగా అనేక మలుపులు తి రిగిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం రాబోయే రోజు ల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్కాంలో ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్‌లో 12 మంది, గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్ లో ఐదుగురి పాత్రపైనే ఆధారాలు లభించాయి. ఈ సంఖ్య మరింత పెరిగే వీలుంది. ముఖ్యంగా ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం మరికొందరికి చేరివుంటుందని సిట్ అధికా రులు భావిస్తున్నారు. మరోవైపు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్ వ్యవహారం నేపథ్యంలో ఈ ప రీక్ష రాసి వంద అంతకు ఎక్కువ మార్కులు సాధించిన వ ంద మంది వరకు అభ్యర్థులను సిట్ అధికారులు విచారించారు. వీరి విచారణ ఇంకా కొనసాగే వీలుంది. వా స్తవానికి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షను రెండు లక్షల 86 వే ల మంది రాయగా ఇందులో 25 వేల 50 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరిలో టిఎస్‌పిఎస్ సిలో పనిచేస్తున్న షమీం, రమేష్, రాజశేఖర్‌లతో పాటు గతం లో పనిచేసి మానేసిన సురేష్ కూడా వున్నారు. ప్రవీణ్ 103 మార్కులు సాధించినా తన పేరును ఓ ఎంఆర్ షీట్‌లో సరిగ్గా రాయనందున అనర్హతకు గురయ్యాడు. ఇక ఈ స్కాంలో తాజాగా ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్ వ్యవహారంలో అరెస్టయిన ప్రశాంత్, రాజేంద ర్, తిరుపతయ్యలను పోలీసు కస్టడీకి ఇచ్చే విషయమై నాంపల్లి కోర్టు సోమవారం నాడు తీర్పు ఇవ్వనుంది. ఈ ముగ్గురిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరగా దీనిపై శనివారం నాడు వాదనలు ముగిశాయి. కోర్టు తీర్పు తరువాత మంగళవారం నుంచి వీరిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకునే వీలుంది.

# బిఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర ముస్లిం నేత అబ్దుల్ ఖదీర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 27:** మహారాష్ట్ర నుంచి బిఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ మోడల్‌గా దేశ వ్యాప్తంగా ప్రజాధరణ పొందుతున్నదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా రాజకీయ నాయకులతో పాటు,రైతు సంఘాల నేతలు,ముస్లిం మైనారిటీ వర్గాల నేతలు కూడా సిఎం కెసిఆర్ ప్రజారంజక పాలన పట్ల ఆకర్శితులవుతున్నారు.

తెలంగాణలో అమలవుతున్న రైతు మోడల్ మాదిరిగా తెలంగాణ మైనారిటీ అభివృద్ధి మోడల్ మహారాష్ట్ర సహా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని బలంగా కోరుకుంటున్నారు.

శనివారం నాటి మహారాష్ట్ర రైతుల సంఘాల నేతల చేరిక జాతీయ స్థాయిలో ప్రాధాన్యత సంతరించుకోగా, దీని కొనసాగింపుగా ఆదివారంనాడు మహారాష్ట్ర ముస్లిం మైనారిటీ నేత సయ్యద్ అబ్దుల్ ఖదీర్ మౌలానా, హైదరాబాద్‌లో సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు. అధినేత సిఎం కెసిఆర్ గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సయ్యద్ అబ్దుల్ ఖదీర్ మౌలానా, మహారాష్ట్రకు చెందిన ప్రముఖ నేత,ఎన్‌సిపి పార్టీ ఉపాధ్యక్షుడు. ఆయన మహారాష్ట్ర ఔరంగాబాద్ సెంట్రల్ నియోజకవర్గం నుంచి 2019 సంవత్సరంలో ఎన్‌సిపి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. గతంలో ఎన్‌సిపి జాతీయ పార్టీ ఉపాధ్యక్షులుగా, మహారాష్ట్ర ఎన్‌సిపి పార్టీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు.

ఆయన బిఆర్ఎస్‌లో చేరిక సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మహారాష్ట్రకు చెందిన బిఆర్ఎస్ ఎపార్టీ నేతలు,రైతు నాయకుడు మాజీ ఎమ్మెల్యే శంకర్ అన్నా ధోంగే, వైజాపూర్ విధానసభ నియోజకవర్గ నాయకుడు అభయ్ పాటిల్, చిక్కగాంకర్ సాహెబ్,దళిత యువజన నాయకుడు ఏవీన్ష్ వస్మత్, ప్రహ్లాద్ రాఖోండే సాహెబ్,గోరఖ్ పాటిల్,శ్యామ్ కదమ్,గోవింద్ దెంబారే,దేవానంద్ పాటిల్,తుకారాం సాల్వే,చంద్రవిలాస్ తోంబరే పాటిల్,గజానన్ కదమ్ సంతోష్ పాటిల్, యువనేత ప్రవీణ్ జెతెవాడ్ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా కమిటీలను మరింత బలోపేతం చేసుకోవాలి

## సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఆత్మీయ సమ్మేళనాలపై మంత్రి కెటిఆర్ దిశానిర్దేశం, టెలీకాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 2:** బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేసే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు పోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పార్టీ ఎమ్మెల్యేలకు,నేతలకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలపై అమలుకు మాజీ స్పీకర్ మధుసూదనాచారి నేతృత్వంలో పది మందితో కమిటీని ఏర్పాటు చేశారు. భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణపై ఆదివారం కేటిఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి కెసిఆర్ ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని కెటిఆర్ తెలిపారు. ఆత్మీయ సమ్మేళనాలు కొనసాగుతున్న తీరుపైన పార్టీ సీనియర్ నాయకులు,మాజీ స్పీకర్ మధుసుదనాచారి ఆధ్వర్యంలో పదిమందితో కూడిన కార్యక్రమాల అమలు కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాల కార్యక్రమాలు జరుగుతున్న తీరును పరిశీలిస్తుందన్నారు. కమిటీకి జిల్లా పార్టీ అధ్యక్షుడు,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,ఎమ్మెల్యేలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ కమిటీ ద్వారానే కెసిఆర్ పార్టీ కార్యక్రమాల అమలు పర్యవేక్షణ తీరు,వాటికి సంబంధించిన సమాచారాన్ని,అభిప్రాయాలను తీసుకుంటారన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ఈ కమిటీకి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలన్నారు.

**చురుకైన కార్యకర్తలతో టీం ఏర్పాటు చేయాలి**

ఎన్నికల సంవత్సరం కాబట్టి ప్రతి ఎమ్మెల్యే అత్యంత చురుకైన పార్టీ కార్యకర్తలతో కలిపి ఒక టీంని ఏర్పాటు చేసుకోవాలని కెటిఆర్ సూచించారు. ఈ టీం ద్వారా అటు పార్టీకి, ప్రజలకు నిరంతరం సమాచారం అందించేందుకు,పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా పార్టీ,ప్రభుత్వ కార్యక్రమాలను తీసుకుపోయేందుకు సోషల్ మీడియా కమిటీలను మరింత బలోపేతం చేసుకోవాలని చెప్పారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనాల్లో ప్రతి భారత్ రాష్ట్ర సమితి కార్యకర్తను భాగస్వామిని చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు పోవాలని సూచించారు. ప్రతి ఆత్మీయ సమ్మేళనం కచ్చితంగా ముఖ్యమంత్రి పార్టీ కార్యకర్తలకు రాసిన ఆత్మీయ సందేశంతోనే ప్రారంభించుకోవాలన్నారు. ఆత్మీయ సందేశం ప్రతి కార్యకర్తకు అందేలా అవసరమైన కరపత్రాల లాంటి మెటేరియల్స్‌ను సిద్ధం చేసి విస్తృతంగా పంపిణీ చేయాలన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు మే నెల వరకు కూడా చేసుకోవచ్చని పార్టీ అధ్యక్షులు కెసిఆర్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో మరింత విస్తృతంగా కూలంకషంగా ,అత్యంత పకడ్బందీగా నిర్వహించుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎమ్మెల్యేలకు కెటిఆర్ సూచించారు.

**సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

పార్టీ తరఫున ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పదవుల్లో కొనసాగుతున్న ప్రతి ఒక్కరూ ఆత్మీయ సమ్మేళనాల్లో హాజరయ్యేలా ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనాల ద్వారా పార్టీగా, ప్రభుత్వంగా ప్రజలకు చేసిన్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా తీసుకుపోయేందుకు అవకాశం లభిస్తుందన్నారు. తెలంగాణ సాధించిన అభివృద్ధిపైన విస్తృతంగా మాట్లాడే ప్రజాప్రతినిధులను,వక్తలను ప్రత్యేకంగా ఇందుకు ఉపయోగించుకోవాలన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి,అందివచ్చిన సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోయేందుకు పార్టీ కార్యకర్తలను సమాచార సైనికులుగా తయారు చేసేందుకు ఈ ఆత్మీయ సమ్మేళనాలు అద్భుతంగా ఉపయోగపడుతాయని కెటిఆర్ వివరించారు.

# కోటికి చేరువలో కంటి వెలుగు పరీక్షలు

- రాష్ట్రంలో కొనసాగుతున్న కంటి వెలుగు
- 15.65 లక్షల మందికి రీడింగ్ గ్లాసుల పంపిణీ



**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 96,07,764 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వారిలో 15,65,000 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారి దృష్టిలోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప సంకల్పంతో జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబురపడుతున్నారు. 47 పనిదినాల్లో ఇప్పటి వరకు 96 లక్షల మందికి కంటి పరీక్షలు పూర్తి కాగా.. కంటి వెలుగు వడివడిగా కోటికి చేరువ అవుతుంది. రెండో విడతలో ఇప్పటి వరకు 47 రోజుల్లో 96,07,764 మందికి కంటి పరీక్షలు చేయగా.. 60.55 శాతం లక్ష్యాన్ని చేరుకోవడం జరిగింది. ఇందులో 45 లక్షల మంద పురుషులు.. 50 లక్షల మంది స్త్రీలు, 3112 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. 15.65 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయగా.. 11.68 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసుల కోసం గుర్తించడం జరిగింది. 68.73 లక్షల మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని నిరార్ధణ అయింది. దృష్టి లోపాలు నవరించేందుకు 2018 ఆగస్టు 15న తొలివిడత కంటి వెలుగు ప్రారంభించారు. మెదక్ జిల్లా మల్కాపూర్‌లలో ప్రారంభించిన ఈ కార్యక్రమాని 8 నెలల పాటు కొనసాగింది. కోటి 50 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించి కొనసాగిస్తున్నది. అనుకున్న లక్ష్యం మేరకు విజయవంతంగా కొనసాగుతుంది. 100 పనిదినాల్లో రాష్ట్రంలో అందరికీ పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. కంటి వెలుగు సమయంలో ఇతర వైద్య సేవలకు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైద్య శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇతర శాఖలు సహా అందరూ ప్రజాప్రతినిధులు ఇందులో భాగుస్వామ్యం అవుతున్నారు. పర్యవేక్షణకుగాను రాష్ట్రస్థాయిలో క్వాలిటీ కంట్రోల్ టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రభుత్వం మానిటరింగ్ చేస్తుంది. జూన్ 15 వరకు కంటి వెలుగు కార్యక్రమం కొనసాగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 12,789 గ్రామపంచాయతీల్లో ఇప్పటి వరకు 6567 గ్రామపంచాయతీల్లో 52 శాతం కంటి వెలుగు లక్ష్యం పూర్తయింది. మరో 946 గ్రామపంచాయతీల్లో లక్ష్యానికి చేరువలో ఉన్నది. పురపాలిక సంఘాల పరిధిలోని అన్ని వార్డుల్లో రెండో విడతలో భాగంగా సుమారు 2209 వార్డుల్లో 64.03 శాతం పరీక్షలు పూర్త చేశారు. మరో 488 వార్డుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. కంటి పరీక్షల అనంతరం శస్త్రచికిత్సలు అవసరం అయిన వారికి వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. రెండో విడత కంటి వెలుగులో కోటి 70 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యాన్ని నిర్ధేశించారు. ఇప్పటి వరకు కోటికి చేరువలో ఉన్న కంటి వెలుగు పరీక్షలు మరో 25 రోజుల్లోనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని వైద్య అధికారులు తెలిపారు. ఇదేవిధంగా కొనసాగితే 2 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించే అవకాశం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం చేపట్టని కంటి వెలుగు కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడం గర్వంగా ఉందని వైద్యాధికారులు పేర్కొన్నారు.

# రాయల్ ఛాలెంజర్స్ ఘనవిజయం

## 8 వికెట్ల తేడాతో ముంబయి జట్టు ఓటమి

### 16.2 ఓవర్లలోనే ఆర్సీబీని గెలిపించిన కింగ్‌కోహ్లీ

**బెంగళూరు, ఏప్రిల్ 2:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రాయల్‌ఛాలెంజర్స్ నిజంగానే సవాల్ విసిరింది. పలుమార్లు టోర్నీ ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి ఇండియన్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొంది ఆరంభంలోనే విజయం బోణీ కొట్టింది. ముంబయి నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ కేవలం 16.2 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే నష్టపోయి ఛేదించింది బెంగళూరు జట్టులో ఓపెనర్లు కోహ్లీ 82 పరుగులుచేసాడు. 49 బంతుల్లోనే అర్థశతకాన్ని దాటేసాడు. కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 43 బంతుల్లో 73 పరుగులుచేసి ఇద్దరూ హాఫ్ సెంచరీలు దాటేసి మెరుపులు మెరపించారు. తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులుచేసింది. హైదరాబాదీ క్రికెటర్ తిలక్‌వర్మ ముంబయి ఇండియన్స్ స్కోరును పరుగులు పెట్టించాడు. 46 బంతుల్లోనే 84 పరుగులుచేసి వీర విహారంచేసాడు. టాస్‌గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ పీల్డింగ్ ఎంచుకోవడంతో ముంబయి జట్టు తొలుత బ్యాటింగ్‌చేపట్టింది. ఇషాన్‌కిషన్ 13 బంతుల్లో పది పరుగులుచేసి ముంబయి ఇన్నింగ్స్‌ని కెప్టెన్ రోహిత్‌శర్మ ప్రారంభించాడు. కెప్టెన్ తన ఇన్నింగ్స్‌లో పది బంతుల్లో ఒకే ఒక్కపరుగుచేసాడు. కనీసం బంతిని మిడిల్‌చేయలేక తపనపడ్డాడు. ఆ తర్వాత వచ్చిన కామెరూన్‌గ్రీన్ ఐదు, సూర్యకుమార్ యాదవ్ 15 పరుగులతో తక్కువ స్కోరుకే ఔట్ అయిపోయారు. ముంబయి జట్టు 8.5 ఓవర్లుముగిసేసరికి 48/4వద్ద నిలిచింది. దాంతో ముంబయి వందపరుగులు చేయడమే కష్టం అన్నట్లుగా ఉంది. అయితే ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన తిలక్‌వర్మ రెండోబంతినే సిక్స్‌గా మలిచి వీరవిహారంచేసాడు. స్వీప్, కట్‌షాట్స్ ఆడిన తిలక్‌వర్మ పేసర్ల బౌలింగ్‌లో ఫుల్, డ్రైవ్స్‌తోపరుగులు రాబట్టాడు. ఆతనికి నీహాల్ వధీర 21పరుగులు, అర్షద్‌ఖాన్ 15 పరుగులతో మంచి సపోర్టు ఇచ్చారు. కాని టిమ్‌డేవిడ్ నాలుగు, హృతిక్ ఐదుపరుగులేచేసి కీలకసమయంలో వికెట్‌నష్టపోయారు. చివరిబంతివరకూ క్రీజులో ఉన్న తిలక్ హెలికాప్టర్‌సిక్స్‌తో ముంబయి ఇన్నింగ్స్‌ను ముగించాడు. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ ఎనిమిది వికెట్లతేడాతో విజయం సాధించింది. కోహ్లీ, డుప్లెసిస్‌లు ఇద్దరే తొలివికెట్‌కు 148 పరుగులుజోడించి జట్టును విజయానికి చేరువచేసారు. తొమ్మిది ఓవర్లు ముగిసేసరికి ఆర్సీబీ వికెట్‌నష్టపోకుండా 80 పరుగులుచేసింది. 12 ఓవర్లు ముగిసేసరికి 113పరుగులవద్దకుచేరింది. కామెరూన్‌గ్రీన్‌వేసిన 15.3 ఓవర్‌కు దినేశ్‌కార్తిక్‌పరుగులు లేకుండానే తిలక్‌వర్మకు క్యాచౌట్ అయ్యాడు. 149 పరుగులవద్ద ఆర్సీబీ రెండో వికెట్‌కోల్పోయింది. తర్వాత వచ్చిన మాక్స్‌వెల్ వరుసగా రెండు సిక్స్‌లు బాదాడు. 16 ఓవర్లకు 161/2గా నిలిచింది. కోహ్లీ, మాక్స్‌వెల్‌లు ఇద్దరూ క్రీజులో నిలిచి మ్యాచ్‌ను గెలిపించారు.



## అసోం ముఖ్యమంత్రిని చంపేస్తాం

### ఖలిస్థానీ మద్దతుదారు బెదరింపు



**గువహాటి, ఏప్రిల్ 2:** అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మను చంపేస్తామని ఖలిస్థానీ మద్దతుదారు ఒకడు బెదిరించాడు. అస్సాం విలేకరులకు ఫోన్ చేసి సిఎంను చంపుతామని బెదిరించాడు. గురుపత్వన్‌సింగ్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించారు. ఖలిస్థానీ వేర్పాటువాద నాయకుడు అమృత్‌పాల్‌సింగ్ పరారీలో ఉన్న నేపథ్యంలో ఈ బెదిరింపులు రావడం గమనార్హం. విలేకరులకు ఫోన్ చేసిన గురుపత్వన్‌సింగ్..ఎఅస్సాం జైళ్లలో ఉన్న ఖలిస్థాన్ మద్దతుదారులను తీవ్రంగా హింసిస్తున్నారు. సిఎం జాగ్రత్తగా వినాలి. ఇది ఖలిస్థాన్ మద్దతుదారులకూ, భారత ప్రభుత్వానికీ మధ్య జరుగుతున్న పోరాటం. మీరు ఈ హింసలో బలైపోవద్దు. ప్రజాభిప్రాయ సేకరణ, శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతిలో పంజాబ్ విముక్తిని కోరుకుంటున్నాం. దిబ్రూగఢ్ జైలులో ఉన్న అమృత్‌పాల్ అనుచరులను చిత్రహింసలకు గురి చేస్తున్నారు. అందుకు మీరే బాధ్యత వహించాల్లి అని హెచ్చరించాడు.

## 'పేపర్ లింక్'లు ప్రగతిభవన్‌లో?

≫ లీక్‌పై ఈడి కేసు నమోదు చేసిందన్నారు. మా పోరాటం ఒత్తిడి ఫలించాయి. పూర్తిస్థాయిలో పోరాట కార్యచరణతో ముందుకెళతాం, కెటిఆర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాల్సిందే అన్నారు. తక్షణమే టిఎస్‌పిఎస్‌సి రద్దు చేసి కొత్త నియామకాలు చేపట్టాలి. ఇప్పుడున్న కమిటీపై తెలంగాణ ప్రజలకు విశ్వనీయత లేదన్నారు. కొత్త కమిటీ ఏర్పాటు చేసిన తరువాత పరీక్షలు నిర్వహించాలన్నారు. పేపర్ లీక్‌పై విచారణ ఎదుర్కొంటున్న లింగారెడ్డి బావమరిది రాజశేఖరరెడ్డి సిఎంఓలు పనిచేస్తున్నారు.
ఈనెల 7వ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రంజాన్ నేపథ్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామన్నారు. షర్మిలతో కలిసి వెళ్లవద్దని మా కమిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తంచేశారు. టిఆర్ఎస్, ఇజెపి కాకుండా మేం చేపట్టిన నిరసన కార్యక్రమాలలో ఎవరు పాల్గొన్న మాకు అభ్యంతరం లేదన్నారు. బిజెపి నేతలు పేపర్ పులుల్లా టీవీల ముందు రంకెలు వేయొద్దు అన్నారు. పేపర్ లీక్‌పై కిషన్‌రెడ్డి, బండి సంజయ్, అమిత్ షాకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు అన్నారు. ఈ అంశంపై గవర్నర్‌కు కిషన్‌రెడ్డి ఎందుకు లేఖ రాయలేదన్నారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యఇన్న కాపాడేందుకు మద్దతుగా నిలవాలని గద్దర్‌ను కోరాం అన్నారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గద్దర్ గళం వినిపిస్తాం అన్నారు. రాహుల్‌గాంధీ సత్యగ్రహ దీక్షలో పాల్గొనాలని గద్దర్‌ను ప్రత్యేకంగా కోరాం అన్నారు. టిపిసిసి కార్యవర్గ సమావేశాలు ఇప్పటి వరకు ఐదు సార్లు జరిగాయని, సమావేశాలకు రాని ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను తొలగిస్తామని రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు.
రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి 30 నియోజకవర్గాలలో పెద్దఎత్తున హాత్ సే హాత్ జోడో పాదయాత్ర విజయవంతంగా నిర్వహించారన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణుల అన్ని విభాగాల మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు విజయవంతంగా కార్యక్రమాలు చేశారన్నారు. ఇంటింటికి రాహుల్‌గాంధీ సందేశాన్ని అందించారు. మోడి, బిజెపి చేస్తున్న మత విద్వేషాలు ప్రజలకు వివరించారు. మోడి చేస్తున్న అవినీతిని రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తుంటే మోడి భయపడుతున్నారన్నారు. ఏఐసిసి ఇచ్చిన కార్యక్రమాను క్రమశిక్షణ చేపట్టకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వేసవి సెలవులకు ముందే కొండ కిటకిట

### వెంకన్న సర్వదర్శనానికి 30గంటలు

**తిరుమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతంకావడంతో ఆదివారం ఉదయానికి తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు 5గంటలు దర్శనం సమయం కేటాయిస్తుండగా సాధారణ సర్వదర్శనానికి 30గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. దివ్యదర్శనమ్ టోకెన్లు కూడా ఉదయం 10గంటలకే 15వేలు జారీ చేసేశారు. వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆదివారం ఉదయానికే లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవిసెలవులకు ముందే ఈ రద్దీ కనిపించడంతో గదుల కోసం సిఆర్ఓ కార్యాలయం వద్ద సామాన్యభక్తులు వర్షంలో తడుస్తూనే నిరీక్షించారు. సాధారణ సర్వదర్శనం కోసం 30గంటలు సమయం పడుతోంది. ఆదివారం రాత్రివరకు 65మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు.

# నీతా ముఖేష్, అంబానీ కల్చరల్ సెంటర్ లాంచింగ్

## అందాలను ఆరబోసిన క్రేజీ బ్యూటీలు




'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కి ఇద్దరు కూతుళ్లు ఉన్న సంగతి తెలిసిందే. వారిలో జాన్వీ కపూర్, ఖుషీ కపూర్.. అయితే శ్రీదేవికి ఉన్న అతిలోకసుందరి అనే బిరుదు వీరిద్దరిలో ఎవరికి చెందుతుందనే సందేహం వచ్చినపుడు ఆల్‌రెడీ ఇండస్ట్రీలోకి వచ్చిన జాన్వీ కి అంకిత మిస్తే, ఇపుడు రెండో కూతురు ఖుషీని ఏమని పిలవాలంటే ఆమెను జూని యర్ స్వేర్ అతి లోక సుందరి అని పిల వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఆమేరకు ఆమెలో అంత అందం కన్పిస్తోందని అంటు న్నారు. ఇటీవల నీతా ముఖేష్, అంబానీ కల్చ రల్ సెంటర్ లాంచింగ్ వేడుకలో జాన్వీతోపాటు ఖుషీ చెలరేగిపోయింది.. వేదిక వద్ద ఇతర నట వారసు రాళ్లతో పోలిస్తే ఖుషీ తన అందచం దాలతో ఆకట్టుకుందనే కామెంట్లు విన్పించాయి. ఆమె తన అందాన్ని పదింతలు ఎలివేట్ చేసే డిజైనర్ లుక్‌తో ఖుషీ తళుక్కు మెరిసింది.. బంగారు ఛాయ ఛమ్కీల డిజైనర్ లెహంగాలో ఖుషీ ఎంతో అందంగా కన్పించింది. జాన్వీ కంటే ఎత్తులో అధికరంగా ఉన్న బ్యూటీ ఖుషీ స్ఫూరద్రూపం ఎంతో హాట్‌గా కన్పించింది.. ఆర్యన్‌ఖాన్, మహానా ఖాన్, అనన్యపాండే వంటి ఇతర భామాలతో పోటీపడుతూ అమ్మడు వేదిక వద్ద హైలెట్‌గా నిలిచింది.. కాగా ఎన్‌ఎంఎసిసి గాలాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీస్‌లో ఖుషీ పేరు ప్రముఖంగా విన్పించటం విశేషం. దేశపు అతి పెద్ద సాంస్కృతిక వేదిక అయిన నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్ సోషల్ మీడియాను అత్యంత ఆకర్షించిన సెలబ్రిటీ సిస్టర్స్‌గా జాన్వీ, ఖుషీ పేర్లు మార్మోగాయి.. రెండు రోజులపాటు జరిగిన ఈగ్రాండ్ ఈవెంట్‌కు హాలీవుడ్ సహా భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

## కూతురుతో కలిసి గ్లామర్‌షో

బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనదైన ముద్రవేసు కున్న నటి కాజోల్ మాజీ బ్యూటీగా బాలీవుడ్‌లో చాలా మంది స్టార్ హీరోలతో నటిం చింది.. తర్వాత అజయ్ దేవగన్‌ను ప్రేమించి పెళ్లిచేసు కుంది. పెళ్లి తర్వాత సినిమాలకు చాలా ఏళ్లపాటు గ్యాప్ ఇచ్చింది.. మరలా ఇపుడిపుడే నటిగా బిజీగా అయ్యే ప్రయత్నం చేస్తుంది.. కాగా కాజోల్ కూతురు నైషా కూడ టీనేజ్ లోకి వచ్చింది. కూతుళ్ల ను కూడ బాలీవుడ్ సెలబ్రిటీస్ హీరో యిన్లుగా ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా కాజోల్ కూతురుతో నైషాతో కలిసి ఒక ఫ్యాషన్ ఈవెంట్‌కు హాజరైంది.. అక్కడ తన కూతురుని మీడియాకు పరిచ యం చేసింది.. మోడర్ అవుట్‌ఫిట్ తో ఆకట్టుకుంది..




తల్లీకూ తుళ్ల కలిసి ఫొటోలకుపోజులు ఇస్తున్న వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.. ఈ వీడియోలో నౌషా ఒక్కసారి ఫొటోలకు ఫోజులు ఇచ్చింది.





# 'రావణాసుర' మామూలుగా ఉండదు: రవితేజ

రవితేజ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని అభిషేక్‌పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానపై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్, టీజర్‌తో ఇప్పటికే భారీ అంచనాలను పెంచేసింది.. హర్ష వర్ధన్, భీమ్స్ సిసిరోలియో ద్వయం సంగీతం అందిసున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. రవితేజ మాట్లాడుతూ, ఈచిత్రంతో అందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. రోజ్ డ్యాన్స్‌లను అందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. మేఘా, దక్ష కాంబినేషన్‌కి బ్రైట్ ఫ్యూచర్ ఉంటుందన్నారు. చాలా నమ్మకంగా ఉన్నామన్నారు. ఈసినిమా అందరినీ ఎంతగానో అలరిస్తుందని అన్నారు.. ఏప్రిల్ 7న విజల్స్ పడతాయన్నారు. యూనిట్ సభ్యులు, అన్నిశాఖలు సమిష్టిగా పనిచేశాయని అన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించి అందరికీ మంచి పేరు తెస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు.. సుధీర్ ఈచిత్రంతో నెక్స్ట్ లెవల కు వెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందని, చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నారు.. ఈచిత్రం మామూలుగా ఉండదని, సౌండ్ దద్దరిల్లుతుందన్నారు. జై సినిమా అని అన్నారు. దర్శకుడు సుధీర్‌వర్మ మాట్లాడుతూ, నా మొదటి చిత్రం స్వామిరారా తర్వాత నాకు వచ్చిన మొదటి ఫోన్‌కాల్ రవితేజగారిదే అన్నారు. అప్పటినుంచి ఆయనతో సినిమా చేయాలని అనుకున్నానని కానీ కుదరలేదని, ఇప్పటికీ ఆ కోరిక తీరిందన్నారు.. అద్భుతమైన కథ, ఇంత మంచి కథ డైరెక్టు చేయటానికి నన్ను ఎంచుకోవటం ఆనందంగా ఉందన్నారు. హీరోయిన్స్ అందరూ అద్భుతంగా చేశారన్నారు. సుశాంత్ మరో సర్‌ప్రైజ్ అన్నారు . ఆయన్నికొత్తగా చూపించానని భావిస్తున్నానని అన్నారు. శ్రీకాంత్ అద్భుతమైన కథ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సుశాంత్, నిర్మాత అభిషేక్ నామా, హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో, పూజిత,దక్ష,మేఘా ఆకాష్, వంశీ, ఎస్కేఎన్, సురేష్‌బాబు, గోపీచంద్ మలినేని, హను రాఘవపూడి, వివేక్ కూచిభొట్ల, హైపర్ ఆది, శ్రీకాంత్ విస్సా, కాసర్ల శ్యామ్ తదితరులు



## తైవాన్‌లోనూ షూటింగ్

'లోకనాయకుడు' కమల్‌హాసన్ మూవీ 'ఇండియన్2 ' చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.. ఇటీవలే వైజాగ్, చెన్నై షెడ్యూల్స్ కూడ పూర్తయ్యాయి. రెండు భారీ షెడ్యూల్స్ అయినా ఎక్కడా విరామం తీసుకోకుండా వాటిని పూర్తిచేసింది యూనిట్. ఇందుకు యూనిట్ రెయింబవళ్ల శ్రమించింది. కమల్‌హాసన్ సహా కీలక నటీనటులలపై కీలకసన్నివేశాలను చిత్రీకరించారు. ముఖ్యంగా వైజాగ్ షెడ్యూల్‌లో సేనాపతిపై చిత్రీకరించిన సన్నివేశాలు కర్షణగా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు.. అయితే తైవాన్ షెడ్యూల్ అంతకుమించిగా ఉండబోతుందని తెలుస్తోంది. ఇపుడు తైవాన్‌లో షూట్ ప్లాన్‌చేసినట్టు తెలిసింది.. కీలక యాక్షన్ సన్నివేశాలు కోసం యూనిట్ తైవాన్‌కు




వెళ్తున్నట్టు అధికారికంగా ప్రకటన చేశారు. ఇందులో కమల్, ఎస్‌జె సూర్యలపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఇవి ఎంతో నాచురల్‌గా ఉంటాయని, తైవాన్‌లోని కొన్ని ప్రత్యేకమైన లొకేషన్లలో అక్కడ లోకల్ ఫైటర్స్‌తో ఈసన్నివేశాల చిత్రీకరణ ఉంటుందని అంటున్నారు. సాధారణంగా ఇలాంటి నేపథ్యమున్నసినిమాల కోసం శంకర్ విదేశీ లొకేషన్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరు వీలైనంత వరకూ సెట్‌లోనే షూట్ చేస్తారు కానీ ఈసారి తైవాన్ వెళ్లటం వెనుక ఆసక్తికరమైన విషయాలు చాలానే కన్పిస్తున్నాయని అంటున్నారు. ఈ షెడ్యూల్‌తో దాదాపు చిత్రీకరణ పూర్తవుతుందని సమాచారం. ఆ తర్వాత పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభం కానున్నాయని తెలుస్తోంది.

## శింబు కొత్త సినిమా 'పత్తు తల'

క్రేజీ స్టార్ శింబు హీరోగా నటించిన సినిమా పత్తు తల... ఒబెలి ఎన్ కృష్ణ దర్శకత్వం వహించారు. రీసెంట్‌గా మార్చి 30న రిలీజ్ అయిన ఈచిత్రం శింబు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ రాబట్టుకుంది.. 2017లో కన్నడలో సూపర్‌హిట్ అయిన మఫ్తీ చిత్రానికి రీమేక్‌గా వచ్చింది.. శింబు గెటప్‌తో పాటు అద్భుతమైన నటనకు ప్రశంసలు దక్కాయి.. ఏజీ రావణన్ అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో ఆయన నటించారు. మామూలుగా శింబు సినిమాలంటే తమినాట ఫ్యాన్ షోస్ ఉంటాయి.. ఈచిత్రానికి ఫ్యాన్ షోస్ లేకపోయినా వర్కింగ్ డే అయినా రెగ్యులర్ రేట్స్‌తోనే ఆయన కెరీర్‌లోనే మోస్ట్ ఓపెనింగ్స్ తెచ్చుకుంది. ఈ మూవీ మొదటి రోజు 12.03 కోట్ల వసూళ్లు సాధించి సత్తా చాటింది... దీంతో ఇది కేవలం శింబు చరిష్మాతోనే సాధ్యమైందంటూ కోలీవుడ్ టాక్ రీమేక్ మూవీ అయినా తమిళ్‌తోపాటు జనరల్ ఆడియెన్స్‌కు కూడ కనెక్ట్ అయ్యేలా రూపొందించారు దర్శకుడు కృష్ణ.. అందుకు తగ్గట్టుగానే అద్భుతమైన రివ్యూస్ కూడ రావటంతో రెండో రోజు ఏకంగా



14 కోట్లు వసూలు బ్లాక్‌బస్టర్‌దిశగా దూసుకుపోతోందని మేకర్స్ తెలిపారు. గౌతమ్ కార్తీక్, ప్రియా భవానిశంకర్, అనుసితారా, గౌతమ్ మీనన్ ఇతర పాత్రల్లో నటించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. మొత్తంగా శింబుకు ఇది హ్యాట్రిక్ విజయంగా నిలిచింది..

## పిజ్జా తయారీ నేర్పించిన చెల్లెలు



స్టార్ హీరో రానా దగ్గుబాటి తన భార్య మిహికా బజాజ్ పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని వారి ఇంట్లో ఆమె కోసం క్యాండిల్ లైట్ పిజ్జా పార్టీని ఏర్పాటు చేసిన సంగతి విదితమే. అపుడు ఆర్డర్ చేసిన పిజ్జాలు డెలివరీ అయ్యాయి కానీ ఇపుడుఅలా కాదు. ఆయన తన సోదరి అశ్రిత (వెంకటేష్ కుమార్తె)తో కలిసి నేరుగా పిజ్జాలు లైవ్‌లో తయా రు చేశారు. పిజ్జా ఎలా తయారవు తుందో అన్నా చెల్లెళ్లు ఇద్దరూ వివరించిన తీరుఎంతగానో ఆకట్టుకుంది. తనకు ఛీజీ నాన్ వెజ్ పిజ్జా చాలా ఇష్టమని ఆశ్రిత అన్నయ్యతో చెప్పినతీరు ఫన్నీగా అన్పించింది.. రామానాయుడు నివాసం ఉన్న ఆ పాత ఇంట్లోకి కొంత గ్యాప్ తర్వాత రానా తన సోదరితో కలిసి అడుగుపెట్టారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

## సీనియర్ నటుడు 'కాస్ట్యూమ్స్'కృష్ణ కన్నుమూత

తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ కాస్ట్యూమ్స్ డిజైనర్, సీనియర్ నటుడు కృష్ణ కన్నుమూశారు.. 90,90ల్లో టాలీవుడ్‌లోని ఎందరో ఆర్టిస్టులకు ఆయన కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేశారు. వృద్ధాప్య సమస్యలతో చెన్నైలోని తన నివాసంలో ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం లక్కవరపు కోటలో జన్మించిన కాస్ట్యూమ్స్ కృష్ణ పలు సినిమాల్లో కూడ నటించారు. దివంగత దర్శకుడు కోడి రామకృష్ణ దర్శకత్వం వహించిన భారత్ బంద్‌తో ఆయన తన నట జీవితాన్ని ప్రారంభించారు.. కోడి రామకృష్ణ దర్శకత్వంలో వచ్చిన అనేక సినిమాల్లో కాస్ట్యూమ్స్ కృష్ణ నటించి ప్రశంసలు అందుకున్నారు. 'దేవుళ్లు', అల్లరి మొగుడు, పుట్టింటికి రా చెల్లి వంటి పలు సినిమాల్లో నెగెటివ్ రోల్స్‌లో నటించి మెప్పించారు.. విలన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా, తాతగా, తండ్రిగా అనే పాత్రలతో మెప్పించిన కాస్ట్యూమ్స్ కృష్ణ పెళ్లిపందిరితో నిర్మాతగా కూడ మారా రు.. తన కెరీర్‌లో 8 చిత్రాలను నిర్మించారు. కాస్ట్యూమ్ కృష్ణ కుటుం బానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తమ ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరంలోని లక్కవరపు కోటలో జన్మించిన కృష్ణ.. కోడి రామకృష్ణ దర్శకత్వం వహించిన భారత్ బంద్ చిత్రంతో తన నట జీవితాన్ని ప్రారంభించారు.. నటుడిగా మారక ముందే మాదాసు కృష్ణ ఆలియాస్ కాస్ట్యూమ్స్ కృష్ణ సినిమాలకు అసిస్టెంట్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు.. సీనియర్



ఎన్టీఆర్, అక్కినేని, చిరంజీవి, బాలకృష్ణ, మోహన్‌బాబు, వెంకటేషన, నాగార్జున వంటి స్టార్ హీరోలతో పాటు వాణిశ్రీ, జయసుధ, జయ ప్రద,శ్రీదేవి వంటి టాప్ హీరోయిన్లకు కాస్ట్యూమ్స్ అందించి అతి తక్కువ కాలంలోనే కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే నటనపై ఉన్న మక్కువ కారణంగా 1991లో భారత్ బంద్ చిత్రంలో విలన్‌గా అరంగేట్రం చేశారు.. ఆ తర్వాత మూడు దశాబ్దాల కెరీర్‌లో 100కిపైగా చిత్రాల్లో నటించారు.. తను తన ప్రత్యేకమైన నటనా శైలికి లాగ్ డెలివరీకి ప్రసిద్ధి చెందారు.. తెలుగు సినిమాకు కాస్ట్యూమ్స్ కృష్ణ అందించిన సహకారం ఎనలేనిది. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి దిగ్గజ నటుల ఎదుగుదలను చూసిన తెలుగు సినిమా స్వర్ణయుగంలో అతడు, పెళ్లాం చెబితే వినాలి, పోలీసు లాకప్, అల్లరి మొగుడు దేవుళ్లు, మా ఆయన బంగారం, విలన్, శాంభవి ఐపిఎస్, పుట్టింటికి రా చెల్లి వంటి చిత్రాల్లో గుర్తుండిపోయే పాత్రలు పోషించారు.. తన నటనా నైపుణ్యంతో పాటు కాస్ట్యూమ్స్ కృష్ణ నిర్మాతగా సుపరి చితుడు.. ఆయన తెలుగులో అనేక చిత్రాలను నిర్మించారు. అత్యం ప్రశంసలు పొందాయి.. విశిష్టమైన నటనాశైలి, డైలాగ్ డెలివరీ గురించి ఎక్కువమంది

## 'పరారీ' సక్సెస్‌మీట్

గాలి ప్రత్యూష సమర్పణలో శ్రీ శంకర్ ఆర్ట్స్ పతాకంపై యోగేశ్వర్, అతిధి జంటగా సాయి శివాజీ దర్శకత్వంలో, జివివి గిరి నిర్మించిన లవ్ అండ్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ పరారీ.. ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 30న విడుదలైంది.. ఈచిత్రం అన్ని థియేటర్లలో విజయవంతంగా




ప్రదర్శింప బడుతోంది. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. సీనియర్ నటుడు సుమన్ మాట్లాడుతూ, ఎంతో కష్టపడి నిర్మాత గిరి గారికి పరారి సినిమా హిట్ అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. యోగేష్ నటించిన ఈచిత్రం చాలా బాగుందన్నారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మేం ఊహించినదానికంటే అద్భుతమైన స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. నాతోపాటుచాలా మంది సీనియర్స్ నటించటం విశేషం అన్నారు. సస్పెన్స్‌థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం అందరికీ నచ్చుతోందన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత గిరి మాట్లాడుతూ, సుమన్‌గారు బ్యాక్‌బోన్‌గా ఉంటూ మాకు మంచి సహకారం అందించారని థాంక్స్ అన్నారు. మా అబ్బాయి నటించిన పరారీ చిత్రాన్ని చూసి ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో హీరో యోగేశ్వర్, మహిత్ నారాయణ, ప్రొడ్యూసర్ స్నేహితుడు పవన్ తదితరులు మాట్లాడారు.

# మౌనానికి కారణం ..



**కలుపుగోలుగా ఉంటూ,** చదువులో చురుకుగా కనిపించే పిల్లలు. కొన్ని రోజుల నుంచి ఫోన్‌కు దూరంగా, ఒంటరిగా, నిరుత్సాహంగా ఉంటే యుక్తవయసు లోకి అడుగుపెట్టే పిల్లల్లో ఈ లక్షణాలను తల్లిదండ్రులు గుర్తించాలి అంటు న్నారు. మానసిక నిపుణులు. ఫోన్, కంప్యూటర్ ఎక్కువగా వాడుతూ సైబర్‌క్రైమ్ బాధితులుగా పిల్లలుమారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇలా కాకుండా ఉండాలంటే..

**పర్యవేక్షణ...** బ్లాక్‌మెయిలింగ్, ఫేక్ న్యూస్, హెరాస్‌మెంట్, మార్ఫింగ్ వంటి వాటిలో పిల్లలు తేలికగా ఇరుక్కునే ప్రమా దం ఉంది. పిల్లలు కంప్యూటర్, ఫోన్ వినియోగిస్తుంటే పర్యవేక్షిస్తుండాలి. ఎక్కువ సేపు ఛాటింగ్ చేస్తుంటే వారించాలి. సైబర్‌క్రైం గురించి తెలియజెప్పాలి. దానివల్ల కలిగే నష్టాలపై అవగాహన ఇంటి నుంచే మొదలవ్వాలి.

**ఒత్తిడికి దూరంగా..** సైబర్‌క్రైం బాధితులైన పిల్లల్లో తీవ్ర ఆందోళన కనిపిస్తుంది. నిరుత్సాహంగా, నిత్యం ఒత్తిడిగా ఉన్నట్టు కనిపిస్తోంటే వారి భయాల్ని తెలుసుకోవడానికి తల్లిప్రయత్నించాలి. అనునయంగా సమాచారాన్ని సేకరించగలగాలి. దండించడం, బాధ పెట్టడం కాకుండా భరోసా అందించాలి. వారు చెప్పేది పూర్తిగా వినాలి. ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుందనే ధైర్యాన్ని పిల్లలకి ఇవ్వాలి. పోలీసులను సంప్రదించి దాంట్లోంచి బయటపడటానికి సమాయం పొందొచ్చు.

**ముందుగానే..** పిల్లలు వినియోగించే కంప్యూటర్ లేదా ఫోన్‌లో పాస్‌వర్డ్స్, యాంటీ వైరస్, యాంటీ స్పైవేర్, ఛైల్డ్‌లాక్ వంటివి పొందుపరచాలి. వాటినీ అప్‌డేట్ చేస్తుండాలి. పబ్లిక్ వైఫైను వాడద్దు. అవసరం లేనప్పుడు బ్లూటూత్, లొకేషన్ వంటివి డిజేబుల్ చేయాలి. అనవసర యాప్స్ డౌన్‌లోడ్ చేయవద్దు. సోషల్‌మీడియా వినియోగం పరిమితంగా ఉండాలి. ❑

# కళ్లకు.. అలంకరణ

**అందంగా కనిపించడానికి ముఖానికి వేసుకునే మేకప్ ఒక ఎత్తయితే, కళ్లను, అందంగా తీర్చిదిద్దగలగడం మరో ఎత్తు. ఈసారి ఈ మేకప్ మెలకువలు ప్రయత్నించి చూడండి.. మీ పని సులువుగా పూర్తవుతుంది అవేంటంటే..**

- కళ్లను అందంగా కనిపించేలా చేయాలంటే.. ముందు కనుబొమల తీరు చక్కగా ఉండాలి. మీ ముఖాకృతికి తగ్గట్లు వాటిని కత్తిరించుకుంటే.. కళ్లను విశాలంగా కనిపించేలా చేస్తాయి.
- మేకప్‌కి ముందు.. మాయిశ్చరైజర్ తప్పనిసరిగా రాయాలి. అపైన ప్రైమర్ వాడటం అస్సలు మరిచిపోవద్దు.. కళ్లకింద కన్సీలర్ వాడితే.. ఎక్కడైనా నల్లటి వలయాలు ఉన్నా చర్మ రంగులో కలిసిపోతాయి. అలంకరణ చేయడం సులువవుతుంది.
- కంటి చుట్టూ న్యూడ్ కలర్ బేస్ రాసి, వేసుకున్న దుస్తుల రంగుని బట్టి కంటి పై భాగంలో రెండు మూడు రంగుల షేడ్స్‌ని రెప్పలకు వాడొచ్చు. కనుబొమల కింది చర్మంపై లేతరంగు మేకప్‌ని వేసి ఐలైనర్ గీస్తే.. కళ్లు, పెద్దగా ప్రకాశవంతంగా కనిపిస్తాయి.
- కనురెప్పలు పలుచగా ఉంటే ఫాల్స్ ఐలాషెస్ వాడొచ్చు. అలా వాడటం ఇష్టం లేకపోతే మస్కారా రాసి కర్లింగ్ చేసినా బాగుంటాయి. అయితే, మస్కారాని ఒకేసారి దట్టంగా రాయొద్దు. రెండు విడతలుగా రాస్తే.. సరైన ఆకృతిలో కనిపిస్తాయి. ❑



# కోవా రవ్వ బర్ఫీ

**కావలసిన పదార్థాలు:** బొంబాయి రవ్వ-అరకప్పు, పచ్చి కోవా - అరకప్పు, పాలు - అరకప్పు, పంచదార- అర కప్పు, యాలకులపొడి - అర టీస్పూన్, నెయ్యి-పావు కప్పు, కుంకుమ పువ్వు-చిటికెడు



**తయారీ విధానం:**

ముందుగా పాలు వేడి చేసుకోవాలి. రెండు స్పూన్ల వేడి పాలలో కుం కుమ పువ్వును నానబెట్టాలి. నెయ్యి వేడి చేయాలి. తర్వాత. అందులో రవ్వ వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించి తీసి పక్కన పెట్టాలి. అదే మూకుడులో కోవా, పాలు పోసి కోవా కరిగేంత వరకు కలబెట్టాలి. ఇందులో చక్కెర కూడా వేసికరిగేంత వరకు తిప్పాలి. ముందుగా వేయించిన పెట్టుకున్న రవ్వ, నానబెట్టిన కుంకుమ పువ్వు, యాలకుల పొడి జత ఏయాలి. ఈ మిశ్రమం దగ్గర పడేవరకు కలపాలి. మిశ్రమం అంచులు విడుస్తున్న ప్పుడు స్టవ్ ఆఫ్ చేయాలి. నెయ్యి రాసిన పళ్లెంలో పోసుకుని.. తరిగిన డ్రైఫ్రూట్స్ కు వాటిపై చల్లి సిల్వర్ ఫాయిల్‌తో అలంకరించు కోవాలి. కొద్దిగా చల్లారకా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ❑

# ప్లాస్టిక్ టీ కప్పులకు ప్రత్యామ్నాయంగా..



**ప్లాస్టిక్ దీనివల్ల పలు అనారోగ్యా లు తలెత్తుతున్నప్పటికీ, దీని వాడకాన్ని పూర్తిగా మానలేక పోతున్నాం. తన భర్త విషయం లోనూ ఇలాంటి సమస్యల్నే ఎదుర్కొ న్నారు విశాఖపట్నానికి చెందిన తమ్మినేని జయలక్ష్మి. ఆయనలా మరెవరూ బాధపడ కూడదన్న ఆలోచనతో ప్లాస్టిక్‌కు ప్రయత్నామ్నాయ మార్గాన్ని అన్వేషించారామె. ఇదే ఎడిబుల్ టీకప్స్ వ్యాపారానికి నాంది పలికింది. ఆరోగ్యకరమైన పదార్థాలతో తినే టీకప్పులు తయారుచేస్తూ.. ఓవైపు పేపర్ కప్పుల కు ప్రత్యామ్నాయం చూపుతూనే.. మరోవైపు పలువురికి ఉపాధినీ కల్పిస్తున్నా రామె. 'కష్టపడుతూనే ఎదగడానికి ఇష్టపడతా'నంటోన్న జయలక్ష్మి తన వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం.**

నేను పుట్టి పెరిగింది శ్రీకాకుళం జిల్లా దూసి గ్రామంలో! ఇంటర్మీడియట్ చదివేటప్పుడే నాకు పెళ్లైంది. మావారు శ్రీనివాసరావు. వివాహం తర్వాత విశాఖపట్నంలో స్థిరపడ్డాం. చిన్న వయసులో పెళ్లైనా.. నా భర్త ప్రోత్సా మంతో చదువుకున్నా. ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ఎంఎ తెలుగు, గీతం యూనివర్సిటీ నుంచి ఎంఎ ఇంగ్లీష్ పూర్తిచేశాను. ఆపై బిఇడి చేసి.. ఏడాదిన్నర స్థానిక ప్రైవేట్ స్కూల్లో తెలుగు టీచర్‌గా పనిచేశా.

**అది కఠిన సమయం !....** సరిగ్గా పదేళ్ల క్రితం మావారికి పొట్ట సంబంధిత వ్యాధి వచ్చింది. ఎలాంటి దురలవాట్లు లేని తనకు ఇలాంటి సమస్యేంటని ఆశ్చర్యపోయాం. శారీరకంగా, మానసికంగా రోజురోజుకీ కుంగదీస్తోన్న ఈ సమస్య మూలాలేంటో తెలుసుకోవడానికి ఎన్నో ఆస్పత్రులు తిరిగాం.. మరెన్నో పరీక్షలు చేయించాం.. అయినా సమస్య అంతుచిక్కలేదు. ఆఖరికి.. బయటి ఫుడ్ తినేటప్పుడు ఉపయోగించే పేపర్ కప్స్/బౌల్స్‌లోని ప్లాస్టిక్ అవశేషాలు పొట్టలోకి చేరి గడ్డకట్టుకుపోయాయని, తద్వారా తలెత్తిన ఇన్ఫెక్షనే ఈ వ్యాధికి దారితీసిందని ఓ డాక్టర్ చెప్పడంతో అసలు విషయం అర్థమైంది. దాంతో అత్యవసరంగా ఆపరేషన్ చేసి ప్లాస్టిక్ అవశేషాల్ని తొలగించడంతో గండం గట్టెక్కింది. అయితే సరిగ్గా అది కరోనా సమయం కావడంతో నా ఉద్యోగం పోయింది. మరోవైపు ఆపరేషన్‌తో మావారు ఆరు నెలలు మంచానికే పరిమితం కావాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబ పోషణ, ముగ్గురు పిల్లల చదువుకు సంబంధించిన బాధ్యతలు నాపైనే పడ్డాయి. ఈ క్రమంలో ఉద్యోగం కంటే. లాభమో, నష్టమో వ్యాపారమే ప్రారంభించాలనుకున్నా. **'వ్యాపారం అవసరమా'? అన్నారు !** అయితే ఓసారి ఇంటర్నెట్‌లో టీలు-వాటిలో ఉన్న రకాల గురించి వెతుకుతున్నా. ఈ క్రమలోనే బిస్కట్ కప్ నా కంట పడింది. ఈ కాన్సెప్ట్ కొత్తగా అనిపించింది. ఇంకాస్త లోతుగా వెతికితే.. ఈ వ్యాపారం మన తెలుగు రాష్ట్రాల్లోనూ తక్కువేనన్న విషయం అర్థమైంది. పైగా మార్కెట్లో దొరికే కప్స్ మైదాతో తయారవుతున్నాయన్న విషయం తెలుసుకున్నా. ఇది ఆరోగ్యానికి మంచిది కాదని, దీనికి ప్రత్యామ్నాయంగా ఆరోగ్యకరమైన పదార్థాలతో ఎడిబుల్ టీకప్స్ తయారుచేస్తే బాగుంటుందనిపించింది. ఇదే 2020 లో 'టీ బైట్-స్ట్ సిప్ అండ్ బైట్' వ్యాపారానికి దారితీసింది.



అయితే ప్రారంభంలో చాలామంది నా వ్యాపార ఆలోచనను వ్యతిరేకించారు. 'అసలే ఆర్థిక కష్టాల్లో ఉన్నావు. ఈ సమయంలో వ్యాపారం ప్రారంభించడం అవసరమా? ఇందులో నష్టాలొస్తే భరించగలవా?' అంటూ నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. ముందు ప్రయత్నిస్తే కదా.. అందులో రాణించగలనా? లేదా? అన్నది అర్థమవుతుంది. అందుకే ఏదేమైనా భరించడానికి సిద్ధంగా ఉన్నానన్న దైర్యంతోనే ముందుకు సాగాను.

**ఈ పదార్థాలతో....** మా ఎడిబుల్ టీకప్పు తయారీ కోసం రాగి పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, చక్కెర.. వంటి పదార్థాలు వాడతాం వీటిని ముద్దగా కలిపి.. అచ్చు యంత్రాలతో కప్స్ తయారుచేస్తున్నాం. చాక్లెట్, యాలకులు, మామిడి, స్ట్రాబెర్రీ, వెనీలా.. వంటి ఫ్లేవర్స్‌లో తయారయ్యే ఈ కప్పుల్ని.. టీ, కాఫీ, ఐస్‌క్రీమ్, మిల్క్‌షేక్స్, ఇలా వేటికైనా ఉపయోగించచ్చు. అలాగే మా కప్పులో ఎంత వేడి పానీయం పోసినా అరగంట పాటు మెత్తబడకుండా ఉంటుంది. ప్రస్తుతం మా వద్ద 80 ఎంఎల్ (దర రూ.3.50), 60 ఎంఎల్ (ధర రూ.2.50).. పరిమాణాల్లో కప్పులుతయారవుతున్నాయి. వీటిని గాలి తగలకుండా కాటన్ బాక్స్‌లో భద్రపరిస్తే సుమారు 8 నెలల పాటు నిల్వ ఉంటాయి. ప్రస్తుతం రోజుకు 3-4 వేల టీకప్స్ తయారుచేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, చెన్నై, గుజరాత్ ,ఛత్తీస్‌గఢ్, ముంబయి.. వంటి రాష్ట్రాలతో పాటు అబుదాబి, జర్మనీ.. వంటి దేశాల్లోని రెస్టరంట్ల నుంచీ మాకు ఆర్డర్లొస్తున్నాయి. ఇలా టీకప్పులతో పాటు ఈ వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి వీటిని తయారుచేసే మెషినరీని కూడా సప్లై చేస్తున్నాం.

**విస్తరణ దిశగా....** ఎడిబుల్ టీకప్స్ తయారీలో ఆరోగ్యకరమైన పదార్థాలు వాడడం, చక్కటి నాణ్యతా ప్రమాణాలు పాటించడం, అందుబాటు ధరల్లో అందించడం, ఆకర్షణీయమైన-సహజసిద్ధమైన ప్యాకింగ్.. ఇలా చాలా విషయాల్లో కస్టమర్లను ఆకట్టుకోగలుగుతున్నాం. ఒకవేళ ఇతర ప్రాంతాలకు పంపిణీ చేసేటప్పుడు కప్పులు డ్యామేజ్ అయినా వాటిని రీప్లేస్ ఎసి.. ఆ ఖర్చునూ మేమే భరిస్తాం. ఇక భవిష్యత్తులో మా వ్యాపార విస్తరణలో భాగంగా.. పండ్ల రసాల కోసం 110 ఎంఎల్ పరిమాణంలో ఉండే కప్పుల్ని తీసుకురాబోతున్నాం. అలాగే ఎడిబుల్ చాట్ బౌల్స్ తయారుచేయాలన్న ఆలోచన కూడా ఉంది. మరోవైపు గోధుమపిండి, నెయ్యి.. వంటి పదార్థాలతో కొత్త కప్పుల తయారీకి శ్రీకారం చుట్టాలనుకుంటున్నాం. స్థానిక కళాశాలలు, సంస్థల నుంచి (ఉత్తమ మహిళ', ఉత్తమ వ్యాపారవేత్త'.. వంటి అవార్డులూ అందుకున్నా.

**కష్టపడితేనే ఎదగగలం !......** ఆడవాళ్లు వ్యాపారంలో రాణించడం కష్టమనుకుంటారు చాలా మంది. కష్టమో, నష్టమో.. ప్రయత్నించి చూస్తే గానీ తెలియదన్నది నేను నమ్మే సిద్ధాంతం. ఏ రంగమైనా కష్టపడితేనే ఎదగగలం. దీనికి తోడు పని పట్ల అంకితభావం, పట్టుదల, స్వీయ నమ్మకం, ఓపిక చాలా ముఖ్యం. పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. ఆ పాఠాల్ని అనుభవాలుగా మలచుకోవాలి. ❑

## చెలి చిట్కా

నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మెరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకుండా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ ఆయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూచండి. ❑

# పండ్లలో పూలగుత్తులు..





గది మధ్యలో టేబుల్‌పై కమలా, స్ట్రాబెర్రీ, అనాస, అరటి పండ్లతోపాటు చామంతి, గులాబీలు పలకరిస్తే చాలు. మనసంతా ఆహ్లాదంగా మారుతుంది కదూ! అలా సందడి చేస్తున్నవే ఈ రెడీమేడ్ ఫ్రూట్స్ ఫ్లవర్‌వాజ్‌లు. అలాగే.. తాజా పూల అందాలతో కలిసి పండ్ల పరిమళాన్ని ఆస్వాదించేలా సహజసిద్ధమైన అనాస, పుచ్చకాయ, నిమ్మ, గుమ్మడిపండ్లలోనూ పూలను నింపి ఇంటి అందాన్ని రెట్టింపు చేసుకోవచ్చు. ఓసారి ప్రయత్నించి చూడండి. మీ ఇల్లూ.. పరిమళభరితమవుతుంది.



















# పంచదారతో సౌందర్య సంరక్షణ



ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్యం పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. మరి అది ఎలాగో చూద్దాం రండి..

**లేలేత అధరాలకు ...** సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు పెదవులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి.



అయితే ఈ చిట్కా ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.

**ఎసెన్షియల్ ఆయిల్‌తో...** చర్మం పొడిబారి నిర్జీవం గా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చి ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది.


**వృద్ధాప్య ఛాయలు రానీయకుండా....** చర్మం ముడతలు పడటం, సన్నని గీతలు కనిపించడం.. వంటి లక్షణాల ద్వారానే వయసు పైబుతోందన్న విషయం పైకి తెలుస్తుంది. చక్కెరని ఉపయోగించడం వల్ల చర్మం ముడతలు పడకుండా కాపాడుకోవచ్చు. అలాగే చక్కెర సన్నని గీతలు కూడా కనిపించకుండా చేస్తుంది. దీని కోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో నిమ్మరసం వేసి ముఖానికి రాసుకోవాలి. ఆరిన తర్వాత తడి గుడ్డతో తుడుచుకోవాలి. ఇది సూర్యరశ్మిలో ఎక్కువ సమయం ఉండటం వల్ల ఎదురయ్యే ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడ చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

**మేనిఛాయ కోసం....** చర్మం రంగుని పెంచుకోవానలుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.



# ముడి బియ్యంలో పోషకాలు పుష్కలం

**ఈ మధ్య కాలంలో ప్రకృతి వైద్య నిపుణులు వినియోగంపై ఈ బియంపై ఎక్కువ అవగాహన కలిగిస్తున్నారు. ముడి బియ్యంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇందులో ఏ మేరకు నిజముందో తెలుసుకుందాం.**



ఉదాహరణకు 100 గ్రాముల ముడి బియ్యం తీసుకుంటే 1.8గ్రాముల ఫైబర్ లభిస్తుంది. అదేవిధంగా తెల్ల బియ్యాన్ని పాలిష్ చేయడం వల్ల కేవలం 0.4గ్రాముల ఫైబర్ మాత్రమే లభిస్తుంది. తెల్ల బియ్యం నిరంతరం తీసుకుంటే శరీరానికి అందాల్సిన పోషకాలు అందకపోషకాహార లోపాలు ఏర్పడే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ఇక ముడి బియ్యంలో అధిక శాతం యాంటి న్యూట్ర యెంట్స్, ఫైటిక్ యాసిడ్, ఆర్సెనిక్‌లు (విషరసాయనం) ఉంటాయి. ఎక్కువ శాతం ముడి బియ్యాన్ని తీసుకోవడంతో యాంటీ న్యూట్రి యెంట్స్ వల్ల శరీరంలో పోషకాలను గ్రహించే సామర్థ్యం తగ్గు తుంది. శరీర నిర్మా ణానికి ఉపయోగపడే ఖనిజ లవణాలకు ఇబ్బందులు కలిగిస్తాయి. అధికంగా ముడి బియ్యం తీసుకోవడం వల్ల ఆర్సెనిక్ విషరసాయనం ముప్పు ఉంటుంది. మన శరీరంలో అధికంగా ఆర్సెనిక్ చేరడం వల్ల క్యాన్సర్, టైప్ 2 డయాబెటిస్ తదితర జబ్బులు వస్తాయి. మితం గా తినడమే శ్రేయస్క రమని డాక్టర్లు చెబుతున్నారు. మితంగా ముడి బియ్యం తినడం వల్ల బోలెడన్ని లాభాలు ఉంటాయి. ముడిబియ్యం వల్ల హెచ్‌డిఎల్ (మంచికొలెస్ట్రాల్) పెరిగి శరీరంలో పేరుకున్న ఎడు కొలెస్ట్రాల్ (కొవ్వు)ను తగ్గిస్తుంది. మరోవైపు మితంగా తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కాగా బరువు తగ్గా లను కునేవారు తెల్లబియ్యం కంటే ముడి బియ్య మే బెటర్. బిఎమ్‌ఐ (ఎత్తుకు కావాల్సిన బరువు) పాటిం చాలను కునే వారికి ముడి బియ్యా ని ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరం. ❑

# మృత్యు రహస్యం

**వేదాలు, ఉపనిషత్తులు,** పురాణేతిహాసాలు మన వారసత్వ సంపదలో భాగం.

కఠోపనిషత్తులో.. ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవతు బుద్ధింతు సారథిం విద్ధి శరీరం రథమేవతు బుద్ధింతు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ అనే శ్లోకానికి శరీరం రథం. ఆత్మ అందులో ప్రయాణిస్తోంది. బుద్ధి సారథి. అంటే రథాన్ని నడిపేది. ఇంద్రియాలు. మనసు పగ్గం. అది స్వాధీనంలో ఉంటేనే ఇంద్రియాలనే గుర్రాలు అధీనంలో ఉంటాయి. విజ్ఞానం, విచక్షణలతో మనసును అదుపులో ఉంచుకున్నప్పుడే సన్మార్గంలో పయనిస్తారనేది భావం. మనకు శ్రేయామార్గం, ప్రేయోమార్గం అంటూ రెండు దారులు న్నాయి. మొదటిది ముక్తి సాధనం. రెండోది ప్రాపంచిక సుఖాలకు చెందింది. బుద్ధిమంతులు మనసును నిగ్రహించి శ్రేయోమార్గం, ప్రేయోమార్గం అంటూ రెండు దారులున్నాయి. మొదటిది ముక్తి సాధనం. రెండోది ప్రాపంచిక సుఖాలకు చెందింది. బుద్ధివంతులు మనసును నిగ్రహించి శ్రేయామార్గం ఎంచుకుంటే మందబుద్ధులు సుఖాలకు వశులై రెండో మార్గం ఎంచుకుంటారు. అందుకే బుద్ధి వంతుడు సత్కర్మలు ఆచరించి మరణానంతరతం భగవంతుణ్ణి చేరుకుంటారు. ఇలలో శాశ్వత కీర్తి సంపాదించి మార్గదర్శకులవుతారు. ఇది యముడు నచికేతుడికి బోధించిన మృత్యు రహస్యం మృత్యువు తర్వాత ఏం మిగులుతుంది, ఏమవుతుంది అనేది మన మనసులో మెదిలే ప్రశ్న. దీనికి సమాధానం మృత్యు దేవత అయిన యముడే చెప్పడం కఠోపనిషత్తు ప్రత్యేకత. ❑



ఆధ్యాత్మికం

ఆట



# తొలిమ్యాచ్‌లోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి

## 72 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ విక్టరీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమితో ప్రారంభించింది. ఉప్పల్‌స్టేడియంలో ఆదివారంజరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌రాయల్స్ 72 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అత్యంత అవమానకర స్థితిలో ఆరెంజ్ ఆర్మీ ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్ల నష్టానికి 203 పరుగులుచేయగా ఛేదనలో హైదరాబాద్ తడబడి చివరకు ఎనిమిది వికెట్ల నష్టానికి 131 పరుగులు మాత్రమేచేసింది. 204 పరుగుల ఛేదనలో ఆరంభంనుంచే హైదరాబాద్‌కి వరుసగా ఎదురు దెబ్బలు తగిలాయి. మొదటి ఓవర్‌వేసిన ట్రెంట్‌బౌల్ట్ వరుసగా ఓపెనర్ అభిషేక్‌శర్మ, మూడోనెంబరు రాహుల్‌త్రిపాఠిని డకౌట్‌గా పెవిలియన్‌కు పంపించాడు. అయితే మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్ 33 బంతుల్లో మూడు ఫోర్లతో 27 పరుగులుచేసి క్రీజులో నిలిచినా దూకుడులేదు. మరోవైపు వికెట్లు పతనం కూడా తగ్గలేదు. భారీ అంచనాల నడుమ మ్యాచ్ ఆడిన హ్యారీబ్రూక్ 13 పరుగులకే పరిమితం అయ్యాడు. 21 బంతుల్లో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. వాషింగ్టన్‌సుందర్ ఒకేఒక్కపరుగుచేస్తే గ్లెన్‌ఫిలిప్స్ ఎనిమిది పరుగులతోనే తేలిపోయారు. దాంతో బంతులు,పరుగులమధ్య అంతరం భారీగాపెరిగింది. చివరిలో కాసేపు క్రీజులో నిలిచిన ఆదిల్‌రషీద్ 18 పరుగులుచేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ అబ్దుల్‌సమద్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉమ్రాన్ మాలిక్ 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వికెట్ల పతనాన్ని ఒకవిధంగా వీరిద్దరే అడ్డుకోగలిగారు. రాజస్థాన్ బౌలర్లలో స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ నాలుగు వికెట్లు తీయగా ట్రెంట్ బౌల్ట్ రెండు,జేసన్ హోల్డర్, అశ్విన్‌చెరోవికెట్‌తీసారు. అంతకుముందురాజస్థాన్ ఓపెనర్లు జోస్ బట్లర్ 54పరుగులుచేసాడు. 22 బంతుల్లో ఏడు ఫోర్లు మూడుసిక్స్‌లు కూడా సాధించాడు. యశస్విజైస్వాల్ 54పరుగులుచేసాడు. 37 బంతుల్లో తొమ్మిదిఫోర్లుచేసాడు. అలాగే కెప్టెన్ సంజుశాంసన్ 55పరుగులుచేసి అర్ధశతకాలు బాదడంతో రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్లనష్టానికి 203 పరుగులుచేసింది. హైదరాబాద్ బౌలర్లలో నటరాజన్, ఫరూః చెరోరెండు వికెట్లు తీసారు. ఉమ్రాన్ మాలిక్ మరో వికెట్‌తీసాడు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జోస్‌బట్లర్ నిలిచాడు.

# సన్‌రైజర్స్ డగౌట్‌లో మెరిసిన కావ్యమారన్!



**హైదరాబాద్:** ఉప్పలవేదికగా జరిగిన రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ జట్టు ఓనర్ కావ్య మారన్‌తళుక్కుమని మెరిసింది. సన్‌రైజర్స్ డగౌట్‌లో తెల్లటి దుస్తుల్లో మెరిసిన ఆమె సన్‌గ్లాసెస్‌ధరించి బాలివుడ్ హీరోయిన్‌ను తల పించింది. మ్యాచ్‌లో ఆటతీరును పరికిస్తున్న కావ్యమారన్ హావభావాలతోకూడిన ఫోటోలు ఇపుడు నెట్టింట వైరల్ అయ్యాయి. తమజట్టు బౌలర్ల చెత్త బౌలింగ్‌పై కావ్యమారన్ బాధ పడటం కూడా అభిమానులు తట్టుకోలేక పోతున్నారు.

కావ్యమారన్‌కోసమైనా మెరుగైన ప్రదర్శన చేయాలని ట్వీట్లు చేసారు. కావ్యబాధపడటం చూస్తుంటేమనసు బాధేస్తోందని, నవ్వేలా ఆడాలని సన్‌రైజర్స్ టీమ్‌ను రిక్వెస్ట్‌చేస్తు ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. టీమ్ ఆటతీరుకంటే కావ్యమారన్ ఇచ్చే హావభావాలు ఆమె అందానికి కోట్లసంఖ్యలో అభిమానులు న్నారు. సౌతాఫ్రికా టి20 లీగ్‌లోకూడా ఇదే విషయం స్పష్టం అయింది. ఓఅభిమాని ఏకంగా తనను పెళ్లిచేసుకోవాలని కావ్యమారన్‌ను ప్రపోజ్‌చేసాడు. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సం దడిచేసిన కావ్య ఐపిఎల్ 2023 సీజన్ తొలి మ్యాచ్‌కు కూడా హాజరయి సందడిచేసింది.



# పేసర్ మాలిక్ దెబ్బకు పల్టీలు కొట్టిన స్టంప్!

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023లో ఆరెంజ్ ఆర్మీ పేసర్‌ఉమ్రాన్ మాలిక్ బోణీ అదిరిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గంటకు సగటున 145 కిలోమీటర్ల వేగంతో బంతులు వేసిన ఉమ్రాన్ మాలిక్ ఒక వికెట్‌కూడా తీసాడు. కానీ ఆతనితో కేవలం మూడు ఓవర్లు మాత్రమే హైదరాబాద్ కెప్టెన్ భువనేశ్వర్ ఆడించాడు. వేసిన ఆ మూడు ఓవర్లలో 32పరుగులిచ్చిన ఈ కాశ్మీరీ పేసర్ దేవదత్ పడిక్కల్ వికెట్‌తీసాడు. ఇన్నింగ్స్ 15వ ఓవర్‌వేసిన ఉమ్రాన్‌మాలిక్ మొదటి బంతినే గంటకు 149.3 వేగంతో విసిరాడు. వికెట్లపైకి దూసుకొచ్చిన ఆ బంతిని అడ్డుకునేందుకు పడిక్కల్‌యత్నించినా లాభంలేకపోయింది. ఆతని బ్యాట్‌కి దొరకని బంతి వేగంగా వెళ్లి ఆఫ్‌స్టంప్‌ను తాకింది. దెబ్బకు గాల్లోకి ఎగిరిన స్టంప్ పల్టీలు కొడుతూ స్లిప్‌లో పడింది. ఈ వికెట్‌ను మాలిక్ ఎంతో ఎంజాయ్‌చేసాడు. మ్యాచ్ ఆరంభంలోనే రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లకు ఉమ్రాన్ టార్గెట్ అయ్యాడు.

# భారత్‌క్రికెట్ దిగ్గజం సలీమ్ దురాని కన్నుమూత



**ముంబయి:** టీమిండియా క్రికెట్ దిగ్గజం సలీమ్ దురాని కన్నుమూసారు. అనారోగ్య కారణలతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో తన సోదరుడు జహంగీర్‌దురానీతో సలీమ్ ఉంటున్నారు. తొడ ఎముక విరగడంతో ఈఏడాది జనవరిలోనే శస్త్రచికిత్స జరిగింది. అయితే ఇటీవల కేన్సర్ బారినపడటంతో పరిస్థితి విషమంగా మారింది. ఆదివారం కన్నుమూఇసారు. కాబూల్‌లో 1934లో పుట్టిన సలీమ్ 1960నుంచి 1973 వరకూ భారత్ తరపున టెస్ట్‌మ్యాచ్‌లు ఆడారు. 29 టెస్టులు ఆడి 59 ఇన్నింగ్స్‌లో ఒక సెంచరీ, ఏడు అర్ధ శతకాలతో 1202 పరుగులుచేసాడు. 1961:62 సీజన్‌లో ఇంగ్లండ్‌ను ఐదు టెస్టుల సిరీస్‌లో 2:0తేడాతో భారత్ ఓడించడంతో సలీమ్‌దురాని కీలకపాత్రపోషించాడు. తన ఆటతోనే కాకుండా డ్రెస్సింగ్ స్టైల్, ఆడంబరమైన జీవనశైలితో ప్రత్యేకఆకర్షణగానిలిచాడు. ఆఫ్ఘన్‌లోజన్మించిభారత్‌లో టెస్టుక్రికెట్ ఆడిన ఏకైక ఆటగాడు సలీమ్‌దురాని. టీమిండియ ఆమాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.



# చెలరేగిన రాజస్థాన్ టాపార్డర్

## ముగ్గురు బ్యాటర్లు మూడు అర్ధశతకాలు

**హైదరాబాద్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన రాజస్థాన్‌రాయల్స్ మ్యాచ్‌లో ఆరార్ జట్టు టాపార్డర్ చెలరేగింది. ఈమ్యాచ్‌లో జోస్ బట్లర్ 22 బంతుల్లో ఏడు ఫోర్లతో 54పరుగులుచేసాడు. యశస్విజైస్వాల్ 37 బంతుల్లో తొమ్మిది ఫోర్లతో 54పరుగులుచేసాడు. కెప్టెన్ సంజుశాంసన్ 32 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 55 పరుగులుచేసి ముగ్గురూ అర్ధశతకాలు బాదడంతో టాస్‌ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్లనష్టానికి 203 పరుగులతో విజయం సాధించింది. యశస్విజైస్వాల్, జోస్‌బట్లర్లుఆకాశమే హద్దుగా చెలరేగారు. కెప్టెన్ భువీ బౌలింగ్‌లో సిక్స్‌తో గేర్‌మార్చి ఆ తర్వాత నటరాజన్‌కి ఒకే ఓవర్‌లో నాలుగుఫోర్లు, వాషింగ్టన్‌సుందర్‌కి ఒకే ఓవర్‌లో రెండు సిక్సర్లు, ఒకఫోర్, ఫరూః ఓవర్‌లో మూడు ఫోర్లు బాదేశాడు. ఈ క్రమంలో 20 బంతుల్లోనే 50 పరుగులుచేసిన బట్లర్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో ఔట్ అయ్యాడు. అయినా కూడా ఆరు ఓవర్లకే రాజస్థాన్ వికెట్‌నష్టానికి 85 పరుగులుచేసింది. జోస్‌బట్లర్ తర్వా తస్కోరు బోర్డుబాధ్యతను కెప్టెన్ సంజు తీసుకున్నాడు. యశస్విజైస్వాల్‌తోకలిసి వ్యూహాత్మకంగా ఆడిన సంజు పేసర్‌ఉమ్రాన్‌మాలిక్ టార్గెట్‌గా భారీ షాట్లు ఆడాడు. ఈక్రమంలో రెండో వికెట్‌కి ఈ జోడి 54 పరుగులు భాగస్వామ్యం తెచ్చింది. సంజుశాంసన్, జైస్వాల్ అర్ధసెంచరీలతర్వాత వికెట్లు నష్టపోయారు. తర్వాత బ్యాటింగ్‌కి వచ్చిన దేవదత్‌పడిక్కల్ రెండు,రియాన్‌పరాగ్ ఏడుపరుగులతో తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. చివరిలో సిమ్రాన్ హెట్‌మెయిర్ 22పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌కు విజయం తెచ్చాడు.

# ప్లే ఆఫ్స్‌చేరడమే మాలక్ష్యం..ఆర్సీబీ కెప్టెన్

## మంచి క్రికెట్ ఆడితే గెలుపుతథ్యం: రోహిత్



**బెంగళూరు:** ఐపిఎల్ 2023సీజన్‌లోముంబయి ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆర్సీబీ టాస్‌గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. డ్యూప్రభావం నేపథ్యంలో ఛేజింగ్‌కు మొగ్గుచూపించినట్లు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ తెలిపాడు. తనతోపాటు బ్రేస్‌వెల్, మ్యాక్స్‌వెల్, టోప్లీ విదేశీ ఆటగాళ్లుగా బరిలోకి వస్తున్నారన్నాడు. ఆలా రోజుల తర్వాత హోంగ్రౌండ్‌లో ఆడుతుండటం ఉత్సాహంగా ఉందని తెలిపాడు. తమ మొదటి లక్ష్యం ప్లే ఆఫ్స్ చేరడమేనని డుప్లెసిస్ అన్నాడు. టార్గెట్‌దిశగా ముందుకు సాగుతామన్నాడు. టాస్‌గెలిచినా బ్యాటింగ్ ఎంచుకుంటానని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. కొత్తరూల్స్ నేపథ్యంలో జట్లన్నీ ఛేజింగ్‌వైపే ఉన్నాయని, మంచి క్రికెట్ ఆడితే గెలుపు తథ్యమన్నాడు. టిమ్‌డేవిడ్, కామెరూన్‌గ్రీన్, జోఫ్రా ఆర్చర్, జాసన్ బెహండార్ఫ్‌లు విదేశీ ఆటగాళ్లుగా ఉన్నారని రోహిత్‌వెల్లడించాడు.

# రెపోరేట్లు మరోసారి పెరిగితే కష్టమే: 'క్రెడాయ్' !

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇళ్ల రుణాలపై వడ్డీరేట్లు రికార్డుస్థాయికి చేరాయి. ఇప్పుడిప్పుడే కరోనా వల్ల ఏర్పడిన ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కే సామాన్యులకు వడ్డీరేట్ల భారంతో సొంత ఇళ్ల విషయంలో వెనకడుగు వేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రుణాలు తీసుకున్న వారు



పెరిగిన నెలవారీ ఇఎంఐ చెల్లింపుల కోసం ఎక్కువ వెచ్చిస్తున్నారు. గతేడాది నుంచి అధిక ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ పరిణామాలు, మాంద్యం ఆందోళనల మధ్య భారతీయ రిజర్వ్ బ్యాంకు వరుస సమావేశాల్లో కీలక వడ్డీరేట్లను పెంచింది. 2022 మే నుంచి ఇప్పటి వరకు 250 బేసిస్ పాయింట్లు పెరగడంతో కీలక రెపో రేటు 6.50 శాతానికి చేరింది. తాజాగా వచ్చే నెల జరగబోయే ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన (ఎంపిసి) సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరిగే పాలసీ సమావేశంలో కీలక రేటును పెంచవద్దని రియల్టర్ల సంఘం క్రెడాయ్ ఆర్‌బిఐని అభ్యర్థించింది. మరో పెంపు నిర్ణయం తీసుకోవడం వల్ల బిల్డర్లు, ప్రజలు రుణ ఖర్చులను భరించలేదని క్రెడాయ్ అభిప్రాయపడింది. తద్వారా దేశవ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలపై ప్రభావం తీవ్రంగా ఉంటుంది. క్రెడాయ్ పెంపు వల్ల ఎదురయ్యే, సవాళ్లను ఆర్‌బిఐకి వివరిస్తూ, ఇప్పటికే డెవలపర్లు ఆర్థిక సవాళ్లను, ఇల్ల అమ్మకాల్లో క్షీణతను చూస్తున్నారు. గడచిన యేడాది కాలంలో రెపో రేటు 4శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. మరో పెంపు వల్ల డెవలపర్లకు రుణ ఖర్చు భారమవుతుందని క్రెడాయ్ జాతీయ అధ్యక్షుడు హర్ష్ వర్ధన్ పటోడియా అన్నారు. ప్రస్తుతానికి డెవలపర్లందరూ నిర్మాణ వ్యయాన్ని ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని, అలాగే గృహ రుణాల రేట్లు ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి చేరుకోవడంతో వినియోగదారుల గిరాకీ మరింత క్షీణిస్తుందని క్రెడాయ్ పేర్కొంది. గడచిన యేడాది కాలంలో ఇళ్ల ధరలు 5-6శాతం పెరిగాయి. రెపోరేటు మరోసారి పెరగడం వల్ల ప్రాజెక్టుల వ్యయం, ఇళ్ల ధరలు మరింత పెరుగుతాయి. బిల్డర్లకు లాభాల మార్జిన్లు తగ్గుతాయి. అదేవిధంగా గృహ రుణాలపై వడ్డీరేట్లు దాదాపు రెండంకెలకు చేరుతాయని, ప్రత్యేకించి టైర్ 1 నగరాల్లో ప్రాపర్టీ కొనుగోళ్లకు ప్రజలు దూరమవుతారని క్రెడాయ్ తెలిపింది. దానివల్ల మొత్తం స్థిరస్తి రంగం మందగిస్తుందని, సొంత ఇంటిని కలిగి ఉండాలనే వినియోగదారులు ఇళ్ల కొనుగోళ్లు, నిర్మాణాలను వాయిదా వేస్తారని, కరోనా సవాళ్ల నుంచి బయటపడుతున్న తరుణంలో ఈ ప్రతికూల పరిస్థితి దెబ్బ తీయవచ్చని క్రెడాయ్ హెచ్చరించింది. వడ్డీరేట్లు పెరిగితే అమ్మకాలు పడిపోతాయని ప్రాపర్టీ కన్సల్టెంట్లు, డెవలపర్లు కూడా భావిస్తున్నారు. ఇళ్ల కొనుగోలు నిర్ణయాలు గృహ వడ్డీరేట్లు మరోసారి పెరిగే కష్టమే. రుణాల రేట్ల ఆధారంగానే కాకుండా వివిధఅంశాలపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఆర్‌బిఐ కీలక రేట్ల పెంపు రియల్ ఎస్టేట్ డిమాండ్‌పై ప్రభావం చూపుతుందని హౌసింగ్ డాట్ కామ్ సిఇఒ ధ్రువ్ అగర్వాలా చెప్పారు. ప్రస్తుతం గృహ రుణాలపై ప్రారంభ వడ్డీరేట్లు 9.5శాతం ఉండగా, గరిష్ఠంగా రెండంకెలపైనే ఉంది. వినియోగదారులు ఇఎంఐలు పెరిగినందున, వడ్డీరేటు మరింత పెరిగితే సామాన్యులు ఇంకాస్త ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని కొలియర్స్ ఇండియా రీసెర్చ్ హెచ్ విమల్ నాడార్ అన్నారు. ఏప్రిల్ 6న జరిగే ఆర్‌బిఐ పాలసీ సమావేశంలో కీలక రేట్లు పెంచితే గృహ రుణాల వడ్డీ రేట్లు కూడా 10 శాతానికి మించి పెరిగి పోతుందని పేర్కొన్నారు.

# లే ఆఫ్‌లతో ఐటి రంగానికి అన్నీ సవాళ్లే

**ముంబై, ఏప్రిల్ 2:** కొత్త ఆర్థిక సంవత్సరం 2024లో ఐటి పరిశ్రమ వృద్ధిపై కీలక నివేదిక వెలువడింది. ప్రస్తుతం రాకెట్ వేగంతో దూసుకుపోతోన్న ఈరంగం పరిస్థితి 2024లో ఎలా ఉండబోతోందో అందులో వివరించబడి ఉంది. ఏదో సాధారణ కంపెనీ కాదు ప్రముఖ రేటింగ్ సంస్థ క్రిసిల్ దీనిని విడుదల చేసింది. బిఎఫ్ఎస్ఐ ఇండస్ట్రీ భవిష్యత్తుపై తన అంచనాలనూ అందులో పొందుపరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023లో 10 లక్షల కోట్ల ఆదాయమున్న ఐటి రంగం దాదాపు 20 శాతం వృద్ధితో ప్రస్తుతం మంచి జోరు మీదుంది. అయితే ఇది ఎంతోకాలం కొనసాగదంటూ, ప్రముఖ రేటింగ్స్ సంస్థ క్రిసిల్ బాంబు పేల్చింది. ప్రస్తుత వేగం నెమ్మదించడంతో సగానికి పైగా అంటే 10-12 శాతానికి వృద్ధిరేటు కుచించుకుపోవచ్చని అంచనా వేసింది. యూరప్, అమెరికాలోని బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ మార్కెట్లో ఏర్పడిన సంక్షోభం, దేశీయ ఐటి కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపనున్నట్లు క్రిసిల్ సీనియర్ డైరెక్టర్ అనూజ్ సేథీ అభిప్రాయపడ్డారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలిన తర్వాత ఈ సెగ్మెంట్ రెవెన్యూ గ్రోత్ సగానికి తగ్గి మిడ్-సింగిల్ డిజిట్‌కు చేరుకుంటుందన్నారు. 50 లక్షల మందికిపైగా ప్రత్యక్షంగా ఉపాధినిచ్చే ఈ రంగం, ఇటీవల పలు మార్పులకు గురైంది. కొన్ని అగ్రశ్రేణి కంపెనీలు కూడా ఉద్యోగాల్లో కోతను నివేదించాయి. 10.2 లక్షల కోట్ల విలువైన ఇండియన్ ఐటి రంగ ఆదాయంలో 71శాతం వాటా కలిగిన 17 కంపెనీల డేటాను రేటింగ్ ఏజెన్సీ విశ్లేషించింది. గత రెండేళ్లు పరిశ్రమకు ఉత్తతమైనవిగా



గుర్తించింది. ఈ కాలంలో 19 శాతం ఆదాయాన్ని అందుకున్నట్లు పేర్కొంది. భారతీయ ఐటి కంపెనీల క్రెడిట్ నాణ్యత స్థిరంగా ఉంటుందని క్రిసిల్ అభిప్రాయపడింది. రూపాయి విలువలో గణనీయమైన పెరుగుదల, లోతైన మాంద్యం పొడకలు గమనించాల్సిన అంశాలని తెలిపింది.

ఇప్పటికే

# 'ఉచితాలు' నిలిపివేస్తున్న గూగుల్!

**వాషింగ్టన్, ఏప్రిల్ 2:**

గూగుల్ కార్యాలయం అంటే ముందుగా గుర్తొచ్చేది అక్కడి సౌకర్యాలే. అక్కడి సౌకర్యవంతమైన పని వాతావరణం మరెక్కడా ఉండదని గూగుల్‌లో పనిచేసిన వారు చెప్పే మాట. కార్యాలయంలో ఉద్యోగులు సౌకర్యవంతంగా ఫీలయ్యేందుకు కంపెనీ అనేక ఉచితాలను అందిస్తోంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఫుడ్ తయారు చేసుకునేందుకు వీలుగా మైక్రో కిచెన్లు, ఉచిత లాండ్రీ సర్వీసులు, కంపెనీ స్వయంగా స్పాన్సర్ చేసే మధ్యాహ్న భోజనాలు ఇలా చెప్పుకున్నా తక్కువే. అయితే వీటన్నింటికీ గూగుల్ త్వరలో ముగింపు



పలకనున్నట్లు తెలిసింది. ఖర్చులు తగ్గించుకు నేందుకు పొదుపు మంత్రం పఠిస్తున్న గూగుల్ ఈ ఉచితాలన్నింటినీ తొలగించనుందని తెలుస్తోంది. ఈ మేరకు ఉద్యోగులకు ఓ నోటీసు అందినట్లు కూడా ఒక నివేదిక తెపిలింది. ఈ నోటీసులను సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రుత్ పొరాట్ స్వయంగా పంపించినట్లు, ఈ ఉచితాలు తాలూకు నిధులను ఇతర ప్రాధాన్యాల వైపు మళ్లించడమే తమ లక్ష్యమని తన లేఖలో స్పష్టం చేసినట్లు తెలిపింది. కొత్త నియామకాలను కూడా తగ్గించామని, ప్రస్తుతమున్న ఉద్యోగులనే హై ప్రయారిటీ పనులకు వినియోగించుకుంటామని చెప్పుకొచ్చినట్లు, గూగుల్ కార్యాలయం ఏ ప్రాంతంలో ఉందనే దాన్ని బట్టి ఉచితాలకు కోతలు విధించనున్నారని తెలిపింది.

# వాణిజ్యం

# ఐపిఒకు ఓయో కసరత్తు

**ముంబై, ఏప్రిల్ 2:** హాస్పిటాలిటీ టెక్ సంస్థ ఓయోని నిర్వహిస్తున్న ఒరావెల్ స్టేస్ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్‌ను ఫైల్ చేసింది. ఈ యేడాది దీపావళి నాటికి ప్రారంభ పబ్లిక్ ఆఫర్ తీసుకురావొచ్చని కంపెనీకి సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెబి ఆమోదం లేదా తుది పరిశీలన తర్వాత 12నెలల్లోపు కంపెనీలు ఐపిఒని ప్రారంభించాల్సి ఉంటుంది. ఇష్యూ పరిమాణం 400-600 మిలియన్ డాలర్లకు తగ్గించినట్లు తెలుస్తోంది. ఓయో దాని ఐపిఒ పరిమాణాన్ని మూడింట రెండు వంతుల తగ్గించింది. సాఫ్ట్ బ్యాంకు ఈ స్టార్టప్‌లో సగం వాటాను కలిగి ఉంది. కంపెనీ 2024లో అంటే రాబోయే ఆర్థికసంవత్సరంలో దాదాపు రూ.800 కోట్ల ఆదాయం ఆశిస్తున్నామని ఓయో కంపెనీ వ్యవస్థాపకుడు రితేష్‌అగర్వాల్ చెప్పారు. తమ వద్ద ప్రస్తుత నగదు బ్యాలెన్స్ సుమారు రూ.2,700 కోట్లు ఉందన్నారు. ప్రస్తుత కార్యకలాపాల కోసం చాలా తక్కువగా వినియోగించుకుంటామన్నారు. తమ నగదు ప్రవాహం మెరుగుపడిందన్నారు. ఓయోను 2012లో రితేష్ అగర్వాల్



ప్రారంభించారు. ఓయోకి మైక్రోసాఫ్ట్, లైట్‌స్పీడ్ వెంచర్ పార్ట్ నర్స్, సీక్వోయా కేపిటల్ ఇండియా, ఇతర సంస్థలు కూడా మద్దతు ఇస్తున్నాయి.

# పసిడి ధరలకు, రుణాలకు లింకు!

**ముంబై, ఏప్రిల్ 2:** బంగారంపై రుణం పొందడం మిగిలిన అన్ని రకాల లోన్స్ కంటే సులభతరమైనది. పైగా రుణాలిచ్చే ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులకు కూడా ఇది సేఫ్ వ్యాపారం. సంక్షోభ సమయాల్లో డబ్బుకు బదులుగా చాలా మంది బంగారాన్ని కొని దాచుకుంటుంటారు. ఇలాంటి బంగారం విషయంలో అనేక లాభ నష్టాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం దేశంలో 10 గ్రాములు 24 క్యారెట్ల బంగారం ధర రూ.60వేల మార్కును దాటేసింది. బంగారంపై రుణం అనగానే మనలో చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది ముత్తూట్ ఫైనాన్స్, మణప్పురం గోల్డ్ లోన్. ఈ రెండు సంస్థలు దేశంలోని బంగారంపై రుణాల వ్యాపారంలో చాలా ప్రాచుర్యం పొందాయి. వీటి గ్రూప్ వ్యాపారాల్లో 98 శాతం గోల్డ్ లోన్స్‌దే. మార్కెట్లో బంగారం ధర పెరగడం వల్ల దానిపై రుణాలు తీసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోందని తెలుస్తోంది. దీనికి తోడు వారు తీసుకునే అప్పు విలువ కూడా ధరలకు అనుగుణంగా పెరుగుతుంది. ఇది ఫైనాన్స్ సంస్థలతో పాటు ఇటు కస్టమర్లకు కూడా మేలు చేకూరుస్తుంది. లోన్ టు వాల్యూ రేషియో తక్కువగా ఉన్నట్లయితే మార్కెట్లో బంగారం ధర పెరగడం వల్ల ఇప్పటికే రుణం పొందిన కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందిలేకుండా తాకట్టులో ఉన్న బంగారంపై అదనపు లోన్ పొందవచ్చు. ఇది పరోక్షంగా గోల్డ్ ఫైనాన్షియర్‌లకు రుణ వృద్ధికి మరింత సహాయం చేస్తుంది. ఇది కంపెనీలకు బలమైన రాబడులను తెచ్చి



పెడుతుంది. ధరలు పెరగడం వల్ల రుణ సంస్థలకు మరింత వ్యాపార అవకాశాలు ఉంటాయని వెల్లడైంది. కస్టమర్లు కూడా గతంలో కంటే ఎక్కువగా గోల్డ్ లోన్ తీసుకునేందుకు బంగారాన్ని తాకట్టు పెడుతున్నారు. ఎందుకంటే ఒక పర్సనల్ లోన్ పొందటానికి బ్యాంకింగ్ రూల్స్ ప్రకారం క్రెడిట్ స్కోర్‌తో పాటు ఇతర అనేక ప్రాథమిక అంశాలను పూరించాల్సి ఉంటుంది. కానీ గోల్డ్ లోన్ విషయంలో అలాంటి అడ్డంకులు ఉండవు కాబట్టి, ధరల పెరుగుదల బంగారం ఫైనాన్షియర్ల లాభదాయకతపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. పైగా ఈ తరహా రుణాలకు వడ్డీరేటు తక్కువగా ఉండడం కారణంగా చాలా మంది గోల్డ్ లోన్ తీసుకునేందుకు మక్కువ చూపుతున్నారు. ప్రస్తుతం చాలా రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సీజన్ నడుస్తు న్నందున ఆభరణాలకు డిమాండ్ భారీగానే పెరిగింది. బంగారంకొనుగోలుదారులు షాపింగ్ చేస్తున్న సమయంలో అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల కారణంగా రేట్లు భారీగా పెరుగుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.